జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం, 14 మే 2025 | సంపుటి: 18 | సంచిక: 67 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , వైశాఖ మాసము , ఉత్తరాయణము ,వసంత రుతువు , సూర్యోదయం : 05:53 AM , సూర్యాస్తమయం : 06:38 PM. దిన ఆనందాది యోగము : సౌమ్య యోగము , ఫలితము: సర్వ సౌభాగ్యం, కార్య లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## అండమాన్‌ను తాకిన రుతు పవనాలు

భారత వాతావరణశాఖ వెల్లడి

న్యూఢిల్లీ,మే13(ప్రజాజ్యోతి): నైరుతి రుతుపవనాలు ప్రవేశించినట్లు వతావరణశాఖ శుభవార్త తెలిపింది. మంగళవారం మధ్యాహ్నం నాటికి అవి దక్షిణ అండమాన్ సముద్రం, నికోబార్ దీవులు, దక్షిణ

మిగతా1 2లో..

## రేపటినుంచి సిఫారసు లేఖలకు అనుమతి

మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెల్లడి

తిరుమల,మే13(ప్రజాజ్యోతి): తిరుమలలో గురువారం నుంచి వీఐపీ సిఫారసు లేఖలు స్వీకరిస్తామని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. తెలుగురాష్ట్రాల ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలపై 15 నుంచి నుంచి బ్రేక్ దర్శనాలు ఉంటాయని

మిగతా 2లో..

# భారత్ మాతాకీ జై .. ప్రతీ పౌరుడి నినాదం

## యుద్ధక్షేత్రంలో జై భారత్ మాతా నినాదాలు

- ధర్మ సంస్థాపన కోసం ఆయుధం పట్టాల్సిందే
- అది మన సంప్రదాయం.. విధానం కూడా
- వీర సైనికులు అందరికీ సెల్యూట్ చేస్తున్నా
- ప్రపంచమంతా మార్మోగిన ఆపరేషన్ సిందూర్ నినాదం
- ఆదంపూర్ ఎయిర్‌బేస్‌ను సందర్శించిన మోడీ
- సైనికులకు సెల్యూట్ చేసి ముచ్చటించిన ప్రధాని

'ధర్మ సంస్థాపన కోసం ఆయుధం పట్టడం మన సంప్రదాయం. మన సోదరిసోదరీమణుల నుదుటి సింధూరం తుడిచిన వారి నట్టింట్లోకి వెళ్లి నాశనం చేశాం' అని ఆపరేషన్ సిందూర్‌పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. 'యుద్ధ క్షేత్రంలోనూ భారత్ నినాదాలు మార్మోగాయి. ఆకాశం నుంచి పాతాళం వరకు నినాదం మార్మోగింది. వీర సైనికులకు సెల్యూట్ చేస్తున్నా' అని ప్రధాని మోదీ ప్రకటించారు. ఆపరేషన్ సిందూర్ నినాదం ప్రపంచమంతా మార్మోగుతోందని చెప్పారు. భారత్ మాతాకీ జై నినాదం శత్రువుల చెవుల్లో గింగిరాలు తిరుగుతోంది.. అది శత్రువుల వెన్నులో వణుకు పుట్టించిందని పేర్కొన్నారు.

ఆపరేషన్ సిందూర్‌తో నా జన్మ ధన్యం



చండీఘడ్,మే13(ప్రజాజ్యోతి): ధర్మ సంస్థాపన కోసం ఆయుధం పట్టడం.. మన సంప్రదాయం.. మన విధానమని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. మన సైన్యం చూపిన శక్తి సామర్థ్యాలు భావితరాలకు గొప్ప ప్రేరణ అని ఆయన అభివర్ణించారు. ఈ భూమి నుంచి వీర సైనికులు అందరికీ తాను సెల్యూట్ చేస్తున్నారన్నారు. వీర సైనికుల పరాక్రమంతో ఆపరేషన్ సిందూర్ నినాదం.. ప్రపంచమంతా మార్మోగు తోందని తెలిపారు. మంగళవారం పంజాబ్‌లోని అదంపూర్ ఎయిర్‌బేస్‌ను ప్రధాని మోదీ సందర్శించారు. ఈ సందర్భంగా సైనికులతో ఆయన మాట్లాడారు. అనంతరం సైనికులను ఉద్దేశించి ప్రసంగించారు. మన సైన్యం చేపట్టిన ఈ పరాక్రమం.. భారత్ సామర్థ్యానికి ప్రతి రూపమని పేర్కొన్నారు. భారత్ చూపిన ఈ పరాక్రమం.. త్రివిధ దళాల త్రివేణీ సంగమమన్నారు. పాకిస్థాన్‌కు భారత వాయుసేన తన సత్తా చాటిందంటూ ప్రశంసల జల్లు కురిపించారు. యుద్ధ క్షేత్రంలోనూ

మిగతా 2లో..

## ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు భారీగా నష్టం

మెల్లగా వాస్తవాలు అంగీకరిస్తున్న పాక్
11మంది సైనికులు చనిపోయారన్న పాక్ ఆర్మీ

ఇస్లమాబాద్,మే13(ప్రజాజ్యోతి): పహల్గామ్ దాడి తర్వాత భారత్ తీసుకున్న చర్యల కారణంగా పాకిస్తాన్ భారీ నష్టాలను చవిచూసింది. ఆపరేషన్ సిందూర్‌లో, పాకిస్తాన్‌లో పెంచి పోషించిన అనేక మంది భయంకరమైన ఉగ్రవాదులను నాశనం చేశారు. ఆ తర్వాత పాక్ భారత్ పై దాడి చేసింది. భారత్ జరిపిన ప్రతీకార దాడుల్లో చాలా

మిగతా 12లో..

## కాశ్మీర్ విషయంలో భారత్ విధానం యధాతథం

కశ్మీర్ విషయంలో మధ్యవర్తిత్వం అంగీకరించబోం
పివోకెను ఖాళీ చేయించాలన్నదే భారత్ విధానం
విదేశీ వ్యవహారాల శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్

న్యూఢిల్లీ,మే13(ప్రజాజ్యోతి): ఆపరేషన్ సింధూర్‌పై భారత విదేశాంగ శాఖ మంగళవారం కీలక ప్రకటన చేసింది. జమ్మూ కాశ్మీర్ విషయంలో భారత్ విధానంలో ఎటువంటి మార్పు లేదని స్పష్టం చేసింది. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను ఖాళీ చేయించాలన్నదే భారత్

మిగతా 12లో..

# పదవీవిరమణ చేసిన జస్టిస్ సంజీవ్ ఖన్నా



- ఘనంగా వీడ్కోలు పలికిన బార్ అసోసియేషన్
- తదుపరి ఎలాంటి పదవులు చేపట్టబోనన్న ఖన్నా
- నేడు సుప్రీం చీఫ్ జస్టిస్‌గా గవాయ్ ప్రమాణం
- రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణం చేయించనున్న ముర్ము

న్యూఢిల్లీ,మే13(ప్రజాజ్యోతి): భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవీకాలం మంగళవారం తో ముగిసింది. సుప్రీంకోర్టులో చివరి రోజు బెంచ్ కార్యలాపాలు ముగిసిన తర్వాత ఏర్పాటు- చేసిన కార్యక్రమంలో జస్టిస్ ఖన్నా మాట్లాడారు. తదుపరి ఎటువంటి అధికారిక పదవులను చేపట్టనని స్పష్టం చేశారు. న్యాయవ్యవస్థలోనే ఏదైనా చేయాలనుకుంటున్నానని చెప్పారు. మరోవైపు జస్టిస్ ఖన్నా పదవీ విరమణ నేపథ్యంలో సుప్రీం కోర్టు బార్ అసోసియేషన్ వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేసింది.భారత 51వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా గతేడాది నవంబర్ 11 బాధ్యతలు

మిగతా 12లో..

# చార్మినార్ వద్ద సుందరీమణుల సందడి

హైదరాబాద్,మే13(ప్రజాజ్యోతి): ప్రపంచ సుందరీమణులు మంగళవారం సాయంతరి హైదరాబాద్ పాతబస్తీలో సందడి చేశారు. చార్మినార్ దగ్గర 109 దేశాల అందగత్తెలకు రెడ్ కార్పెట్ తో.. సంప్రదాయ అరబ్బీ మర్ఫా సంగీతంతో స్వాగతం పలికారు. చార్మినార్ అందాలను, చుట్టుపక్కల ప్రాంతాలను తమ సెల్ ఫోన్లలో బంధించుకున్నారు.

ఆ తర్వాత చార్మినార్ దగ్గర ప్రత్యేక ఫోటో షూట్‌నిర్వహించారు. లాడ్ బజార్ లోని తొమ్మిది ప్రముఖ దుకాణాల్లో ఈ సుందరీమణులు షాపింగ్ చేసారు. గాజులు, ముత్యాల హారాలు, ఇంకా అలంకరణ వస్తువులు కొనుగోలు చేయడమే కాక.. అక్కడే గాజులు తయారీ విధానాన్ని కూడా స్వయంగా వీరు పరిశీలించారు. నాలుగు గ్రూపులుగా విడిపోయి ఒక్కో గ్రూప్ రెండు షాప్ లలో షాపింగ్ చేసేలా ఏర్పాట్లు- చేశారు. అనంతరం చార్మినార్ నుంచి చౌమహల్లా ప్యాలెస్ వరకు హెరిటేజ్ వాక్ నిర్వహించారు. హెరిటేజ్ వాక్ కు అంతరాయం కలుగకుండా ట్రాఫిక్ డైవర్షన్ విధించారు. పహెల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో పాతబస్తీ వీధులన్నీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మదీనా, చార్మినార్, శాలిబండ, హొల్గా జంక్షన్, ఖిల్వత్ రోడ్లను పూర్తిగా క్లోజ్ చేశారు. ఇవాళ రాత్రి 11 వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.




# నేను క్రమశిక్షణ కలిగిన కార్యకర్తను

- కేసీఆర్ ఆదేశాలు తు.చ తప్పకుండా పాటిస్తా
- కెటిఆర్‌ను పార్టీ అధ్యక్షుడిని చేసినా అనుసరిస్తా
- పార్టీ మారడం అన్న ప్రచారంలో నిజం లేదు
- పాలన అంటే ప్రతిపక్షాలపై దుమ్మెత్తిపోయడం కాదు
- కొనుగోలు కేంద్రాల్లో రైతులకు గన్నీ బ్యాగుల కొరత
- ధాన్యం కేంద్రాల్లో కనీస సౌకర్యాలు మృగ్యం
- రైతుల ఆత్మహత్యలకు మీరే కారణం
- బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శలు




హైదరాబాద్,మే13(ప్రజాజ్యోతి): భారాసలో ఎలాంటి విభేదాలు లేవని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్‌కు క్రమశిక్షణ కలిగిన కార్యకర్తను. కేసీఆర్ తర్వాత కేటీఆర్‌కు నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తే స్వాగతిస్తా. గతంలో కూడా ఈ అంశంపై చాలాసార్లు స్పష్టత ఇచ్చా. కార్యకర్తగా కేసీఆర్, పార్టీ ఆదేశాలను పూర్తిగా పాటిస్తా. కేసీఆర్ నిర్ణయాలకు పూర్తిగా కట్టుబడి ఉంటానని హరీశ్‌రావు స్పష్టం చేశారు. కార్యకర్తగా మాజీ సిఎం, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ నిర్ణయాలకు కట్టుబడి ఉంటానని ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. తాను పార్టీ మారుతున్నట్టు- సోషల్ మీడియాలో వస్తున్న వార్తలపై ఆయన

మిగతా 2లో..

## ప్రభుత్వంపై వరుస పోరాటాలకు సిద్ధం కండి

వరంగల్ నేతలకు కేటీఆర్ పిలుపు

హైదరాబాద్,మే13(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రాన్ని పీడిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై వరుస పోరాటాలకు సిద్ధం కావాలని కెటిఆర్ పిలుపునిచ్చారు. హామీలు అమలు చేయకుండా మోసం చేస్తున్న కాంగ్రెస్ ద్రోహాన్ని ప్రజలకు వివరించండి అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలతో నిర్వహించిన కీలక సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. వాగు దాటే దాక ఓడ మల్లన్న.. వాగు దాటినంక బోడి మల్లన్న అన్నట్టు- రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలన

మిగతా 12లో..

## తెలంగాణ రాష్ట్రంలో చురుకుగా ధాన్యం కొనుగోళ్లు

ఇప్పటి వరకు 61.45 శాతం యాసంగి ధాన్యం సేకరణ

హైదరాబాద్,మే13(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్ల పక్రియ వేగంగా కొనసాగుతోందని ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 61.45 శాతం యాసంగి వడ్ల కొనుగోళ్లు పూర్తి అయినట్లు- పేర్కొనింది. మే 12వ తేదీ నాటికి

మిగతా 12లో..



## కుటుంబ సమేతంగా సిఎంను కలిసిన సమాచార కమిషనర్లు

హైదరాబాద్,మే13(ప్రజాజ్యోతి): జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సమాచార కమిషనర్లుగా నియమితులైన నలుగురు మర్యాదపూర్వకంగా కలిశారు. వీరంతా కుటుంబ సమేతంగా కలిసి సిఎంకు కృతజ్ఞతలు తెలిపారు. నూతన సమాచార కమిషనర్లు పీవీ శ్రీనివాసరావు, బోరెడ్డి అయోధ్యరెడ్డి, దేశాల భూపాల్, మొహిసినా పర్వీన్‌లు తమ కుటుంబాలతో సిఎంను కలవడం విశేషం. వారికి సిఎం అభినందనలు తెలిపారు.

# సిబిల్ స్కోర్‌తో సంబంధం లేదు

## రాజీవ్ యువ వికాసం స్కీమ్‌పై భట్టి



భద్రాద్రి కొతగూడెం,మే13(ప్రజాజ్యోతి): రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం స్కీమ్‌ను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. అయితే.. సిబిల్ స్కోర్ ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తారని ప్రచారం జరగడంతో యువతలో ఆందోళన నెలకొంది. గ్రామ యువతకు సిబిల్ స్కోర్‌పై పెద్దగా అవగాహన ఉండదని.. స్కీమ్ గైడ్ లైన్స్‌లో ఈ అంశాన్ని చేర్చొద్దని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో రాజీవ్ యువ వికాసం స్కీముపై డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క క్లారిటీ- ఇచ్చారు. సిబిల్ స్కోర్‌తో రాజీవ్ వికాసం స్కీమ్‌కు ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. అవగాహన లేని కొన్ని సోషల్ మీడియా, ఇతర సంస్థలు సిబిల్ స్కోర్ విషయంలో తప్పుడు ప్రచారం చేస్తున్నాయని అన్నారు. ఈ స్కీమ్‌కు సంబంధించి మండల స్థాయిలో ప్రాసెస్‌ను ప్రారంభమైందని.. జూన్ రెండవ తేదీ కల్లా లబ్ధిదారులకు మంజూరు లెటర్లు అందజేస్తామన్నారు. నిరుద్యోగ యువత తలెత్తుకొని బతికేందుకు రాజీవ్ యువ వికాస పథకాన్ని తీసుకొచ్చామని చెప్పారు. మంగళవారం భద్రాద్రి కొతగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గంలోని బయ్యారం, టేకులపల్లి మండలాల్లో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు భట్టి శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజీవ్ యువ వికాసం లాంటి స్కీమ్ భారత దేశంలోనే ఎక్కడ లేదని అన్నారు. రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ

మిగతా 12లో..

# సంపాదకీయం

## కాల్పుల విరమణపై విమర్శలు తగవు !

యుద్ధాన్ని అర్థాంతరంగా ఆపారు. అమెరికా పెత్తనమేంటి..? ఎవరిని అడిగి కాల్పులు ఆపారు.. ఎందుకు పాక్‌పై పూర్తిస్థాయి దాడికి పూనుకోలేదు. పాక్ జుట్టు చేతికి అందే సమయంలో మోడీ లొంగిపోయారు. ఇలా రకరకాల ప్రశ్నలు ఇప్పుడు మోడీ లక్ష్యంగా సంధిస్తున్నారు. ఇదే సమయంలో కాంగ్రెస్ వారు ఓ అడుగు ముందుకు వేసి ఆనాడు ఇందిరా గాంధీ ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గలేదని, నాటి ఆమె ప్రసంగాలను సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. నిజానికి మోడీ అమెరికా లేదా,పాక్‌కు తలొగ్గారని ఎవరైనా అనుకుంటే భ్రమే అవుతుంది. ఎందుకంటే ఆయన ప్రసంగం విన్నవారు ఈ భ్రమల నుంచి బయటపడాలి. మోడీ ఎక్కడా రాజీపడలేదు. అలాగే పాకిస్థాన్‌కు గతంలో కన్నా గట్టి దెబ్బ కొట్టారు. అంతే కాకుండా కాచుకో అని హెచ్చరించారు. తోక ఝాడిస్తే పాక్ మసవుతుందని నిరూపించారు. ఉగ్రవాదులను ఉసిగొల్పితే నేరుగా పాక్‌పై దాడి చేస్తామని హెచ్చరించారు. ఇక ఇందిర విషయానికి వస్తే..1971లో బంగ్లాదేశ్ విముక్తితో బాగుపడ్డది బంగ్లా తప్ప భారత్ కాదు. కొత్తగా దేశం అవతరించింది. అదికూడా మనకు పక్కలో బల్లెంలా తయారయ్యిందని ఇటీవలి ఘటనలు రుజువు చేస్తున్నాయి. అక్కడా హిందువులను ఊచకోత కోశారు. కనీస కృతజ్ఞత లేకుండా బంగ్లాదేశం నేతలు వ్యవహరిస్తున్నారు. ఇకపోతే ఆనాటి యుద్ధంలో 93వేల మంది పాక్ సైనికులు పట్టుబడితే ఉదారంగా వదిలేశారు. ఆనాడే పట్టుబట్టి పివోకెను స్వాధీన పరచుకునే అవకాశం ఉన్నా వదిలిపెట్టారు. ఇదీ ఇందిరాగాంధీ నిర్వాకం. ఆనాడు గట్టిగా బుద్ది చెబితే ఇప్పుడు భారత్‌కు ఉగ్రవాదుల సమస్యలు వచ్చేవి కావు. ఈ విషయాన్ని కాంగ్రెస్ నేతలు గుర్తు పెట్టుకుంటే మంచిది. అన్నింటికన్నా ముఖ్య విషయమేంటంటే ఆపరేషన్ సింధూర్ కేవలం ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసేందుకు మాత్రమే ఉద్దేశించినది. ఈ క్రమంలో పాక్ కాల్పులకు తెగబడగా మన సైనిక దళాలు మరో అడుగు ముందుకు వేసి పాక్‌ను చావుదెబ్బ కొట్టాయి. మరో వందేళ్లయినా కోలకుకోకుండా సర్వనాశనం చేశాయి. పహల్గాంలో ఉగ్రమూకలు కర్కశంగా దాడి చేసి 26 మందిని హతమార్చిన తర్వాత రగిలిపోయిన ప్రధాని పాకిస్థాన్‌పై దాడికి త్రివిధ దళాలను సిద్ధంచేసి ప్రతిదాడులకు శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో ప్రధానమంత్రి మోడీ తీసుకున్న నిర్ణయాలను ప్రపంచంతో పాటు దేశం కూడా శ్లాఘిస్తోంది. ఇంటా బయటా ఆయన ప్రతిష్ఠ అమాంతంగా పెరిగింది. పహల్గాంలో యాత్రికుల మతం తెలుసుకొని మరీ పురుషులను మాత్రమే చంపి మన మహిళల పసుపు కుంకుమలను ఉగ్రవాదులు చెరిపేయడంతో దేశ ప్రజలందరిలోనూ ప్రతీకారేచ్ఛ రగిలిపోయింది. పాకిస్థాన్‌కు సరైన గుణపాఠం చెప్పాల్సిందేనని దేశ ప్రజలంతా నినదించారు. దీంతో ఇదే అదనుగా భావించిన ప్రధానమంత్రి... పాక్‌పై ప్రారంభించిన ప్రతిదాడులకు 'ఆపరేషన్ సిందూర్' అని వ్యూహాత్మకంగా నామకరణం చేశారు. ఏ మహిళల నుదుటిపై సిందూరం తుడిచివేయబడిందో అదే సిందూరం పేరిట ఆపరేషన్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఆపరేషన్‌కు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియాకు తెలియజేసే బాధ్యతను ఇద్దరు మహిళా సైనికాధికారులకు అప్పగించారు. ప్రధాని మోదీ చతురతకు ఇది నిదర్శనంగా చెప్పుకోవాలి. ఈ క్రమంలో లక్ష్యం నెరవేరింది. పాక్ గడ్డపై 9 ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశారు. తరవాత పాక్ దీనికి కట్టుబడి అభినందించకుండా ఉగ్రవాదులకు అండగా నిలిచింది. అకారణంగా భారత్‌పై కాల్పులకు తెగబడింది. దీంతో భారత్ ధీటుగా సమాధానం ఇవ్వండంతో చివరకు దానికి చావుదెబ్బ తప్పలేదు. ఎయిర్‌బేస్‌లు దెబ్బతిన్నాయి. అణుస్థావరంపై దాడి జరిగింది. చివరకు కోలుకోలేని స్థితిలో కాళ్లబేరానికి వచ్చింది. మనం నేరుగా చెబితే ఒప్పుకోమన్న భయంతో అమెరికాను వేడుకుంది. అమెరికా ద్వారా పాకిస్థాన్ రాయబారాలు నడిపి కాల్పుల విరమణకు ఒప్పించింది. శనివారం సాయంత్రం 5 గంటల నుంచి అనూహ్య రీతిలో ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ అమలులోకి వచ్చింది. ఇది ఒకరకంగా శుభ పరిణామంగా చూడాలి. ఎందుకంటే ఆపరేషన్ సింధూర్ ముగియలేదని మోడీ తేల్చారు. సైన్యం కూడా తేల్చింది. ఏమాత్రం అల్లరి జరిగినా ఈసారి దాడికి రెడీగా ఉంటామని, సింధూర్ ముగియలేదని తేల్చి చెప్పాం. ఉగ్రవాదాన్ని, చర్చలను ఒకేగాటిన కట్టలేమని చెప్పారు. నీళ్లను రక్తాన్ని కలిపి పారించలేమన్నారు. పివోకె, ఉగ్రవాదంపైనే తదుపరి చర్చలని కూడా మోడీ తేల్చారు. ఇవి గ్రహించకుండా పాక్పై కాల్పుల విరమణ గురించి విమర్శలు చేసేవారు గతాన్ని, ప్రస్తుతాన్ని గమనించి మాట్లాడితే మంచిది. ఇకపోతే పాక్ ఉగ్రవాదులు మత ప్రాతిపదికన మారణహోమం సృష్టించడం ద్వారా మన దేశంలో హిందువులను సంఘటితం చేశారు. ఫలితంగా ప్రధాని మోదీ అత్యంత శక్తిమంతమైన నేతగా అవతరించారు. మాకు మోదీ ఉన్నారన్న ధీమాలో ఇప్పుడు దేశ ప్రజలు ఉన్నారు. పాకిస్థాన్ గడ్డపై తిష్ఠవేసిన దాదాపు వంద మంది ఉగ్రవాదులను మట్టుబెట్టగలగడం మన దేశం సాధించిన విజయం. గతంలో పాకిస్థాన్‌పై మన దేశం రెండు పర్యాయాలు యుద్ధం చేయవలసి వచ్చింది. ఈ రెండు సందర్భాలలోనూ భారత దేశానిదే పైచేయి అయింది. కానీ ఇప్పుడు ఉన్నంతగా ఆనాడు పరిస్థితులు అనుకూలించలేదు. ఆనాడే పివోకేను ఇస్తేనే సైనికులను వదులుతామని ఇందిర చెప్పి వుంటే సమస్య ఇంతదాకా వచ్చేది కాదు. భారత్‌తో నేరుగా తలపడి నెగ్గే పరిస్థితి లేనందున ఉగ్ర మూకల ద్వారా మన దేశంలో అలజడులు సృష్టించే ప్రయత్నం పాకిస్థాన్ చేస్తోంది. ఈ క్రమంలో పాక్‌లో తిష్ఠ వేసిన ఉగ్రవాదులు మరింత శక్తిమంతులుగా మారారు. పాకిస్థాన్ గూఢచార సంస్థ ఇంటర్ సర్వీస్ ఇంటెలిజెన్స్ ఐఎస్‌ఐ ద్వారా ఉగ్రవాదులకు శిక్షణ ఇస్తున్నారు. ఫలితంగా పాక్ మిలటరీకి, ఉగ్రవాద సంస్థలకు మధ్య విడదీయరాని బంధం ఏర్పడింది. తాము శత్రు దేశంగా పరిగణించే భారత్‌ను ఏదో చేయాలన్న దుగ్ధతో పాకిస్థాన్ తన తల కొరివిని తానే పెట్టుకుంటోంది. ఈ క్రమంలో ఇప్పుడు పహల్గామ్ దాడి తరవాత ఇక పాక్ ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చి దూకుడుగా భారత్‌పై దాడికి దిగే ఛాన్స్ తక్కువ. భారత్ అమ్ముల పొది ఏమిటో పాక్‌కు తెలిసి వచ్చింది. మళ్లీ ఇలాంటి ప్రయత్నం చేస్తే పాక్ ముక్కచెక్కలు కాక తప్పదు. అందుకు మోడీ వ్యూహంతోనే ఉంటారు. భారత రక్షణ దళాలు కూడా ఇప్పుడు అదే వ్యూహంతో సిద్దంగా ఉన్నాయి. ఇక్కడ అమెరికాకు తలొగ్గి సిందూర్‌ను నిలిపివేశారన్న విమర్శల నుంచి బయటపడి దేశం మొత్తంగా ఒక్కటే అన్న నినాదంతో ముందుకు సాగాల్సి ఉంది.

# నేను క్రమశిక్షణ కలిగిన కార్యకర్తను




మొదటిపేజీ తరువాయి..

స్పందించారు. ఈ మేరకు హరీష్ రావు మాట్లాడుతూ.. కెసిఆర్ మా అధ్యక్షుడు.. ఆయన చెప్పింది నేను తూ.చా. తప్పకుండా పాటిస్తానని అన్నారు. ఈ మాట తాను ఇప్పటికే చాలా సార్లు చెప్పానని.. ఎన్ని సార్లు అడిగిన ఇదే చెప్తానన్నారు. బిఆర్ఎస్ పార్టీలో ఎలాంటి విభేదాలు లేవన్నారు. కెటిఆర్ కు నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తే.. తప్పకుండా స్వాగతిస్తానని చెప్పారు. ఒక కార్యకర్తగా పార్టీ నిర్ణయాన్ని, కెసిఆర్ నిర్ణయాన్ని ఎప్పుడు శిరసావహిస్తానని హరీష్ రావు క్లారిటీ- ఇచ్చారు. ప్రభుత్వాన్ని నడపడం అంటే ప్రతిపక్షాలపై దుమ్మెత్తిపోసినంత సులువు కాదని.. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనపై దృష్టి సారించాలని.. రైతుల కష్టాలను తీర్చాలని డిమాండ్ బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. రైతులను గాలికి వదిలేసి.. అందాల పోటీ-లు నిర్వహిస్తున్న తీరుపై మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులకు గన్నీ బ్యాగులను సమకూర్చడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. ధాన్యాన్ని లారీలకు ఎక్కించే హమాలీలను సమకూర్చడంలో విఫలమైందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కల్పించడంలో, గొప్పగా చెప్పిన బోనస్ అందజేయడంలో ఘోర వైఫల్యమంటూ ధ్వజమెత్తారు. గత అసెంబ్లీలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ మా ప్రభుత్వంలో తరుగు తీమయని చెప్పారని.. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలో జెట్టి రాజు అనే రైతు క్వింటాల్‌కు పది కిలోలు తరుగు తీస్తున్నారని ఆత్మహత్య చేసుకున్నాన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సోమ, మంగళవారాల్లో రైతులు ఆందోళన చేపట్టారన్నారు. తాలు, తరుగు పేరుతో రైతులకు అన్యాయం జరుగుతోందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో వేసిన తూకం కంటే మిల్లర్లు తక్కువ ధాన్యాన్ని చూపుతూ రైతులకు నష్టం కలిగిస్తున్నారన్నారు. కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం తరలించడానికి 3-4 రోజులు, మిల్లుల దగ్గర అన్‌లోడ్ చేయడానికి మరిన్ని రోజులు ఆలస్యం జరుగుతందని.. ఫలితంగా రైతులకు తీవ్ర నష్టం కలుగుతుందని ఆవేనద వ్యక్తం చేశారు. ఆన్‌లైన్ ట్రక్ షీట్ విధానం అమలు చేస్తామని ప్రభుత్వం చెప్పినా ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు. పండిన పంటను అమ్ముకోవడానికి రైతులు 10-10 రోజులు కొనుగోలు కేంద్రాల్లో వేచి చూడాల్సిన దుస్థితి ఎదురైందని.. ఈ ప్రభుత్వం మాటలు ఘనం చేతలు శూన్యం అంటూ విమర్శలు గుర్పించారు. కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతులు లేకపోవడం వల్ల రోజుల తరబడి ఎండలో వేచి చూడడం వల్ల రైతులు పిట్టల్లా రాలిపోతున్నారన్నారు. మే 13న మహబూబాబాద్ జిల్లా పోచంపల్లిలో గగులోతు కిషన్ మృతి చెందారని, 15న జగిత్యాల జిల్లా కథలాపూర్‌లో జలపతి రెడ్డి చనిపోయారని తెలిపారు. ఏప్రిల్ 21న మహబూబాబాద్ జిల్లా తొర్రూరు చెర్లపాలెంలో హనుమండ్ల ప్రేమలత మృతి, ఏప్రిల్ 22న నెల్లికుదురు మండలం మదనతుర్తిలో బిర్రు వెంకన్న, 26న సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ఆకునూరులో చింతకింది హనుమయ్య మృతి చెందారన్నారు. ధాన్యపు రాశులే సాక్షంగా.. కొనుగోలు కేంద్రాల్లోనే జరుగుతున్న ఈ రైతు మరణాలు ప్రభుత్వపు హత్యలేనన్నారు. ఇవి సహజ మరణాలు కావు, ముమ్మాటికీ కాంగ్రెస్ నిర్లక్ష్యంతో జరిగినవే హత్యలేనని ఆరోపించారు. దీనికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. అందాల పోటీల మీద పోలీస్ కమాండ్ కంట్రోల్, జూబ్లీహిల్స్ ప్యాలస్‌లో రివ్యూలు పెడుతున్నారని.. సెక్రటేరియట్ ముఖం కూడా ముఖ్యమంత్రి చూడడం లేదని విమర్శించారు. రైతు సమస్యలపై ఎందుకు ముఖ్యమంత్రి రివ్యూ పెట్టడం లేదని ప్రశ్నించారు. ఫ్రబవరి నెలలో కట్టాల్సిన రైతు బీమా ప్రీమియం కట్టకపోవడం వల్ల చనిపోయిన రైతులకు రైతు బీమా అందడం లేదని మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు వివిధ జిల్లాల్లో ధాన్యం కొనుగోలుపై రైతులు ఆందోళన చేస్తున్నారని తెలిపారు. నాగర్ కర్నూలు జిల్లా జటప్రోలులో అకాల వర్షానికి తడవడంతో రైతులు రాస్తారోకో చేశారని.. తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనాలని డిమాండ్ చేశారని హరీశ్‌రావు తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా జిల్లెల్ల గ్రామంలో సన్న వడ్ల కొనుగోలు లేకపోవడంతో రైతులు సిరిసిల్ల-సిద్దిపేట రహదారిపై ధర్నా చేశారని చెప్పారు. వనపర్తి పట్టణంలోని చిట్యాల మార్కెట్ యార్డు వద్ద వర్షాలకు వేలాది బస్తాల వరి, మొక్కజొన్న ధాన్యం తడిసిందని.. కాంటా జాప్యం, తరలింపు ఆలస్యాన్ని నిరసిస్తూ ఆందోళన చేపట్టారన్నారు. ఆదిలాబాద్ జిల్లా ఎర్వ చింతల్‌లో తూకంలో మోసాలపై పీఏసీఎస్ నిర్వాహకులను రైతులు ఘోరావ్ చేసి తక్షణ చర్యలకు డిమాండ్ చేశారని తెలిపారు. రైతులు ఎండకు ఎండి వానకు తడిచిపోతుంటే ఎందుకు ప్రభుత్వం మొద్దు నిద్రపోతున్నదని.. ప్యాలెస్‌లో అందాల పోటీ-లపై రివ్యూలా..ఝ మిమ్మల్ని నమ్మి ఓట్లు- వేసినా రైతులకు ఏమో మోసమా మండిపడ్డారు. వరంగల్ రైతు డిక్లరేషన్ లో ఇచ్చిన ఏ ఒక్క హామీ అయినా అమలు చేశారా? అంటూ నిలదీశారు. రైతు డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలకు రాహుల్ గాంధీ సాక్ష్యమన్నారు. రాహుల్ గాంధీ వరంగల్‌లో రైతులకు ఇచ్చిన హామీలపై ఏమని సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు అమలు చేయమని ముఖ్యమంత్రి అడిగితే ఢిల్లీకి వెళ్తే చెప్పులు ఎత్తుకెళ్లే వారిలా చూస్తున్నారని.. ఎవ్వడు నమ్మి అప్పు ఇవ్వట్లేదు అంటు-న్నారన్నారు. చివరికి పాకిస్తాన్‌ని నమ్మి అప్పు ఇస్తున్నారు కానీ రేవంత్ రెడ్డిని నమ్మి అప్పు ఇవ్వడం లేదన్నారు. ప్రతిపక్షం మీద బురదజల్లబోయి నువ్వు తీసుకున్న గోతిలో నువ్వేపడ్డావు అంటూ మండిపడ్డారు. ప్రభుత్వాన్ని నడపడం అంటే ప్రతిపక్షాలపై దుమ్మెత్తిపోసినంత సులువు కాదని.. ఇప్పటి-కై-నా ముఖ్యమంత్రి పాలనపై దృష్టి సారించి, రైతుల కష్టాలను తీర్చాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మంత్రులు, అధికారులు క్షేత్రస్థాయిలో తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులకు నష్టం జరగకుండా చూడాలని.. సీఎం అసెంబ్లీలో ఉపన్యాసాలు ఇచ్చుడు కాదని.. తరుగు, తాలు పేరు మీద ఐదు నుండి పది కిలోలు తరుగు తీస్తున్నారు కాబట్టి తరుగు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ త్వరలోనే కార్యాచరణ ప్రకటిస్తుందని హెచ్చరిస్తున్నామన్నారు.

## అండమాన్‌ను తాకిన రుతు పవనాలు

మొదటిపేజీ తరువాయి..

బంగాళాఖాతాన్ని తాకినట్లు భారత వాతావరణ శాఖ తెలిపింది. రుతుపవనాల ఆగమనంతో గత రెండు



రోజులుగా నికోబార్ దీవుల్లో భారీ వర్షాలు పడుతున్నాయని పేర్కొంది. కాగా, రానున్న మూడు, నాలుగు రోజుల్లో అండమాన్ నికోబార్ దీవులతో పాటు- దక్షిణ అరేబియా సముద్రం, బంగాళాఖాతం మధ్య వరకు విస్తరించడానికి వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని ఐఎండీ చెప్పుకొచ్చింది. మే 27వ తేదీ నాటికి ఈ రుతుపవనాలు కేరళను తాకే ఛాన్స్ ఉందని ఇప్పటికే వాతావరణ శాఖ అధికారులు అంచనా వేశారు. కాగా, సాధారణంగా జూన్ 1వ తేదీ నాటికి రుతుపవనాలు అండమాన్ ను తాకుతాయి. కానీ, ఈ సారి మాత్రం అంతకంటే ముందుగానే వచ్చేందుకు అవకాశాలు కనబడుతున్నాయి. అలా, జరిగితే 2009 తర్వాత అంచనాల కంటే ముందే రుతుపవనాలు రావడం మళ్లీ ఇప్పుడే. అప్పుడు, మే 23వ తేదీనే నైరుతి రుతుపవనాలు కేరళను తాకగా.. ఈ సారి సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే ఛాన్స్ ఉందని ఐఎండీ పేర్కొనింది. ఇక, జూన్ 12వ తేదీ వరకు తెలంగాణను నైరుతి రుతుపవనాలు తాకనున్నాయి. తెలంగాణలో ఈ సారి సాధారణం కంటే అధిక వర్షాలు కురిసే అవకాశం ఉంది. రాష్ట్రంలో మరో వారం రోజుల్లో అధిక ఉష్ణోగ్రతల ప్రభావం ముగియనుంది అని భారత వాతావరణ కేంద్రం వెల్లడించింది.

## రేపటినుంచి సిఫారసు లేఖలకు అనుమతి

మొదటిపేజీ తరువాయి..

చెప్పారు. కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి దర్శనానికి అనునిత్యం ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివస్తుంటారు.. ఇక, సెలవు రోజుల్లో ఆ సంఖ్య మరింత భారీగా ఉంటుంది.. వేసవి సెలవుల నేపథ్యంలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని.. సామాన్య భక్తులకు ఇబ్బంది లేకుండా.. సిఫార్సు లేఖలపై శ్రీవారి



బ్రేక్ దర్శనాలను రద్దు చేస్తూ తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయం తీసుకుంది. అయితే, తిరుమలలో భక్తుల రద్దీ సాదారణంగానే ఉంది.. శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల రద్దీ తగ్గిన నేపథ్యంలో టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది.. శ్రీవారి బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలను తిరిగి స్వీకరించాలని నిర్ణయించింది. మే 15వ తేదీ నుంచి.. సిఫార్సు లేఖలపై బ్రేక్ దర్శనాలు కేటాయింపు పునః ప్రారంభించనున్నట్టు పేర్కొంది.. మే 1 నుంచి జులై 15 వరకు సిఫారసు లేఖల బ్రేక్ దర్శనాలు రద్దు చేస్తున్నట్లు గతంలో తితిదే ప్రకటించింది. ప్రజాప్రతినిధులు, తితిదే బోర్డు సభ్యుల సిఫార్సు లేఖలు చెల్లవని వెల్లడించింది. ప్రోటోకాల్ వీఐపీలకు మాత్రమే బ్రేక్ దర్శనాలు ఉంటాయని చెప్పింది. వేసవి సెలవుల దృష్ట్యా తితిదే ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపింది. ఆ గడువును తగ్గించి మే 15 నుంచి ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలు స్వీకరిస్తామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు.

## ప్రభుత్వంపై వరుస పోరాటాలకు సిద్ధం కండి

మొదటిపేజీ తరువాయి..

ఉందన్నారు. వరంగల్ సభతో కాంగ్రెస్ అంతానికి ఆరంభం మొదలైంది.. కాంగ్రెస్ అరాచకాలను ఒక్క బీఆర్ఎస్ పార్టీ మాత్రమే ఎదుదుర్కొం టుందని కేటీఆర్ తెలిపారు. అయితే, రైతుల ఆత్మహత్యలు, వారి సమస్యల పరిష్కారంపై రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ విస్తృతంగా పోరాటాలు చేసేందుకు సిద్ధమవుతుందని కేటీ-ఆర్ పేర్కొన్నారు. మోసానికి మారుపేరైన కాంగ్రెస్ నైజాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగడతామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలును ఎలా విస్మరించిందో ప్రజలకు వివరిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో నెలకున్న సమస్యలను ప్రజలకు తెలిసేలా బీఆర్ఎస్ ముందుకు సాగుతుందని కేటీ-ఆర్ వెల్లడించారు.



# భారత్ మాతాకీ జై .. ప్రతీ పౌరుడి నినాదం

మొదటిపేజీ తరువాయి..

భారత్ మాతాకీ జై నినాదాలు చేశామని.. ఈ జయ జయ ధ్వానాలు ప్రపంచమంతా విన్నదని ఆయన గుర్తు చేశారు. భారత్ మాతాకీ జై అనేది ప్రతీ పౌరుడి నినాదమని ప్రధాని మోదీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. అణు బాంబు హెచ్చరికలను సైతం చిత్తు చేశామని చెప్పారు. దేశంలోని ప్రతీ జై నినాదాలు చేశాం. ఆకాశం నుంచి పాతాళం వరకు ఆ నినాదం మార్మోగింది. ఈ భూమి నుంచి వీర సైనికులు అందరికీ సెల్యూట్ చేస్తున్నా. ప్రతి భారతీయుడు సైన్యానికి మద్దతుగా నిలబడ్డాడు. భారత సేనలకు కృతజ్ఞతలు చెప్తున్నాడు. ధర్మసంస్థాపన కోసం ఆయుధం పట్టడం మన సంప్రదాయం.. మన విధానం. మన మాట్లాడటం ఒక ప్రత్యేక అనుభవం. మన దేశ రక్షణ కోసం బలగాలు చేసే ప్రతిచర్యకు ప్రజలందరూ ఎప్పటికీ కృతజ్ఞతతో ఉంటారని ఎక్స్ వేదికగా మోదీ రాసుకొచ్చారు. అలాగే వారితో దిగిన చిత్రాలను షేర్ చేశారు. అక్కడికి వెళ్లి పాక్ చేసిన తప్పుడు సమాచారాన్ని తిప్పికొట్టారు. వాయుసేన సిబ్బందితో ముచ్చటించి భుజం క్రూరత్వాన్ని ప్రదర్శించి.. కుటుంబ సభ్యుల ముందే అమాయక ప్రజలను చంపినందుకు ప్రతీకారంగా పాకిస్థాన్‌లోని ఉగ్ర సౌధాలను కుప్పకూల్చి 100 మందికి పైగా పేరుమోసిన ఉగ్రవాదులను అంతమొందించినట్లు- ప్రకటించారు. ఆ దేశంతో చర్చలంటూ జరిగితే ఉగ్రవాద నిర్మూలన, పాక్ ఆక్రమిత కశ్మీర్‌పై



పౌరుడూ గర్వపడేలా మీరు చేశారంటూ సైనికులను ఈ సందర్భంగా ప్రధాని మోదీ అభినందించారు. మీరందరూ చరిత్ర సృష్టించారంటూ సైనికులను వెన్నుతట్టి ప్రోత్సహించారు. మీ కోసమే నేను ఇక్కడికి వచ్చానని చెప్పారు. వీరులను చూసినప్పుడు జీవితం ధన్యమవుతోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.'భారత్ మాతాకీ జై' నినాదం శత్రువుల చెవుల్లో గింగిరాలు తిరుగుతోందని ప్రధాని మోదీ అన్నారు. అది శత్రువుల వెన్నులో వణుకు పుట్టించిందని వ్యాఖ్యానించారు. ఉగ్రవాదాన్ని అంతం చేయాలని మన సైన్యం శపథం చేసింది. మన సైన్యం చూపిన శక్తిసామర్థ్యాలకు ఎన్ని ప్రశంసలు చేసినా తక్కువే. అణు బ్లాక్‌మెయిల్‌ను అపహాస్యం చేసింది. భారత శక్తిసామర్థ్యాలు చూసి నా జీవితం ధన్యమైంది. యుద్ధక్షేత్రంలోనూ భారత్ మాతాకీ అక్కాచెల్లెళ్ల నుదుటి సిందూరం తుడిచినవాని నట్టింట్లోకి వెళ్లి నాశనం చేశాం అని ప్రధాని ఉద్వేగపూరిత ప్రసంగం చేశారు. ఆపరేషన్ సిందూర్, భారత్-పాక్ కాల్పుల విరమణకు అంగీకరించిన నేపథ్యంలో ఆయన పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా మన భద్రతా బలగాలు ఉగ్రస్థావరాలపై ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహించాయి. అది జీర్ణించుకోలేని పాకిస్థాన్ మే 9, 10వ తేదీల్లో దాడులకు యత్నించింది. అయితే వాటిని మన సైన్యం సమర్థవంతంగా తిప్పికొట్టింది. దాయాది టార్గెట్ చేయాలని యత్నించిన వాటిలో ఆదంపుర్ వైమానిక స్థావరం కూడా ఒకటి. ఈ ఉదయం నేను ఆదంపుర్ ఎయిర్‌బేస్‌కు వెళ్లాను. అక్కడ మన పోరాటయోధులను కలిశాను. ధైర్యం, దృఢ సంకల్పానికి ప్రతిరూపంగా నిలిచేవారితో తట్టారు. ఆపరేషన్ వివరాలను మోదీకి బలగాలు వివరించాయి. గంటన్నరకు పైగా ఆయన అక్కడే గడిపారు. ఆ సమయంలో ఆయన ధరించిన టోపీపై త్రిశూల్ చిత్రం కనిపించింది.ఆపరేషన్ సిందూర్ గురించి దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన మరుసటిరోజు మోదీ ఈ పర్యటన చేపట్టారు. నిన్న ప్రధాని మాట్లాడుతూ.. భారత్ ప్రళయభీకర దాడులను తట్టుకోలేకే పాకిస్థాన్ చివరకు కాల్పుల విరమణ పేరుతో కాళ్లబేరానికి వచ్చిందని వెల్లడించిన సంగతి తెలిసిందే. నవయుగ యుద్ధంలో పాకిస్థాన్‌ను భారత్ మట్టి కరిపించిందని, వారు సరిహద్దుల్లో యుద్ధానికి దిగితే మనం వాళ్ల గుండె పైనే కొట్టగలిగామన్నారు. ఆ దేశ ప్రవర్తనను పరిశీలిస్తామని, మున్ముందు ఏమాత్రం తేడా వచ్చినా ఊరుకోబోమని హెచ్చరించారు. పహల్గాంలో ఉగ్రవాదులు వికృత మాత్రమేనని స్పష్టంచేశారు. భారతదేశాన్ని, ప్రజలను రక్షించుకోవడానికి ఎంతపెద్ద నిర్ణయం తీసుకోడాని-కై-నా వెనుకాడబోమని పాక్‌కు తేల్చిచెప్పారు. ప్రధాని మోదీ షేర్ చేసిన చిత్రాల్లో చెక్కు చెదరకుండా ఉన్న ఎస్-400 రక్షణ వ్యవస్థ కనిపించింది. ఆదంపుర్‌లోని ఎస్-400 స్థావరాన్ని ధ్వంసం చేశామని పాక్ ప్రచారం చేసింది. భారత్‌లోని కీలకమైన మౌలిక సదుపాయాలు, విద్యుత్తు.. సైబర్ వ్యవస్థలపై దాడి చేసి ధ్వంసం చేశామని చెప్పింది. ఇదంతా హేయమైన దుష్ప్రచారం అని భారత విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తప్పుబట్టిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆ ఎయిర్‌బేస్‌కు వెళ్లి మోదీ దాయాది తప్పుడు ప్రచారానికి చెక్ పెట్టారు. అలాగే భద్రతాబలగాలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని ఈ పర్యటన ద్వారా గట్టి సందేశం ఇచ్చారు.

# నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు

## సెన్సెక్స్ దాదాపు 700 పాయింట్లు నష్టం

ముంబయి,మే13(ప్రజాజ్యోతి): భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందంతో సోమవారం దూసుకెళ్లిన భారత్ సూచీలు.. మంగళవారం భారీ నష్టాలు చవిచూశాయి. మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడం ఇందుకు కారణం. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఇన్ఫోసిస్, రిలయన్స్ వంటి షేర్లలో అమ్మకాలు సూచీలను పడేశాయి. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ, ఇన్ఫోసిస్, రిలయన్స్, భారతీ ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంక్ కలిసి సెన్సెక్స్ దాదాపు 700 పాయింట్లు- క్షీణించడంలో భూమిక పోషించాయి. ఐటీ- స్టాక్స్‌లోనూ లాభాల స్వీకరణతో టీ-సీఎస్, ఇన్ఫోసిస్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ ఇంట్రాడేలో 1300 పాయింట్ల మేర నష్టపోగా.. నిఫ్టీ 24,600 స్థాయి దిగువకు చేరింది. సెన్సెక్స్ 82,249.60 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా అదే ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో 81,043.69 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 1281.68 పాయింట్ల నష్టంతో 81,148.22 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 346.35 పాయింట్ల నష్టంతో 24,578.35 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.33గా ఉంది.




సెన్సెక్స్ 30 సూచీలో సన్‌ఫార్మా, అదానీ పోర్ట్స్, బజాజ్ ఫైనాన్స్, ఎస్‌బీఐ, టెక్ మహీంద్రా షేర్లు మాత్రమే లాభాల్లో ముగిశాయి. మిగిలిన షేర్లు నష్టాలు చవిచూశాయి. ఇన్ఫోసిస్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎటర్నల్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టీ-సీఎస్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. నాలుగేళ్లలో ఎన్నడూ లేని రీతిలో నిన్న సెన్సెక్స్, నిఫ్టీ దూసుకెళ్లాయి. కానీ, ఎఫ్ఐఐ, డీఐఐలు కలిపి కొనుగోలు చేసింది రూ.2694 కోట్ల విలువైన ఈక్విటీ- షేర్లు మాత్రమే. రి-టైల్, హెచ్ఎన్ఐల కొనుగోళ్లు జరిపారు. ఈ నేపథ్యంలో నేడు గరిష్ఠాల వద్ద ప్రాఫిట్ బుకింగ్ కనిపించింది. అమెరికా-చైనా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడంతో అంతర్జాతీయంగా పాజిటివ్ సెంటిమెంట్‌కు కారణమైంది. కానీ మన మార్కెట్‌కు నెగిటివ్‌గా మారింది. ఆ రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగితే భారత్‌కు పరోక్షంగా లాభమన్న అంచనాలు ఇన్నాళ్లు ఉన్నాయి. తాజా పరిణామాలు కొంతమేర దాన్ని నీరుగార్చాయి. భౌగోళిక ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో క్రూడాయిల్ ధరలు మళ్లీ క్రమంగా పెరుగుతున్నాయి. బ్రెంట్ క్రూడ్ 65 డాలర్ల స్థాయి వద్ద ట్రేడవుతోంది.చమురు దిగుమతులపై ఆధారపడే మన దేశానికి ఇది ప్రతికూల అంశం కావడం కూడా సూచీల నష్టాలకు మరో కారణమని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# పారిశుభ్రత పాటిస్తేనే సంపూర్ణ ఆరోగ్యం

**రెండో రోజు జన్నారంలో ఎమ్మెల్యేబొజ్జు పటేల్ శ్రమదానం**







**ఖానాపూర్ మే 13 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్గం లోని జన్నారం మండల కేంద్రంలో రెండవ రోజు ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ శ్రమదానం కొనసాగించారు. ప్రతి ఒక్కరూ పరిసరాల చుట్టూ పారిశుభ్రత పాటించాలని శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. మంగళవారం జైబాపు... జైభీం...జై సంవిధాన్... కార్యక్రమాన్ని నిర్వహించారు. హరిత రిసార్ట్ నుండి బస్టాండ్ వరకు పాదయాత్ర చేపట్టి, శ్రమదానం నిర్వహించారు. రోడ్డుకు ఇరువైపుల గల చెత్త చేదారాన్ని తొలిగించారు. మురికి కాలువలను శుభ్రం చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ఆరోగ్యకరమైన జీవనాన్ని ప్రతి ఒక్కరు గడపాలంటే స్వచ్ఛతకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.స్వచ్ఛత పాటిస్తేనే రోగాల బారిన పడకుండా ఉంటామని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతి రోజు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని,చెత్త చేదారాన్ని ఎప్పటికప్పుడు తొలగించాలని అన్నారు.ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు.ప్లాస్టిక్ వల్ల భూకాలుష్యం పెరిగి తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. మహాత్మా గాంధీ,అంబేద్కర్ ఇచ్చిన స్పూర్తితో హక్కుల సాధనకై పోరాడాలన్నారు. బీజేపీ మత రాజకీయాలను తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు. రాజ్యాంగమే సర్వోత్తమైనదని ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని అనుసరించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, రాష్ట్ర జీసిసి చైర్మన్ తిరుపతి,ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత పోషకులదే

**– మైనారిటీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి నదీమ్ అహ్మద్**

**జైనూర్ మే 13 (ప్రజాజ్యోతి) :** పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత పోషకులదేనని మైనారిటి సంక్షేమ శాఖ జిల్లా అధికారి నదీమ్ అహ్మద్ అన్నారు. మంగళవారం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల కేంద్రంలో ఉన్న మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ విద్యార్థుల కోసం నాణ్యమైన విద్య అందించేందుకు రాష్ట్రంలో మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేసిందని, ఈ పాఠశాలల్లో అన్ని వసతులతో పాటు నాణ్యమైన విద్య బోధన జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ వారి వారి పిల్లలను మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో చేర్పించి ఉన్నత చదువులు చదివిపించి విద్య వంతులుగా తీర్చిదిద్దాలన్నారు. కాగజ్నగర్ లో ఉన్న బాలుర మైనారిటీ పాఠశాలలో ఇంటర్ వరకు ప్రవేశాలు అందుబాటులో ఉన్నాయని, బాలికల కోసం ఆసిఫాబాద్, జైనూర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల ఆర్ ఎల్ సి పుష్పలత, అకాడమిక్ కోఆర్డినేటర్ రిజ్వాన్, పాఠశాల ప్రిన్సిపాల్ మల్లేశ్వరి,జిల్లా పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ అబు తాలిబ్, సన్ రైజ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ జమీల్, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు శేఖ్ రషీద్,మాజీ మండల కో ఆప్షన్ సభ్యుడు ఫిరోజ్ ఖాన్, నాయకులు షేక్ హైదర్, ఖదీర్,ఇక్బాల్, మౌలానా దస్తగిర్,సయ్యద్ ముబీన్ తదితరులున్నారు.

# ఖానాపూర్‌లో వాసవి క్లబ్ వనిత క్లబ్ ఆధ్వర్యంలో తల్లిదండ్రులకు పాదపూజ

**– సంస్కృతి సాంప్రదాయాలు నేర్పాలి – వాసవి క్లబ్ డిప్యూటీ గవర్నర్ మహాజన్ జితేందర్**




**ఖానాపూర్ మే 13(ప్రజాజ్యోతి) :** నేటి పిల్లలకు సమాజంలో సంస్కృతి సాంప్రదాయాలను తెలియ చెప్పాలని ఆర్యవైశ్య డిప్యూటీ గవర్నర్ మహాజన్ జితేందర్ అన్నారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో ని శ్రీ వాసవి మాత ఆలయంలో వాసవి క్లబ్ అంతర్జాతీయ అధ్యక్షులు శ్రీమతి ఇరుకుల్ల మమత–రామకృష్ణల పెళ్లిరోజు సందర్భంగా వాసవి క్లబ్ డిప్యూటీ గవర్నర్ మహజన్ జితేందర్ ఆధ్వర్యంలో పిల్లలచే వాళ్ల తల్లిదండ్రులకు పాద పూజ తొ పాటు తల్లిదండ్రులకు శాలువాలతో సన్మాన కార్యక్రమం వాసవి క్లబ్ వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సోమవారం నిర్వహించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పిల్లలను మంచి విలువలతో తీర్చిదిద్దడానికి మన సంస్కృతి సాంప్రదాయ పద్ధతులను తెలియ పరచడానికి పాదపూజ కార్యక్రమాన్ని చేపట్టారు కార్యక్రమం అనంతరం, ఆలయ అర్చకులు సరస్వతి అభిషేక్ శర్మ ని శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ డిప్యూటీ గవర్నర్ మహజన్ జితేందర్, వాసవి క్లబ్ అధ్యక్షులు చిటికేసి రవీందర్, ప్రధాన కార్యదర్శి చిటికేసి సతీష్ కుమార్, కోశాధికారి కూరగాయల సతీష్ కుమార్, వనితా క్లబ్ అధ్యక్షురాలు కట్కం స్వరూప రాణి, ప్రధాన కార్యదర్శి నీలి శ్రీలత, మహిళా సంఘం అధ్యక్షురాలు గోలి పద్మజ వాసవి క్లబ్ వనిత క్లబ్ సభ్యులు తొ పాటు పట్టణ ఆర్యవైశ్య సంఘ సోదర, సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ నూతన భవనాన్ని ప్రారంభించిన ఎంఎల్ఎ వెడ్మ బొజ్జు పటేల్




**ఖానాపూర్ మే 13 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ నియోజకవర్గం లోని జన్నారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రెస్ క్లబ్ భవనాన్ని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ మంగళ వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధూలు జర్నలిస్ట్ అన్నారు. సమాజంలో జరుగుతున్న సంఘటనలను చేరవేయడంలో జర్నలిస్ట్ నిత్యం కృషి చేస్తున్నారన్నారు. పెన్నునే ఆయుధంగా చేసుకొని సమాజంలో జరుగుతున్న అన్యాయాలను రూపుమాపడంలో విలేకరుల పాత్ర కీలకమైందని తెలిపారు జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి జర్నలిస్టు కుటుంబానికి అందేలా చర్యలు చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీ నారాయణ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముజఫర్ అలీ, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సిలివేరి నరసయ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మంచి మనసుకు మారుపేరు.. రాజు యాదవ్

**– బోథ్ మార్కెట్ యార్డులో అన్నదాతలకు నిత్యం అన్నదానం**
**– పంటలు ముద్దే అమ్మే సమయంలో పస్తులు వద్దు**
**– అమ్మే సమయంలో ఆకలి అవస్థలకు అతను చెక్**
**– జొన్నల కొనుగోలు ఉన్నన్ని రోజులు అన్నదాన కార్యక్రమం**
**– పంటలను అమ్ముకోవడం పండుగగా మార్చిన రాజు**
**– అన్నదాత సుఖీభవ అంటూ అభినందనలు ఆశీర్వాదాలు**
**– శభాష్ రాజు యాదవ్ – మంచి మనసున్న రాజు – బోథ్ ప్రాంత రైతులు**



**బోథ్, మే 13 (ప్రజా జ్యోతి) :** బోథ్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు యాదవ్ ఆధ్వర్యంలో రైతులకు నిత్య అన్నదాన కార్యక్రమం ఆరవ రోజుకు చేరుకుని కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా మంగళవారం పలువురు అన్నదాతలు మాట్లాడుతూ పండిన పంటలను అన్నదాతలు అమ్మే సమయంలో ఆకలి అవస్థలు పడకూడదని ఉద్దేశంతో రైతుల కడుపు నింపడం చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు. పంటలు ముద్దే అదే సమయంలో పస్తులు వద్దు పంటలను అమ్ముకోవడం పండుగల మార్చిన ఘనత రాజు యాదవ్ దని కొనియాడారు. ముఖ్యంగా మంచి మనసు మానవత్వంతో మనసున్న రాజు యాదవ్ అని ఆయన సేవకు శభాష్ అంటూ అన్నదాతలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, తహసీల్దార్ సుభాష్ చందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అబ్రార్, సొసైటి డైరెక్టర్ కసిరె పోతన్న కాంగ్రెస్ నాయకులు అబుద్, గడ్డల నారాయణ, భోజన్న తదితరులు పాల్గొన్నారు.

# మే 20న జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**– సమ్మె నోటిస్‌ను నగరపాలక సంస్థ కమిషనర్ కార్యాలయంలో ఇవ్వడం జరిగింది.**
**– దేశ వ్యాప్త సమ్మెలో మున్సిపల్ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలి – సీఐటీయూ పిలుపు**




**బెల్లంపల్లి, మే 13(ప్రజాజ్యోతి) :** సిఐటియు ఆధ్వర్యంలో మే 20న జరిగే దేశా వ్యాప్త సమ్మె నోటిస్ ను మంగళవారం రోజున మంచిర్యాల నగరపాలక సంస్థ కమిషనర్ కార్యాలయంలో ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా దుంపల రంజిత్ కుమార్ సిఐటియు జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ... కేంద్ర బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుంది. కార్మికుల హక్కుల సాధనకై, 8 గంటల పని విధానానికై, కార్మికుల చట్టాలను కాపాడుకోవడం కై, కేంద్ర బిజెపి ప్రభుత్వం తేచ్చిన 4 లేబర్ కోడ్స్ రద్దుకై మే 20న జరిగే దేశ వ్యాప్త సమ్మెలో




మంచిర్యాల నగరపాలక సంస్థలోని మున్సిపల్ కార్మికులు పాల్గొని జయప్రదం చేయగలరని సిఐటియు పిలుపునిస్తుంది.

# నేడు ఖానాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం

**– గ్రామ, మండల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక విధివిధానాల వివిధ పార్టీ అంశాలపై చర్చ**
**– ఎమ్మెల్యేవెడ్మ బొజ్జు పటేల్ వెల్లడి**

**ఖానాపూర్ మే 13(ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత సమావేశం బుధవారం స్థానిక జె కే ఫంక్షన్ హాల్ లో ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూచడి శ్రీహరి రావు ఆధ్వర్యంలో సమావేశం జరుగుతుందని దీనికి ముఖ్యఅతిథిగా నిర్మల్ జిల్లాకు రాష్ట్ర కాంగ్రెస్ పరిశీలకులుగా నియమితులైన చంద్రశేఖర్ గౌడ్, ఎండి.అవేజ్ ఆదిలాబాద్ జిల్లాకు రాష్ట్ర పరిశీలకులుగా తహర్బిన్ హందన్ హాజర్ కానున్నారని అన్నారు గ్రామ పట్టణ వార్డు మండల బ్లాక్ స్థాయి అధ్యక్షుల ఎన్నిక విధివిధానాలు ఇతర పార్టీ అంశాలపై చర్చించడం జరుగుతుందని ఎమ్మెల్యే



వివరించారు ఈ పార్టీ సమావేశంలో ఖానాపూర్ నియోజకవర్గం లోని అన్నిమండలల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, నియోజ కవర్గం స్థాయి అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యవర్గం, మార్కెట్ కమిటీ చైర్మన్ లు డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపిటిసిలు, అర్బన్ బ్యాంక్ చైర్మన్లు, డైరెక్టర్లు, పీసీసీ ఎన్ ఎస్ యు ఐ యూత్ కాంగ్రెస్ ,మెంబర్లు, జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ లు, గ్రామస్థాయి నుండి నియోజకవర్గం స్థాయి ప్రజా ప్రతినిధులు, ముఖ్య నేతలు, నాయకులు, కార్యకర్తలు తప్పక పాల్గొనాలని స్థానిక ఎమ్మెల్యేబొజ్జు పటేల్ ప్రకటనలో కోరారు.

# భాజపా పట్టణ అధ్యక్షుడిగా నరేష్ నియామకం..



**మందమర్రి, మే 13 ( ప్రజాజ్యోతి) :** మందమర్రి పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు సప్పిడి నరేష్ భాజపా జిల్లా నాయకులకు కృత్జ్ఞతలు తెలిపారు. మంగళవారం పట్టణంలో ప్రెస్ క్లబ్ వేదికగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నూతన పట్టణ అధ్యక్షుడు సప్పిడి నరేష్ తో పాటు సీనియర్ నాయకులు సంజీవరావు పాల్గొని మాట్లాడారు. సప్పిడి నరేష్ మాట్లాడుతూ పట్టణ అధ్యక్షుడిగా అవకాశం ఇచ్చిన జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర గౌడ్, మాజీ అధ్యక్షులు వేరబెల్లి రఘునాథ్ లకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మందమర్రి పట్టణం అభివృద్ధికి నోచుకోలేదని స్థానిక ఎమ్మెల్యే మందమర్రి పట్టణ అభివృద్ధిని మరిచిపోయారని ఆరోపించారు. నియోజకవర్గంలో పాలకులు మారుతున్న ఈ ప్రాంతం అభివృద్ధి కావడం లేదని తోళ్ళ పరిశ్రమ స్థాపన లేక భూములు కబ్జాకు గురవుతున్నాయి అని అన్నారు. పట్టణ బిజెపి అధ్యక్షుడిగా పట్టణ ప్రజల అవసరాలను గుర్తించి ప్రజల వెంటే తను ఉంటానని హామీ ఇచ్చారు. బిజెపి సీనియర్ నాయకుడు దేవరనేని సంజీవరావు మాట్లాడుతూ భారతదేశంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రపంచంలో దేశం ఐదవ ఆర్థిక శక్తిగా రూపొందిందని అన్నారు. దేశ ప్రజలకు రక్షణ భారతీయ జనతా పార్టీ నాయకత్వంలోనే లభిస్తుందని ప్రజలందరూ గుర్తించారని ప్రజల రక్షణ దేశ అభివృద్ధి భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు దీక్షితులు, ఇతర నాయకులు మల్యాల రాయమల్లు, దార రవి సాగర్, రోడ్డ మోహన్, పోతునూరి రాజేందర్, కర్రావుల వినయ్, రంగు శ్రీనివాస్, కోట్ల తిరుపతి, సత్యం బాబు, జుక్కల మహేష్, వెంకటరమణ చారి, శ్రీనివాస్, రమేష్, ఉమేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# పెంబి గిరిజన మండలం గంజాయి కేసులో ఇద్దరి అరెస్ట్


**– వ్యవసాయ భూమిలో అంతర్ పంటగా గంజాయి పెంపకం**
**– కఠిన చర్యలు తీసుకుంటాం ఏఎస్పీ రాజేష్ మీనా వెల్లడి**



**ఖానాపూర్ మే 13 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా పెంబి పోలీస్ స్టేషన్ పరిధిలోని గిరిజన గ్రామాల్లో వ్యవసాయ భూమిలో అంతర్ పంటగా గంజాయిని పెంచుతున్న ఇద్దరినీ అరెస్టు చేసినట్లు నిర్మల్ ఎ ఎస్పి రాజేష్ మీనా తెలిపారు పెంబి ఎస్సై హనుమాన్లు ఖానాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ అజయ్ ఆధ్వర్యంలో వీళ్ళను మాటవేసి పట్టుకున్నామని ఇందులో కొమరం దొండరావు, మెగావత్ కైలాష్ ఇద్దరినీ మొదట అదుపులో తీసుకొని పూర్తి విచారణ చేసి అరెస్టు చేశామన్నారు పెంబి గిరిజన మండలంలోని గోధుమల గ్రామంలో కూరగాయల చెట్ల మధ్యలో ఉన్న 14 గంజాయి మొక్కలను గుర్తించామన్నారు అలాగే పోచంపల్లి శివారులోని వ్యవసాయ భూమిలో మొక్కజొన్న పంట మధ్యలో గంజాయి మొక్కలను గుర్తించామని వీరిద్దరూ వ్యవసాయదారులు సులభంగా డబ్బు సంపాదిస్తామని అత్యాశతో మూడు నెలల క్రితం ఒక గుంటలో మొక్కను పెంచుతున్నారన్నారు ఈ విషయాన్ని ఎస్పీ జానకి షర్మిలకు సమాచారం అందించగానే ఎస్పీ రాజేష్ మీనా పెంబి ఎస్సై హనుమాన్లుతో ప్రత్యేక టీం ఏర్పాటు చేసి ప్రత్యక్షంగా వీళ్లను పట్టుకోవడం జరిగిందా అన్నారు. మత్తు సంబంధిత పదార్థాలు అమ్మిన సాగుచేసిన కఠిన చర్యలు తీసుకుంటామని ఎ ఎస్పి రాజేష్ మీనా హెచ్చరించారు.

# బస్టాండ్ లో గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్





**నిర్మల్ జిల్లా ప్రతినిధి మే 13 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో గంజాయి విక్రయిస్తున్నట్టు సమాచారాన్ని సేకరించిన టౌన్ సిఐ ప్రవీణ్ కుమార్ ఎస్పీ జానకి షర్మిలకు పక్క సమాచారం తెలిపిన వెంటనే స్పందించి ఏ ఎస్ పి రాజేష్ మీనన్ ఆధ్వర్యంలో టౌన్ సిఐ ప్రవీణ్ కుమార్ ఎస్సై సాదిక్ సిసిఎస్ సిబ్బందితో ప్రత్యేక టీ మ్ ఏర్పాటు చేసి షేక్ నిజాముద్దీన్ ని అదుపులకు తీసుకొని విచారించి అతని వద్దనున్న 200 గ్రాముల నల్ల కవర్లోని గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు నిజాంబాద్ ప్రాంతంలో కొనుగోలు చేసి నిర్మల్ ప్రాంతంలో అమ్మడం జరుగుతుందని నిందితుడు తెలిపినట్లు ఎస్పీ రాజేష్ మినా తెలిపారు పూర్తిస్థాయిలో కేసు విచారణ దర్యాప్తు చేస్తున్నామన్నారు

# పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి

**– శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు**
**– బెల్లంపల్లి ఏసిపి రవికుమార్**





**బెల్లంపల్లి, మే 13(ప్రజాజ్యోతి) :** రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ జా(ఐపీఎస్) ఐజి, మంచిర్యాల డిసిపి ఏ.భాస్కర్ ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ మంగళవారం సాయింత్రం తాండూర్ సర్కిల్ కార్యాలయంలో ముస్లిం మత పెద్దలతో శాంతి కమిటీసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈసీబీ మాట్లాడుతూ ఏ పండుగలు వచ్చినా ప్రజలందరూ ఐకమత్యంతో కులమత బేధాలు లేకుండా సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. బక్రీద్ పండుగ వస్తున్న నేపథ్యంలో ముందస్తుగా ముస్లిం మత పెద్దలతో కలిసి ఈ శాంతి కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజల రక్షణ కొరకు తమ పోలీస్ సిబ్బంది అంకితభావంతో పనిచేస్తున్నారని శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రజ లందరూ పోలీసులకు సహకరించాలని కోరారు. ఏదైనా సమస్యలు ఉన్న తక్షణమే పోలీసు వారికి లేదా (డయల్ 100)కి సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి, తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్, మాదరం ఎస్సైసౌజన్య ముస్లిం మత పెద్దలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల రక్షణకోసమే పోలీసులు

**– రేపల్లెవాడ సమీపంలో అంతర్ జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ ఏర్పాటు**




**బెల్లంపల్లి, మే 13(ప్రజాజ్యోతి) :** రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ జ (ఐపీఎస్) ఐజి, మంచిర్యాల డిసిపి ఏ.భాస్కర్ ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ మంగళవారం రోజున తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రేపల్లెవాడ జాతీయ రహదారి ఎన్ హెచ్ 363పై మంచిర్యాల జిల్లా సరిహద్దు చెక్పోస్టును ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండుగ వస్తున్న నేపథ్యంలో శాంతి భద్రతలో భాగంగా ముందస్తుగా చెక్ పోస్టును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు .ప్రతిరోజు 24 గంటల పాటు ఈ చెక్ పోస్ట్ వద్ద తమ సిబ్బంది తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.తనిఖీ సమయంలో ప్రతి ఒక్కరు తమ సిబ్బందికి సహకరించాలని లేనియెడల వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అత్యవసర ఆపద సమయాల్లో కానీ ఏదైనా ప్రమాదం జరిగిన తక్షణమే పోలీసు వారికి లేదా (డయల్ 100) కి సమాచారం 8712656575 అందించాలన్నారు. ఏసీపి వెంట తాండూర్ సి ఐ కుమార్ స్వామి ,ఎస్సై కిరణ్ కుమార్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కంటి పరీక్ష నిపుణులు కొంకటి అంజయ్య నీ సన్మానించిన తాజ్ బాబా సేవ సమితి




**బెల్లంపల్ల, మే 13 (ప్రజాజ్యోతి) :** ఉచిత కంటి పరీక్ష శిబిరం మంగళవారం రోజున లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి ఆధ్వర్యంలో శాంభవి ఐ విజన్ సెంటర్ బెల్లంపల్లి ఆవరణంలో ఉచిత మెగా కంటి పరీక్ష శిబిర0 ఈ కార్యక్రమంలో 70 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 15 మంది శుక్లాలను గుర్తించి వారిని ల్లయన్స్ ఐ హాస్పిటల్ లో ఉచిత కంటి ఆపరేషన్ చేయించబడును అని క్లబ్ ట్రెజరర్ %జిరిలిదీ% ఆదర్శ్ వర్ధన్ రాజ్ మరియు క్లబ్ సెక్రటరీ %జిరిలిదీ% పైడాకుల రాజన్న తెలిపారు. మరియు కంటి పరీక్ష నిపుణులు కొంకటి అంజయ్య, మాజీ కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, తాజ్ బాబా వ్యవస్థాపక అధ్యక్షులు ఉస్మాన్ మరియు, శాంభవి ఐ విజన్ సెంటర్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి: సీఐటీయూ




**గద్వాల (ప్రజా జ్యోతి) మే 13:**గ్రామీణ ఉపాధి హామీ పరిరక్షణ కొరకు మే 20న జరిగే దేశవ్యాప్త గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ పిలుపునిచ్చారు. మంగళవారం శనగొని పల్లి,కొత్తపల్లి,గుంటిపల్లి, గ్రామాలలో ఉపాధి కూలీలను కలిసి సమ్మె ప్రచారాన్ని నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ,,వలసలను నివారించి స్థానికంగానే ప్రజలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో వామపక్షాలు చేసిన పోరాటాల ఫలితంగా నాటి ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పథకం తీసుకవచ్చిందని అన్నారు.కానీ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకంపై వ్యవహరిస్తున్న విధానాల వల్ల మళ్ళీ వలసలుపెరుగుతున్నాయి తప్ప తగ్గడం లేదన్నారు దేశవ్యాప్తంగా గ్రామీణ ఉపాధి హామీ పథకం పరిరక్షణకు ఉపాధి కూలీలు గ్రామీణ బంద్ కు పిలుపునిచ్చారని తెలిపారు.గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలంటే ఏడాదికి రెండున్నర లక్షల కోట్లు అవసరమని కానీ కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో కేవలం 86 వేల కోట్లు మాత్రమే కేటాయించిందని విమర్శించారు గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి ఉద్దేశపూర్వకంగా బడ్జెట్లో తక్కువ నిధులు కేటాయించిందని విమర్శించారు ఉపాధి హామీకి బడ్జెట్లో నిధుల కేటాయింపులలో కోత విధించడం వల్ల తక్కువ పని దినాలు అమలు చేయడం పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కల్పించకుండా ఉండటం సంవత్సరాల తరబడి కూలీలు పెండింగ్ లో ఉండటం కొత్త జాబ్ కార్డులు ఇవ్వకుండా ఉండటం ప్రయాణ మరియు కరువు బత్యం చెల్లించకపోవడం వంటి చర్యలకు పాల్పడుతున్నదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన 300 రూపాయల కూలీ కూడా అమలు కావడం లేదని కేవలం 150 నుండి 200 మాత్రమే కూలీల ఖాతాలలో జమ అవుతున్నదని అన్నారు. బడ్జెట్లో ఉపాధి హామీకి అధిక నిధులు కేటాయించాలని ప్రతి కుటుంబానికి 200 పని దినాలు కల్పించాలని కూలీలకు కనీస కూలి 600 ఇవ్వాలని తదితర డిమాండ్లతో మే 20న జరిగే గ్రామీణ బంద్ లో ఉపాధి కూలీలు పని బంద్ చేసి సమ్మెలో పాల్గొని తమ నిరసన వ్యక్తం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు కళ్యాణ్ నరేష్, రంగన్న,మరియమ్మ, సువార్త,వంశీ,శాకీర్, శ్రీనివాస్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత యువజన సమైక్య
# 17వ జాతీయ మహాసభలు జయప్రదం చేయాలి

– ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ – వాల్ పోస్టర్స్ విడుదల



**కల్వకుర్తి మే 13 (ప్రజా జ్యోతి):** అఖిలభారత యువజన సమైక్య మే 15 నుంచి 18 తేదీల్లో ఆంధ్రప్రదేశ్ తిరుపతిలో జరుగుతున్న 17వ జాతీయ మహాసభలు విజయవంతం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ పేర్కొన్నారు మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని ఎన్జీవో భవన్లో వాల్ పోస్టర్స్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో చారిత్రక లౌకిక కేంద్రంగా ప్రపంచ పరిస్థితి చెందిన తిరుపతిలో అఖిల భారత యువజన సమైక్య 17వ మహాసభను జయప్రదం చేయాలని ఈ మహాసభకు దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాల నుంచి వేలాదిగా డెలికేషన్స్ ప్రజా ప్రతినిధులు హాజరవుతున్నారు, బిజెపి ఎన్డీఏ అనుసరిస్తున్న యువజన వ్యతిరేక విధానాల కార్పొరేట్ విధానాలు విద్య వైద్య ఉపాధి హక్కుల కోసం సామాజిక ఆర్థిక సాంఘిక సంస్కృతి విలువలు తదితరాల అంశాలు కంబంద నలుగుతున్న చట్టసభలు రాజకీయాల మీడియా విలువలు రక్షణ కోసం చర్చించి భవిష్యత్తు కార్యాచరణ చేపడుతున్నారని మే 15వ తేదీ మహాసభలు ప్రారంభం రోజు వేలాది మంది యువతి యువకులుచే భారీ ప్రదర్శన జరుగును ఈ యొక్క మహాసభకు విజయవంతానికి ఈ ఒక్క వాల్ పోస్టర్స్ ను విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రేమ్ కుమార్, డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి లక్ష్మీపతి, జిల్లా అధ్యక్షులు మధు గౌడ్, సిపిఐ మండల కార్యదర్శి పరశురాం, తుమ్మల శివుడు, బుల్లెద్దుల శ్రీనివాస్, తప్పటి కిరణ్, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే చట్ట ప్రకారం కఠిన చర్యలు

– జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్

– విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలి

– గుర్తింపు పొందిన కంపెనీ ప్యాకింగ్, లేబుల్ తనిఖీ చేసుకోవాలి

– విడి విత్తనాలతో అధిక ప్రమాదం

– గ్రామాల్లోకి వచ్చి విడి విత్తనాలు అమ్మే వ్యాపారులను, మధ్యవర్తులను నమ్మవద్దు

– గుర్తింపు పొందిన విత్తన దుకాణాలు, వ్యాపారుల నుండి విత్తనాల కొనుగోలు చేయడం మేలు


– రైతులకు నాణ్యమైన వితానాలు అందించడం విత్తన సంస్తల, డీలర్ల బాధ్యత



**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి మే13:** నకిలీ విత్తనాలు, నాసిరకం ఎరువులు సరఫరా జరిగి రైతులు నష్టపోక ముందే అధికారులు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని,నకిలీ విత్తనాలు,నాసిరకం ఎరువులను గుర్తించి సీజ్ చేయాలనీ, నకిలీ విత్తనాల వల్ల జిల్లాలో రైతులు నష్టపోవద్దు అని జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత అధికారులు అందరూ సమన్వయంగా పని చేసి రైతులకు నకిలీ విత్తనాలు, నాసిరకం ఎరువులు సరఫరా జరగకుండా చూడాలి అని అన్నారు. రాష్ట్రానికి, దేశానికి ముఖ్యమైన ఆధారం వ్యవసాయం అని అలాంటి వ్యవసాయం చేసి, ఆరుగాలం కష్టపడే రైతులు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత కూడా విత్తన సంస్థలు, డీలర్లు, వ్యాపారులపై ఉన్నదని, విత్తన వ్యాపార డీలర్స్ బాధ్యతగా మంచి నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలి అని అన్నారు.రైతులకు, వ్యవసాయానికి నష్టం కలిగేలా నకిలీ విత్తనాలు అమ్మితే అలాంటి వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేస్తామని, పి.డి యాక్ట్ తప్పదని, షీట్స్ నమోదు చేస్తాం అని హెచ్చరించారు.నారాయణపేట జిల్లా కర్ణాటక రాష్ట్రానికి ముఖ్య సరిహద్దుగా ఉన్నది ఇక్కడ నకిలీ విత్తనాలు ఎక్కువగా సరఫరా అయ్యే అవకాశం ఉన్నది, ముందస్తు తనిఖీలు, రైతులకు అవగాహన కల్పించడం,డీలర్స్ కు అవగాహన కల్పించడం, సరిహద్దు లలో పటిష్టమైన నిఘా తో నకిలీ విత్తనాలు నివారించాలి అని ఎస్పీ అన్నారు. రైతులతో సమావేశాలు నిర్వహించి చైతన్య పరచాలి, గతంలో నకిలీ విత్తనాల కేసుల్లో సంబంధం ఉన్నవారి పై నిఘా ఉంచాలి అని సంబంధిత అధికారులకు ఆదేశించారు. రైతులు అత్యంత అప్రమత్తంగా ఉండాలి అని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.నాణ్యమైన కంపెనీ విత్తనాలు ఎంచుకోవాలి, లేబుళ్లు, ప్యాకింగ్ లేని విత్తనాలు కొనుగోలు చేయవద్దు అని కోరినారు, తక్కువ ధరకు వస్తున్నాయని గ్రామాల్లోకి వచ్చే మధ్యవర్తుల వద్ద విడి విత్తనాలు కొనుగోలు చేయవద్దు, ప్రభుత్వ గుర్తింపు పొందిన డీలర్స్ నుండి విత్తనాలు కొనుగోలు చేస్తే మంచిదని అన్నారు. ఇతర రాష్ట్రాల నుండి జిల్లాల లనుండి ఎక్కువ మొత్తంలో విత్తనాలు కొనుగోలు చేసే రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు తీసుకోవాలని కోరినారు. నకిలీ విత్తనాల గురించి, అనుమానిత బ్రోకర్లు, డీలర్ల గురించి పోలీసు వారికి ( డయల్ 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్) లేదా వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలి అని ఎస్పీ కోరారు.

# రాత్రి ఫ్రెండ్స్‌తో సిట్టింగ్.. తర్వాత ఆత్మహత్య

**నాగర్ కర్నూల్ - టౌన్ -మే 13ప్రజా జ్యోతి** లాడ్జిలో ఓ యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ పక్కన ఉన్న ఓ లాడ్జిలో చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే నాగర్ కర్నూల్ మండలం కుమ్మెర గ్రామానికి చెందిన ఉపేందర్ (26) జిల్లా కేంద్రంలోని ఓ లాడ్జిలో సోమవారం రూమ్ తీసుకుని స్నేహితుల తో కలిసి దావత్ (సిట్టింగ్) చేసుకున్నారు,అయితే మంగళవారం ఉదయం లాడ్జి నిర్వాహకులు రూములో తెరిచి చూడగా అప్పటికే రూమ్ లో ఉరి వేసుకుని మృతి చెంది ఉన్నాడని తెలిపారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మృత దేహాన్ని జిల్లా ఆస్పత్రికి తరలించారు. మృతుడికి ఇంకా వివాహం కాలేదు.ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## విద్యార్థులందరూ యంగ్
# ఇండియా సమ్మర్ క్యాంపులో ఉత్సాహంగా పాల్గొనాలి

– జిల్లా విద్యాధికారి ఎండీ అబ్దుల్ ఘని



**వనపర్తి టౌన్, మే 13 (ప్రజా జ్యోతి):** విద్యార్థులందరూ యంగ్ ఇండియా సమ్మర్ క్యాంపు లో ఉత్సాహంగా పాల్గొనీ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాధికారి ఎండీ అబ్దుల్ ఘని పేర్కొన్నారు. వనపర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హరిజనవాడలో ఈ నెల 5వ తేదీ నుండి నిర్వహిస్తున్న యంగ్ ఇండియా సమ్మర్ క్యాంప్ ను మంగళవారం వనపర్తి జిల్లా విద్యాధికారి ఎండీ అబ్దుల్ ఘని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు తయారు చేసిన ఫ్లవర్ బొకేలు, కుట్టుపని, విద్యార్థులు తయారుచేసిన ఇతర వస్తువులను సందర్శించి విద్యార్థులను అభినందించారు. అదే విధంగా సమ్మర్ క్యాంపులో నిర్వహిస్తున్న ఇతర కార్యక్రమాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వనపర్తి జిల్లా విద్యాధికారి ఎండీ అబ్దుల్ ఘని మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హరిజనవాడలో సమ్మర్ క్యాంపు కార్యక్రమాన్ని మే 05 నుండి మే 19 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సమ్మర్ క్యాంపులో ఉత్సాహంగా పాల్గొనాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, పాఠశాల ఉపాధ్యాయులు వాకిట రవికుమార్, రంగన్న, క్రాఫ్ట్ విజయలక్ష్మి, ఆర్ట్ తులసి, సిఆర్పి షబానా, బేసిక్ మాథ్స్ రాఘవేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.ఖ


# ఎస్సీ ఎస్టీ మానిటరింగ్
# కమిటీ మెంబర్‌గా మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు



**కల్వకుర్తి మే 13 (ప్రజా జ్యోతి)** ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ విజిలెన్స్ కమిటీ సభ్యుడుగా కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములుని నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారు. జిల్లెల్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రాములు కు పదవి రావడంపై గ్రామానికి చెందిన పార్టీ నాయకులు ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తన పై నమ్మకం ఉంచి తన నియమాకానికి సహకరించిన కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి కి హైదరాబాదులో వారి స్వగృహంలో కలిసి పుష్పగుచ్చం అందించి కృతజ్ఞత తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పై నమ్మకంతో నాకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి ఎస్సీ ఎస్టీలకు తగు న్యాయం చేస్తానని జిల్లెల్ల రాములు అన్నారు.ఈ కార్యక్రమంలో పొల్యూషన్ బోర్డు మాజీ సభ్యులు బాలాజీ సింగ్,కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, వెల్దండ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, మాజీ కౌన్సిలర్స్ గోరటి శ్రీను, చిన్న రాం రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, షానవాజ్, మాజీ సర్పంచ్ లు దామోదర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, రమేష్ నాయక్, హరిశ్వర్ రెడ్డి, రవిగౌడ్, కురమిద్ద రవి, భాస్కర్,చంద్ర కాంత్, వెంకటేష్, సురేష్, పరుశరామ్ తదితరులు పాల్గొన్నారు.

# మఖ్తల్‌లో వరుస దొంగతనాలు

– అసలేం జరుగుతుందన్న ఆందోళనలో ప్రజలు




**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 13 (ప్రజా జ్యోతి):** మఖ్తల్ పట్టణంలో రాత్రి పగలు తేడా లేకుండా దొంగలు చోరీలకు పాల్పడుతూ రెచ్చిపోతున్నారు. నారాయణపేట జిల్లా మఖ్తల్ మండల కేంద్రంలో గత కొన్ని రోజుల క్రితం శ్వాస హాస్పిటల్, ఆ తర్వాత ఓ కిరాణంలో ఈ ఐదవ తేదీన రాత్రి సమయంలో పాత ఆంధ్ర బ్యాంక్ లైన్ లో గల జై హనుమాన్ మొబైల్ సెంటర్లో ఆరు లక్షల రూపాయలు చోరీ అయినా 8 రోజులకి మళ్లీ నిన్న మఖ్తల్ బస్టాండ్ లో ఓ మహిళా హ్యాండ్ బ్యాగ్ లో ఉన్న మూడు లక్షల రూపాయలు చోరీ కావడంతో మఖ్తల్ పట్టణ కేంద్రంలో అసలేం జరుగుతుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మంగళవారం మఖ్తల్ పట్టణానికి చెందిన ఉప్పరి మహేశ్వరి అనే ఆశ కార్యకర్త ఉదయం 8 గంటల సమయంలో తాను లీడర్ గా ఉన్న సరస్వతి మహిళా సంఘంలో తనవి ఆమె చెల్లి పేరు పై తీసుకున్నటువంటి మొత్తం మూడు లక్షల 50 వేల రూపాయల నగదు తీసుకొని యాదగిరిలోని ఆమె చెల్లికి ఇచ్చేందుకు మఖ్తల్ బస్టాండ్ లో రాయిచూర్ బస్సు ఎక్కింది. బస్సులో కొద్ది దూరం ప్రయాణం చేసిన తర్వాత హ్యాండ్ బ్యాగులో పెట్టుకున్న డబ్బును చూసుకోగా బ్యాగులో ఉన్న డబ్బు కనిపించకపోయేసరికి బస్సును నిలిపివేసి బస్సులో ఎంత వెతికినా డబ్బు దొరకలేదు మహిళా బస్ స్టాండ్ లో బస్సు ఎక్కే క్రమంలోనే దొంగలు చేతివాటం చూపించారు. బాధితురాలు మహేశ్వరి మఖ్తల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితులను పట్టుకునేందుకు బస్టాండ్ ప్రాంతంలోని సిసి ఫుటేజ్ లను పరిశీలిస్తున్నారు.

తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి పాలమూరు జిల్లా తెలంగాణ,కర్ణాటక సరిహద్దు ప్రాంతం కావడంతో కర్ణాటక,మహారాష్ట్రలతో పాటు బీహార్ నుంచి గుర్తు తెలియని వ్యక్తులు వ్యాపారం పేరుతో మఖ్తల్ పట్టణానికి విచ్చేసి చోరీలకు పాల్పడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇది ఇలా ఉంటే తరచూ పెరిగే చోరీలను చూస్తే ఎక్కడికైనా వెళ్లాలన్న భయం వేస్తుందని తక్షణమే పోలీస్ ఉన్నతాధికారులు వరుస దొంగతనాలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అంతేకాకుండా రాత్రి వేళల్లో పెట్రోలింగ్ చేసే పోలీసులు కాలనీలలో కూడా రెండు మూడు సార్లు పెట్రోలింగ్ నిర్వహించాలని అప్పుడే కాలనీలలోకి కొత్తవాళ్లు ఎవరైనా వస్తే తెలుస్తుందని ఏది ఏమైనాప్పటికీ మఖ్తల్ పోలీస్ స్టేషన్లో సిబ్బందిని పెంచి రాత్రి వేళల్లో పెద్ద ఎత్తున నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

# ట్రేడ్ లైసెన్స్ గెజిట్ లేని అలంపూర్ మున్సిపాలిటీ




**అలంపూర్, మే,13(ప్రజా జ్యోతి) :** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో ట్రేడ్ లైసెన్స్ కు సంబంధించిన గెజిట్లు ఉన్నతాధికారులు ఇప్పటివరకు పంపలేదు. గతంలో రోడ్ సైడ్ లేదా ఇతర సముదాయాల్లో వ్యాపారాలు చేసుకునే వారికి మ్యానువల్ గా అనుమతులు ఇస్తూ బిల్లులు వసూలు చేసేవారు. గత సంవత్సరం నుండి సంబంధిత ఉన్నతాధికారులు మాన్యువల్ గా ట్రేడ్ లైసెన్స్ నిలిపివేసినట్లు తెలుస్తోంది. అంతా ఆన్ లైన్ లోనే నిర్వహించుకోవాలని ఆదేశాలు ఇచ్చారు.కానీ అందుకు సంబంధించిన గెజిట్ ఇవ్వలేదు. ప్రస్తుతం కొత్తవారికి ట్రేడ్ లైసెన్స్ ఇవ్వాలన్న పాత వారి నుండి బిల్లులు వసూలు చేయాలన్న సంబంధిత గెజిట్ లేకపోవడంతో మున్సిపల్ కార్యాలయ సిబ్బంది ముందుకు వెళ్లలేని పరిస్థితి ఉంది. కొత్త ట్రేడ్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్న గెజిట్ రాలేదని మున్సిపల్ అధికారులు చెబుతున్నారు. పాత వారి లైసెన్స్ రెన్యువల్ చేయడం లేదు, బిల్లులు వసూలు చేయడం నిలిపివేశారు. మున్సిపాలిటీకి రావాల్సిన ఆదాయం గురించి ఎవరికీ పట్టడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గెజిట్ విడుదల చేసే ప్రాసెస్ నిలిచి ఉందని తెలుస్తోంది. ఈ విషయం మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర రావును అడుగగా... కొత్తగా బాధ్యతలు చేపట్టాను. ట్రేడ్ లైసెన్స్ గెజిట్ కోసం గత నెలలోనే ప్రాసెస్ ప్రారంభించాము అందుకు సంబంధించిన వివరాలు ఉన్నతాధికారులకు అందజేయడం జరిగింది. రెండు రోజుల్లో గెజిట్ వస్తుందని తెలిపారు.

## ఉప్పల ట్రస్టు ద్వారా
# విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి విరాళం



**కల్వకుర్తి మే 13 (ప్రజా జ్యోతి):** కల్వకుర్తి పట్టణంలోని భగత్ సింగ్ తండాలో నూతనంగా నిర్మించిన మేరమ్మ యాడి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా 25 వేల రూపాయలు విరాళం అందజేశారు. ఈ మేరకు మంగళవారం దేవాలయ నిర్వాహకులుకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు దారముని గణేష్, రమేష్ గౌడ్ అందజేశారు. ఈనెల 16, 17, 18,19, తేదీలలో జరిగే బ్రహ్మోత్సవాలకు రావాలని ఆహ్వాన పత్రిక అందజేశారు ఈ కార్యక్రమంలో రాజు నాయక్, బాలు నాయక్, హ ర్య నాయక్, దేవేందర్ నాయక్, భాస్కర్ నాయక్, బోడు నాయక్, తదితరులు ఉన్నారు.

## ధాన్యాన్ని త్వరగా కొనుగోలు
# కేంద్రాల నుంచి గోదాములకు తరలించాలి

– జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి టౌన్, మే 13 (ప్రజా జ్యోతి):** రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యాన్ని త్వరగా వరి కొనుగోలు కేంద్రాల నుంచి గోదాములకు పంపించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ తన ఛాంబర్ లో వరి కొనుగోలు పై అధికారులతో సమీక్ష నిర్వహించారు. అకాల వర్షాలు పడుతుండటంతో రైతులు వరికొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు పడే అవకాశం ఉందని, అందువల్ల వరి కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని తూకాలు చేసి వెంటనే పంపాలని సూచించారు. సన్నరకంతో పాటు దొడ్డు రకం వడ్లు తూకాలు చేసిన వెంటనే గోదాములకు పంపాలని సూచించారు. అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు ,సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్,డి ఆర్ డి ఏ ఉమాదేవి, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద నాయక్ డి ఎం రమేష్ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలి



**వనపర్తి టౌన్, మే 13 (ప్రజా జ్యోతి):** జిల్లాలో రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ తన ఛాంబర్ లో వనపర్తి పట్టణం నుండి వెళ్ళే పాన్గల్, కొత్తకోట, పెబ్బేరు రహదారుల విస్తరణ పై సమీక్ష నిర్వహించారు. రోడ్డు విస్తరణలో అడ్డుగా ఉన్న షాపింగ్ యజమానులు, ఇళ్ల యజమానులకు నోటీస్ లు జారీ చేసి రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని రెవెన్యూ, రోడ్లు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ సుబ్రమణ్యం, స్థానిక తహసీల్దార్ రమేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, రోడ్లు భవనాల శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సాధారణ
# ఆస్పత్రిలో మీడియాపై ఆంక్షలు అవాస్తవం

– మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్ రఘు

**నాగర్ కర్నూల్,టౌన్ - మే 13 నాగర్ కర్నూల్** ఇటీవల పత్రికలు మరియు సోషల్ మీడియా గ్రూపులలో మీడియాపై ప్రభుత్వ సాధారణ ఆస్పత్రిలో మీడియాకు ఆంక్షలు అని వస్తున్న వార్తలు అవాస్తవమని ప్రభుత్వ సాధారణ ఆస్పత్రి మెడికల్ సూపర్డెంట్ ఆర్.రఘు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇటీవల ఆసుపత్రిలో ఒక డాక్టర్,విలేఖరికి జరిగిన గొడవ విషయంలో ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి వైద్యులకు మరియు సిబ్బందికి పలు సూచనలు సూచిస్తూ జారీచేసిన సర్కులర్ ను కొన్ని గ్రూపులలో మీడియాపై ప్రభుత్వ ఆసుపత్రిలో ఆంక్షలు విధించినట్లు వస్తున్న వార్తలు ఆ వాస్తవమనీ మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ ఆర్.రఘు ఖండించారు. ఆసుపత్రికి సంబంధిత వివరాలు పాత్రికేయులు వారికి కావలసిన సమాచారాన్ని నేరుగా సూపరింటెండెంట్ ను కలిసి వివరాలు సేకరించాలని ఆయన సూచించారు.ప్రజారోగ్యం దృష్ట్యా ప్రతిరోజు అందుబాటులో ఉంటున్నామని మీడియాకు కావలసిన సమాచారం నేరుగా తన వద్దనే తీసుకోవాలని పాత్రికేయులను ప్రత్యేకంగా కోరారు.జిల్లా ఆస్పత్రిలో ప్రజా సంక్షేమం దృష్ట్యా పాత్రికేయులకు ఎలాంటి ఆంక్షలు లేవని అన్నారు.



## అసైన్డ్,పోడు భూములకు భూభారతి ద్వారా ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలి

– భారత రాష్ట్ర సమితి నాయకులు కండె సుధాకర్



భీమదేవరపల్లి మే 13 ప్రజా జ్యోతి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి ఆర్ ఓ ఆర్ (2025)చట్టం ద్వారా నిరుపేద, బడుగు బలహీన అణగారిన వర్గాల పేద ప్రజలకు తెలంగాణ రాష్ట్రంలో ఇంకా పట్టాలు అందక ఇబ్బందులకు గురవుతున్నటువంటి ఎస్సీ, ఎస్టీ,బీసీ మైనార్టీ పేద రైతులకు భూభారతి ద్వారా యాజమాన్య హక్కులు కల్పించి పట్టాలు ఇప్పించి వారిని ఆదుకోవాలని కోరారు. భూమికోసం, భుక్తి కోసం బానిస సంకెళ్ల విముక్తి కోసం పోరాటం చేసినటువంటి దళిత బహుజనులు బ్రతకడానికి భూమి లేక ప్రభుత్వ భూములను గుట్టలను రాళ్లను రప్పలను చెట్లను చేమలను చదును చేసుకుని వ్యవసాయం కొనసాగిస్తూ ఉపాధి పొందుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారన్నారు. అలాంటి వారికి ఇప్పటికి పట్టాలు అందకపోవడం బాధాకరం.తక్షణమే వారందరిని గుర్తించి రాష్ట్రవ్యాప్తంగా అసైన్డ్,పోడు భూములు,సీలింగ్ భూముల్లో సాగులో ఉన్నటువంటి ప్రతి రైతుకు న్యాయం జరగాలని కోరారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

– పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే

కొడకండ్ల రూరల్, మే 13 (ప్రజా జ్యోతి) : కొడకండ్ల మండలం మొండ్రాయి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త జీలుకర రాంచంద్రు, ఏడునుతుల గ్రామానికి చెందిన బొల్లోజు సోమలక్ష్మి ఇటీవల మృతిచెందగా విషయం తెలుసుకున్న పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మంగళవారం వారి వారి ఇంటికి వెళ్లి ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రఘాడ సానుభూతిని తెలిపి పార్టీ ఎల్లవేళల మి కుటుంబానికి అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే వెంట మండల అధ్యక్షులు సురేష్ నాయక్ తో పాటు మొండ్రాయి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లేష్, పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, గ్రామ నాయకులు, మహిళ నాయకులు, తదితరులు, ఉన్నారు.

## సివిల్ సప్లై 3వ మహాసభలను విజయవంతం చేయండి



మరిపెడ, మే 13 (ప్రజాజ్యోతి) : మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో మహాసభల వాల్ పోస్ట్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఏఐటిసి జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ మరియు జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ రషీద్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు గడిచిన నేటికీ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని ఉన్న చట్టాలు రద్దుచేసి కొత్త నెలచట్టాలను పట్టుకొచ్చి కార్మికుల పొట్ట కొడుతుందని ఆయన అన్నారు అదేవిధంగా ఇప్పటికే 44 చట్టాలు రద్దుచేసి లేకుండా చేస్తూ ఉద్యోగ భద్ర లేకుండా వారి నానా ఇబ్బందులు పెడుతున్నారని కార్మికుల బతుకులు రోడ్డున పడుతున్న కేసముద్రం మండల కేంద్రంలో జరిగే సివిల్ సప్లై మూడో మహాసభలను జయప్రదం చేయాలని కార్మికుల హక్కుల కోసం సమరశీల ఉద్యమాలు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో అంజి, చిన్నపాక వెంకన్న, నయినబోయిన వెంకన్న, మల్లెపాక యాకయ్య, వెంకన్న, రమేష్, మల్లెపాక రమేష్ పాల్గొన్నారు.

## గొంతులో మటన్ బొక్క ఇరుక్కుని వ్యక్తి మృతి

– మరిపెడ మండలం కొత్త తండాలో ఘటన






మరిపెడ, మే 13 (ప్రజాజ్యోతి) : బంధువుల ఇంటికి పండుగకు వచ్చి గొంతులో మటన్ (ముక్క)బొక్క ఇరుక్కొని వృద్ధుడు మృతి చెందిన ఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మునిసిపాలిటీ పరిధిలోని కొత్తతండాలో మంగళవారం జరిగింది. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం బండ తండాకు చెందిన జాటోతు లక్ష్మన్ (68) మరిపెడ మునిసిపాలిటీ పరిధిలోని కొత్త తండాలోని తన బంధువుల ఇంటికి పండుగకు వచ్చాడు.ఈ క్రమంలోనే మధ్యాహ్న భోజనం చేస్తున్న క్రమంలో మాంసం బొక్క(ముక్క)గొంతులో ఇరుక్కుని అస్వస్థతకు గురైయ్యాడు.వెంటనే బంధువులు హుటాహుటిన లక్ష్మన్ ను బంధువులు ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు.లక్ష్మన్ ను పరీక్షించిన పీహెచ్ సీ వైద్యాధికారి డా. రవి అప్పటికే మృతి చెందినట్లు వెల్లడించారని బంధువులు తెలిపారు. సంతోషంగా పండుగకు వచ్చి మృత్యువాత పడటంతో కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

## ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలి

- తొర్రురు డివిజన్ డీప్యూటీ డీఎంహెచ్ వో డా.సుధీర్ రెడ్డి



మరిపెడ, మే 13 (ప్రజాజ్యోతి) : ప్రతి గర్భిణీ ప్రభుత్వం దవాఖానాలో మొదటి మూడు నెలలో నమోదు అయ్యే విధంగా చూడాలని,ప్రభుత్వ దవాఖాన ప్రసవాలు జరిగే చూడాలని తొర్రురు డివిజన్ డీప్యూటీ డీఎంహెచ్‌వో డా.సుధీర్ రెడ్డి సూచించారు. మంగళవారం ఆయన మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్ వో మాట్లాడుతూ ప్రతి బుధవారం,శనివారంలలో జరిగే పిల్లలకు ఇచ్చే వాక్సిన్ క్రమం తప్ప కుండా ఇచ్చి ప్రతిది ఆన్లైన్ అయ్యేల చూడాలన్నారు.టీబి జబ్బు ఉన్నవారిని గుర్తించి క్రమం తప్పకుండా మందులు వాడేలా చూడాలన్నారు. అసంక్రమిక వ్యాధులైన బిపి,షుగర్ ఉన్నవారికి మందులు అందజేయాలన్నారు. తెలంగాణ డైగ్నోస్టిక్‌కి క్రమం తప్పకుండా రక్త నమూనాలు పంపాలన్నారు.అదే విధంగా ప్రతి మంగళవారం,శుక్రవారం నాడు డ్రై డే పాటించాలన్నారు.ఈ కార్యక్రమం లోవైద్యాధి కారి డాక్టర్ గుగులోతు రవి నాయక్, డీప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వనకర్ రెడ్డి,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ విద్యాసాగర్,పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ మంగమ్మ,సూపర్ వైజర్ ఆచార్యులు,సుదర్శన్,లక్ష్మి, మాధవి,అనిత,నర్సింగ్ ఆఫీసర్స్ పద్మ, స్వర్ణ,హెల్త్ అసిస్టెంట్ వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల నిఘా నీడలో ప్రపంచ సుందరీమణుల పర్యటన

### వరంగల్ సిపి సన్‌ప్రీత్ సింగ్



హనుమకొండ జిల్లా ప్రతినిధి: మే 13, ప్రజాజ్యోతి : పోలీసుల భారీ భద్రతల నడుమ ప్రపంచ సుందరీమణుల రేపటి పర్యటన కొనసాగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. తెలంగాణ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మిస్ వర్ల్డ్ పోటీలకు సంబంధించి హెరిటేజ్ పర్యటనలో భాగంగా రేపు హన్మకొండ, వరంగల్ నగరాల్లో పర్యటిస్తున్న ప్రపంచ సుందరీమణుల భద్రత ఏర్పాట్లపై వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వేయిస్తంభాల దేవాలయం, ఖిలా వరంగల్, హరిత కాకతీయ ప్రాంతాల్లో సుందరీమణుల భద్రత కోసం తీసుకుంటున్న భద్రత చర్యలపై పోలీస్ కమిషనర్ సెక్టార్ వారిగా ఇంచార్జ్ పోలీస్ అధికారులను అడిగి తెలుసుకోవడంతో పాటు, సుందరీమణులు బస్సులో ప్రయాణించే రోడ్డు మార్గంలో ఎలాంటి సమస్యలు రాకుండా తీసుకుంటున్న భద్రత ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ అధికారులతో సమీక్షా జరిపారు. ముఖ్యంగా సుందరీమణుల పర్యటనను పర్యవేక్షించడం కోసం వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో ప్రస్తుతం వున్న సిసి కెమెరాలతో పాటు అదనంగా మరిన్ని సిసి కెమెరాలను ఏర్పాటు చేయాల్సిందిగా పోలీస్ కమిషనర్ అధికారులను ఆదేశించారు. ప్రపంచ సుందరీమణుల పర్యటన సందర్భంగా వారి భద్రత కోసం వరంగల్ పోలీస్ కమిషనరేట్ వేయి మందికి పైగా పోలీసులు ఇందుకు వినియోగించడం జరుగుతోందని. ఇందులో ముగ్గురు డిసిపిలు, ఒక అదనపు డిసిపిలు, 11 ఏసిపిలు, 32మంది ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్.ఐలు 81ఏఎస్ఐ/హెడ్‌కానిస్టేబుళ్ళు 155 కానిస్టేబుళ్ళు 325, మహిళా పోలీస్ సిబ్బంది 106, హోంగార్డ్స్ 210తో పాటు డిస్ట్రిక్ట్ గార్డ్స్, బాంబ్ డిస్పోజబుల్, డాగ్ స్క్వాడ్ విభాగాలకు చెందిన పోలీసులను వినియోగించడం జరుగుతోందని. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మన దేశంతో పాటు, తెలంగాణ కీర్తి ప్రతిష్టలు తీసుకవచ్చే రీతిలో అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాన్ని నిర్వహిస్తుండంతో ప్రతి పోలీస్ అధికారి అప్రమత్తంగా విధులు నిర్వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు.




# ముల్కనూర్ స్వకృషి డైరీ సందర్శించిన కలెక్టర్లు పరకాల శాసనసభ్యులు



భీమదేవరపల్లి, మే 13 ప్రజాజ్యోతి : తెలంగాణలో మహిళలచే దిగ్విజయంగా కొనసాగుతున్న మహిళా స్వకృషి డైరీని ఆదర్శంగా తీసుకొని ముల్కనూరు మహిళా స్వకృషి డైరీ తరహాలో పరకాల నియోజకవర్గంలో నూతనంగా డైరీ ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నట్లు పరకాల నియోజకవర్గ శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని ముల్కనూర్ డైరీలో పరకాల నియోజకవర్గంలో దామెరలో మహిళా డైరీ ఏర్పాటు చేసున్నట్టు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు. పరకాల ఎమ్మెల్యే మాట్లాడుతూ పరకాల డైరీ 6 మండలాలలో మహిళరైతులతో డైరీ ఏర్పాటు చేస్తునామని ఇందుకు గాను 53 కోఆపరేటివ్ సంఘాలను రిజిస్ట్రేషన్ చేయించి ముల్కనూర్ డైరీ ద్వారా శిక్షణ ఇస్తునట్టు, త్వరలో దామెర మండలంలో డైరీ ఏర్పాటు చేస్తునట్టు తెలిపారు. ఇట్టి డైరీ ద్వారా కల్తీ లేని స్వచ్ఛమైన పాలు సరఫరా చేయడం, మహిళలని వ్యాపారరంగంలో ముందుకు తీసుకెళ్లాడం, డైరీ ద్వారా ఉద్యోగం కల్పనా కూడా సాధ్యమితుందని తెలిపారు. 6 మండలా లో పాడిపశువుల సర్వే, పాల దిగుబడుల సర్వే అయినట్టు తెలిపారు. భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ సొసైటీలో పరకాల నియోజకవర్గంలోని మహిళా రైతులకు శిక్షణ కార్యక్రమానికి హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్స్ పి ప్రావిణ్య, డాక్టర్ సత్య శారద హాజరై ముల్కనూర్ డైరీ ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా డైరీ జనరల్ మేనేజర్ మారుపాటి భాస్కర్ రెడ్డి పవర్ ప్రజెంటేషన్ ద్వారా డైరీ నిర్వహణపై అధికారులకు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారులు, ముల్కనూర్ డైరీ అధ్యక్షురాలు బుర్ర ధనశ్రీ, జనరల్ మేనేజర్ మార్పాటి భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.



# పార్టీ కార్యకర్తల కష్టసుఖాలలో పాలుపంచుకుంటా

- ఝాన్సీ రెడ్డి మండలంలో సుడిగాలి పర్యటన
- మృతుల కుటుంబాలకు పరామర్శ
- పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి

రాయపర్తి మే 13 ప్రజా జ్యోతి : రాయపర్తి మండల పర్యటనలో భాగంగా మండలంలోని వివిధ గ్రామలలో పలు బాధిత కుటుంబాలను మంగళవారం పరామర్శించిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి. ఈ సందర్భంగా రాయపర్తి మండలం,ఏకే తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు మోదు మూల్యా గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా, మంగళవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం కొండూర్ గ్రామానికి చెందిన పోల యాదమ్మ గత కొద్ది రోజుల క్రితం ఆరోగ్యంతో మరణించగా వారి కుమారులైన పోలా యాదగిరి కుమారులను పరామర్శించిన అనంతరం కొత్తూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ యాదగిరి గత కొద్ది రోజుల క్రితం మరణించగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులు పరామర్శించిన అనంతరం, రాయపర్తి మండలం జేతూరం తండా గ్రామ పంచాయతీ పరిధిలోని రావుల తండాకు చెందిన నేతావత్ తార్ సింగ్, సోమవారం అకస్మాత్తుగా మరణించగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన అనంతరం,రాయపర్తి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు %ఇ% కాంగ్రెస్ పార్టీ కార్యాలయ సిబ్బంది కొమురయ్య నాన్న ఉప్పలయ్య మరణించగా వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం బురహాన్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బా లగాని సోమయ్య గత కొద్ది కాలంగా దీర్ఘకాలిక ఆనారోగ్యంతో సమస్యతో బాధపడుతు ఇంటివర్ద విశ్రాంతి తీసుకుంటుండగా,వారి ఇంటి వద్దకు వెళ్లి ఆరోగ్యం గురించి ఆరాతీసి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి. అనంతరం జయరాం తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇటీవలే ప్రమాదవశాత్తు ఆటో ప్రమాదంలో మరణించగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసినారు.పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఝాన్సీ రెడ్డి వెంట బ్లాక్ అధ్యక్షులు హమ్యా నాయక్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు నంగునూరు అశోక్, సోమేశ్వర దేవాలయం చైర్మన్ కృష్ణమాచారి, వర్ధన్నపేట ఏఎంసి వైస్ చైర్మ ను కృష్ణమాచారి, రాగన్న గూడెం మాజీ సర్పంచ్ రెంటాల గోవర్ధన్ రెడ్డి, రాయపర్తి మాజీ సర్పంచ్ ఉస్మాన్ దల ముఖ్య నాయకులు,గ్రామ పార్టీ అధ్యక్షులు,పార్టీ కార్యకర్తలు,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాజ్యోతి కథనానికి స్పందన






జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
13 May 2025 - Page 4

**రహదారిపై మురుగునీరు**


- దుర్వాసనతో అనారోగ్యాలు - పట్టించుకోని అధికారులు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు


వెంకటాపురం,మే12 (ప్రజాజ్యోతి) :ములుగు జిల్లా వెంకటాపురం మండలం బెస్తగూడెంలో మురుగునీటి సమస్య తీవ్రమవుతోంది.నిత్యం వందలాది మంది వ్యవసాయ పనులకు రాకపోకలు సాగించే ఈ మార్గంపై మురుగునీరు చేరి ఉండడంతో పాదచారులు,వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.నిత్యం వృధా నీరు ప్రవహిస్తుండడంతో దుర్వాసన వెదజల్లుతోంది.పగలు దుర్వాసన,రాత్రి దోమల బెడదతో ఇళ్లల్లో ఉండలేని పరిస్థితి నెలకొందని,మురుగు వాసన పీల్చడంవల్ల పిల్లలు,పెద్దలు అనారోగ్యాల బారిన పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామానికి శివారుగా ఉన్న ఈ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం,రహదారులు అధ్వానంగా ఉండడంతో ఇళ్లలోని నీరంతా లోతట్టుగా ఉన్న ఈ ప్రాంతానికి చేరుకుంటోంది.వర్షాకాలంతో పాటు ఎండాకాలంలో కూడా ఇక్కడ పరిస్థితి దయనీయంగా ఉంటుందని గ్రామస్తులు పేర్కొన్నారు.ఈ మార్గం వెంట విద్యుత్ స్తంభాలు కూడ ఏర్పాటు చేయలేదని,ఎక్కడో దూరంగా ఉన్న విద్యుత్ స్తంభాలనుండి కరెంటు మీటర్లకు కనెక్షన్లు ఇచ్చారని అక్కడి ప్రజలు తెలిపారు.గాలి దుమారం వచ్చినప్పుడల్లా విద్యుత్ వైర్లు ఎక్కడ ఇళ్లపై పడతాయోనని భయంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.అధికారులు,ప్రజాప్రతినిధులు స్పందించి మా కాలనీలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి,రహదారిపై మురుగునీరు చేరకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

వెంకటాపురం, మే13 (ప్రజాజ్యోతి) : ములుగు జిల్లా వెంకటాపురం మండలం బెస్తగూడెం గ్రామంలో రహదారిపై మురుగునీరు వార్త మంగళవారం ప్రజాజ్యోతి పత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన బెస్తగూడెం గ్రామపంచాయతీ కార్యదర్శి మహేందర్, సిబ్బంది, ఆ వీధిని సందర్శించి మురుగునీరు నిల్వ లేకుండా నీటిని తొలగించడం జరిగింది. పంచాయతీ కార్యదర్శి విద్యుత్ అధికారులకు ఫోన్ చేసి ఆ వీధిలో కరెంటు పోల్స్ ఏర్పాటు చేయాలని తెలియపరిచారు. అలాగే ఇళ్లల్లో నుంచి వచ్చే నీరు ఇక్కడ నిల్వ ఉండకుండా బయటకు వెళ్లిపోవడా నికి తూరాలు ఏర్పాటు చేసి ఈ మార్గనికి పర్మనెంట్ సిసి రోడ్డు ఏర్పాటు చేయాలని సంబంధిత పై అధికారులకు చరవాణి ద్వారా తెలపడం జరిగింది.రహదారిపై మురుగునీటి సమస్యను పత్రికలో ప్రచురించి,సమస్యను పరిష్కరించేటట్టు చేసిన ప్రజా జ్యోతి పత్రికా ప్రతినిధికి గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## మరిపెడ ఉన్నత పాఠశాలలో చోరీ

### విద్యుత్ ఉపకరణాలు,తరగతి గదుల తలుపులు ధ్వంసం





మరిపెడ, మే 13 (ప్రజాజ్యోతి) : గుర్తు తెలియని వ్యక్తులు ప్రభుత్వ పాఠశాలలో చోరీకి పాల్పడిన ఘటన మహబూబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం రాత్రి జరిగింది. పాఠశాల ఉపాధ్యాయులు నందిగామ జనార్ధనాచారి, మెరుగు సందీప్ లు తెలిపిన వివరాల ప్రకారం.. పాఠశాలలో సమ్మర్ క్యాంప్ కొనసాగుతున్న క్రమంలో మంగళవారం ఉదయం పాఠశాలకు వచ్చి చూడగా పాఠశాల వెనుక నుండి కిటికీ ఊచలు వంచి ఉన్నాయి.తరగతి గదిలోకి వెళ్లి చూడగా గుర్తు తెలియని దుండగులు ఫ్యాన్లను ఎత్తుకెళ్లడంతో పాటు విద్యుత్ ఉపకరణాలను ధ్వంసం చేశారు. అదేవిధంగా రెండు తరగతి గదుల తలుపులు ధ్వంసం చేసి గదిలోని డ్యూయల్ బేంచీలను నిలబెట్టి మిగిలిన ఫ్లాన్లును ఎత్తుకెళ్లడానికి విఫల యత్నం చేశారు.ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. కాగా గతంలో ఇదేవిధంగా గుర్తుతెలియని వ్యక్తులు పాఠశాలలో చోరీకి పాల్పడినట్లు తెలిపారు. పాఠశాల గ్రామానికి దూరంగా,వెనుక వైపు ఖాళీప్రదేశం ఉండటం,జనావాసాలు లేకపోవడం వలన ఇవిధంగా చోరీలు జరుగుతుందని ఫిర్యాదులో వారు పేర్కొన్నారు.

## 'ఎలుగు' ఎంతో మంది విద్యార్థులకు 'వెలుగు'



వరంగల్ సిటీ, మే 13 (ప్రజా జ్యోతి) : రంగశాయిపేట టీచర్స్ వెల్ఫేర్ సొసైటీ(ఆర్.టి.డబ్ల్యూ.ఎస్) ఉపాధ్యాయ సంఘం శాశ్వత సభ్యులు ఎలుగు రవికుమార్ అసిస్టెంట్ బీసీ డెవలప్మెంట్ ఆఫీసర్ గా పదోన్నతి పొందిన సందర్భంగా సంఘ కార్యవర్గ సభ్యులు రవి కుమార్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు దామెరకొండ సదానందం మాట్లాడుతూ రవి కుమార్ మన రంగశాయిపేట గ్రామంలో ప్రైవేటు పాఠశాల స్థాపించి ఎంతో మంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దారు. ఆ తరువాత ప్రభుత్వ ఉపాధ్యాయునిగా దాదాపు పదిహేడు సంవత్సరాలు సేవలందిస్తూ బీ సీ వెల్ఫేర్ ఆఫీసర్ గా ఎంతో మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగు నింపారు. నేడు అసిస్టెంట్ బీసీ డెవలప్మెంట్ ఆఫీసర్ గా గెజిటెడ్ హోదా పొందిన సందర్భంగా వారికి హార్దిక శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి సర్వీసును ఇలాగే కొనసాగించాలని కోరారు. మా ఉపాధ్యాయ సంక్షేమ పరపతి సంఘ ఉపాధ్యక్షులు గుండు కామేశ్వర్ రావు సభ్యులు మాచవరం మధుకర్ పదవీ విరమణ పొందిన సందర్భంగా కూడా వారిని ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సంఘ ప్రధాన కార్యదర్శి జెడల శ్రీనివాస రావు మాట్లాడుతూ రంగశాయిపేట ప్రాంతం ఉపాధ్యాయులకు నిలయంగా మారింది. ఇక్కడినుండి ఎంతో మంది ఉపాధ్యాయులు వివిధ ప్రాంతాల్లో పనిచేస్తూ విద్యార్థులకు సేవలందిస్తున్నారనీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యవర్గ సభ్యులు మునికుంట్ల పెద్దరాములు, జక్కం దామోదర్, గాదె సుధాకర్ రావు, మునికుంట్ల చిన్న రాములు, చిగిరి కుమారస్వామి, బాబురావు, వల్లాజీ నరసింహస్వామి, ఎండి జలీల్, ఆరెల్లి శ్రీనివాస్, కడారి మహేశ్వర్, బండ గౌరిశంకర్, మానుపాటి వెంకటేశ్వర్లు, దాసరి యాదగిరి, కుండే కిరణ్, సింగరపు భిక్షపతి మొదలగు కార్యవర్గ సభ్యులు పాల్గొని శుభాకాంక్షలు అందజేశారు.

# మహిళా డెయిరీతో మహిళల ఆర్థికాభివృద్ధి - పరకాల ఎమ్మెల్యే రేవూరి



హనుమకొండ జిల్లా ప్రతినిధి: మే 13, ప్రజా జ్యోతి : పరకాల నియోజకవర్గంలోని దామెరలో మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధించేందుకు మహిళా డెయిరీని ఏర్పాటు చేస్తున్నట్లు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.మంగళవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ మహిళా సొసైటీలో పరకాల నియోజకవర్గం లోని మహిళా రైతులకు శిక్షణ కార్యక్రమానికి హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు పి. ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ముల్కనూర్ సొసైటీ ద్వారా పాడి రంగంలో మహిళలు ఏ విధంగా పురోభివృద్ధి సాధిస్తున్నారనే వివరాలను నిర్వాహకులను ఎమ్మెల్యే, కలెక్టర్లు అడిగి తెలుసుకున్నారు. మహిళా రైతులకు అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలను గురించి సొసైటీ నిర్వాహకులు ఎమ్మెల్యే, కలెక్టర్లకు వివరించారు. అనంతరం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మహిళా డెయిరీ గురించి తెలుపుతూ 6 మండలాలలోని మహిళా రైతులతో డెయిరీని ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఇందుకు గాను 53 కోఆపరేటివ్ సంఘాలను రిజిస్ట్రేషన్ చేయించినట్లు పేర్కొన్నారు. ఏర్పాటు చేయనున్న డెయిరీని నిర్వహించే విధంగా పాల డెయిరీని గత కొన్నేళ్లుగా స్ఫూర్తిదాయకంగా, విజయవంతంగా నిర్వహిస్తున్న ముల్కనూరు డెయిరీ ద్వారా శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. త్వరలో దామెర మండలం లో డెయిరీ ఏర్పాటు చేస్తునట్టు తెలిపారు. మహిళా రైతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న పాల డెయిరీ ద్వారా కల్తీ లేని స్వచ్ఛమైన పాలు సరఫరా చేయడం, మహిళలని వ్యాపారరంగం లో ముందుకు తీసుకెళ్ళాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నట్లు చెప్పారు. డెయిరీ ఏర్పాటు ద్వారా మహిళల ఉపాధి కల్పనకు సాధ్యమవుతుందని తెలిపారు. 6 మండలాలలో పాడి పశువుల సర్వే, పాల దిగుబడుల సర్వే పూర్తయి నట్టు తెలిపారు. ఈ సందర్భంగా హనుమకొండ వరంగల్ జిల్లాల గ్రామీణ అభివృద్ధి అధికారులు మేన శ్రీను, కౌసల్య దేవి, ఇతర అధికారులు, మహిళా రైతులు పాల్గొన్నారు.



## తండా పంచాయతీలకు రెవెన్యూగ్రామపంచాయతీ హెూదా కల్పించాలి

–ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి డిమాండ్

మిర్యాలగూడ, మే 13,( ప్రజాజ్యోతి ): తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేసిన తండా గ్రామ పంచాయతీ లకు రెవిన్యూ గ్రామపంచా యతీలుగా హెూదా కల్పించాలన్నారు ఎమ్మెల్సీ ఎం.సీ. కోటిరెడ్డి. మంగళ వారం మిర్యాలగూడ లోని స్థానిక తన కార్యాలయం లో టి ఆర్ జి ఎస్ రాష్ట్ర శిక్షణ తరగతుల కరపత్రా లను



ఆ సంఘం నాయకు లతో కలిసి ఆవిష్కరించా రు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూవిద్యాహక్కు చట్టం ప్రకారం కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలో పేద దళిత గిరిజన పిల్లలకు 25 శాతం సీట్లను ఉచితంగా అమలు చేసేటట్లు ప్రభుత్వం చర్యలు తీసుకో వాలన్నారు. గిరిజనులకు రిజర్వేషన్ ఉన్నప్పటికీ విద్య ఉద్యోగ వ్యాపార రంగాలలో ఇప్పటికీ గిరిజనులు వెనుకబడే ఉన్నారని, సబ్ ప్లాన్ నిధులను వారికే ఖర్చు చేసి అభివృద్ధికి బాట చూపాలని అన్నారు. హాలియా పట్టణంలో నిర్వహించే టి ఆర్ జి ఎస్ రాష్ట్ర శిక్షణ తరగతులు జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టి ఆర్ జి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్ర శంకర్ నాయక్,రాష్ట్ర సహాయ కార్యదర్శి రమావత్ నరేష్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు నేనావత్ అశోక్ నాయక్, నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రమావత్ రమేష్ నాయక్, నియోజకవర్గ కోశాధికారి ప్రదీప్ నాయక్, నియోజవర్గ సోషల్ మీడియా మనీ నాయక్, అనుముల మండల అధ్యక్షుడు దేవేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సీబీఎస్ఈ పదవ తరగతి ఫలితాలలో జీనియస్ విద్యార్థుల ప్రభంజనం

భువనగిరి, మే 13(ప్రజాజ్యోతి):



మంగళవారం సీబీఎస్ఈ బోర్డు,ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో భువనగిరి పట్టణంలోని జీనియస్ హై స్కూల్ చెందిన విద్యార్థులు ప్రతి సంవత్సరం లాగే,ఈ సంవత్సరం కూడా అత్యుత్తమ,ఫలితాలు సాధించి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచి తమ సత్తా చాటారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ బి,సూర్యనారాయణ రెడ్డి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ,పాఠశాల స్థాపించిన నాటి నుండి నేటి వరకు అన్ని వసతులతో పాటు నాణ్యమైన విద్యను విద్యార్థులకు,అందిస్తూ నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధిస్తూ జిల్లాలో ప్రథమ స్థానంలో నిలచి రాష్ట్ర స్థాయిలో కూడా రాణిస్తు న్నామని అన్నారు.69 మంది విద్యార్థులు,పరీక్షకు హాజరు కాగా నూటికి నూరు శాతం ఉత్తీర్ణత,సాధించిన జిల్లాలో ఏకైక విద్యాసంస్థ జీనియస్ పాఠశాల అని అన్నారు.ఈ సందర్భంగా,ఇట్టి ఫలితాలకు సహకరించిన తల్లిదండ్రులకు ఉపాధ్యాయ బృందానికి ఆయన కృతజ్ఞతలుతెలిపారు నిరంతరం, విద్యారంగంలో వస్తున్న, మార్పులకు అనుగు ణంగా విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దడమే మా యొక్క లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ పడాల శ్రీనివాస్ డైరెక్టర్స్ తోట శ్రీధర్,కంఠం,నాగేందర్ ప్రిన్సిపల్ బి,స్వర్ణలత ఏవో జి,రవి పీటి కే,శ్రీకాంత్, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## మహేందర్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

**ప్రేమ పేరుతో పెళ్లి చేసుకొని, కులం పేరుతో మోసగిస్తున్నారు**

**బర్రె సుదర్శన్, కొడారి వెంకటేష్ డిమాండ్**

యాదాద్రి, మే 13(ప్రజాజ్యోతి):



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన ఎనమల్ల ఇందిరా ప్రియదర్శిని ని,మల్లాపురం గ్రామానికి చెందిన జీడిమడ్ల మహేందర్ రెడ్డి రెండు సం వత్సరాల క్రితం ప్రేమించి, పెళ్లి చేసుకొని, కొంతకాలం కాపురం చేసి,ప్రస్తుతం కులం పేరుతో దూషిస్తూ,నీవు తక్కువ కులం దానివి, నీవు నాకు వద్దు అని ఇంటినుంచి వెళ్ళ గొట్టిన మహేందర్ రెడ్డి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి,బాధితురాలికి న్యాయం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సీ/ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బర్రె సుదర్శన్,సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ లు డిమాండ్ చేశారు. మంగళవారం వారు మీడియాతో మాట్లాడుతూ జీడిమడ్ల మహేందర్ రెడ్డి మైనర్ కాదని,అతనికి అన్ని విషయాలు తెలిసిఉండి, ఇందిరా ప్రియదర్శిని ని పెళ్ళి చేసుకున్నాడని వారన్నారు. దాదాపు రెండు సంవత్సరాలు కాపురం చేసిన తర్వాత, ఇప్పుడు ,మహేందర్ రెడ్డి కి కులం గుర్తుకు వచ్చిందా అని వారు ప్రశ్నించారు. అగ్ర కుల అహంకారం తో అమ్మాయి జీవితం తో ఆటలాడాలని చూస్తున్న మహేందర్ రెడ్డి ని వెంటనే అరెస్టు చేసి, చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఇందిరా ప్రియదర్శిని కి ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని వారు కోరారు.

## బూరుగు లక్ష్మమ్మకు నివాళులార్పించిన పలువురు నాయకులు

రామన్నపేట, మే ( ప్రజా జ్యోతి):

నవతెలంగాణ రామన్నపేట రిపోర్టర్ బూరుగు వెంకటేశం తల్లి బూరుగు లక్ష్మమ్మ దశదినకర్మ సందర్బంగా పలువురు నాయకులు హాజరయి లక్ష్మమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి, ఐలు సంఘం కార్యదర్శి మామిడి వెంకట్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, కాంగ్రెస్ నాయకులు జెల్ల వెంకటేషం, లవణం ఉపేందర్.హూహూసిపిఎం పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్,హొసంగిశెట్టి బాలరాజ, రాపోలు ప్రభాకర్, కుందూరు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ సమస్యల పరిష్కారానికి మునుగోడును పైలెట్ ప్రాజెక్టుగా తీసుకోవాలి

- **నాణ్యమైన విద్యుత్ ను సరఫరా చేయాలి**
- **విద్యుత్ పనుల పరిష్కారానికి 34 కోట్లు కేటాయించాలి**
- **అవినీతికి పాల్పడుతున్న విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకోవాలి**
- **మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి**
- **టీజీ ఎస్పీడీసీఎల్ సిఎండి ముషరాఫ్ తో ఎమ్మెల్యే సమీక్ష**

సంస్థాన్ నారాయణపురం, మే 13, (ప్రజాజ్యోతి) : వెనకబడిన మునుగోడు నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కోరారు. విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం మునుగోడు నియోజకవర్గాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టాలన్నారు.

మంగళవారం హైదరాబాదులోని టీజీ ఎస్పీడీసీఎల్ రాష్ట్ర కార్యాలయంలో సిఎండి ముషరాఫ్ తో మునుగోడు నియోజకవర్గ విద్యుత్ సమస్యలపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో విద్యుత్ అధికారులతో పాటు, పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. మునుగోడు నియోజకవర్గం అభివృద్ధిలో చాలా వెనుకబడిపోయిందని విద్యుత్ సమస్య కూడా ఇందుకు కారణమన్నారు. విద్యుత్ సమస్యలు ప్రతిరోజు రైతులను, ప్రజలను వేధిస్తున్నాయని తెలిపారు. ప్రజలు విద్యుత్ సమస్యను



పరిష్కరించాలని అధికారులను కోరితే కొందరు విద్యుత్ అధికారులు అవినీతికి పాల్పడుతూ ప్రజలను వేధిస్తున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎండీకి సూచించారు. వారి వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని, ప్రజలకు ఇబ్బందులు వస్తున్నాయని వివరించారు. రానున్న నాలుగైదు సంవత్సరాల వరకు మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా విద్యుత్ సమస్యలు రాకుండా ఉండడానికి 34 కోట్ల రూపాయల విలువైన పనులను మంజూరు చేసి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా లో వోల్టేజీ సమస్య, అదనపు ట్రాన్స్ఫార్మర్లు, అదనపు సబ్ స్టేషన్ ల నిర్మాణం, లూజు లైన్ల సమస్యలు, గృహ, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల పైన ప్రమాదకరంగా ఉన్న వైర్ల తొలగింపు వంటి సమస్యలు నిత్యం ప్రజలను వేధిస్తున్నాయన్నారు. వీటి కోసం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న విద్యుత్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించానని అందుకు 34 కోట్ల రూపాయల పనులు చేపట్టాలని అధికారులు కోరినట్లు తెలిపారు. మునుగోడు నియోజకవర్గం పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకొని విద్యుత్ శాఖలో ఉన్న అన్ని సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం వినతిపత్రం అందజేశారు.

అనంతరం సీఎండీ ముషారఫ్ మాట్లాడుతూ జూన్ మాసం వరకు మొత్తం విద్యుత్ సమస్యలను పరిష్కరించే కార్యక్రమాలను చేపడతామన్నారు. ముఖ్యంగా వ్యవసాయ పొలాల మధ్య ఉన్న ట్రాన్స్ఫార్మర్లను మారుస్తామని, ట్రాన్స్ఫార్మర్ల ఎత్తు పెంచుతామని ప్రమాదాలు జరగకుండా చూస్తామన్నారు. డిపిఆర్ కు అవసరమైన ఏ బి స్విచ్ లు మొత్తం రిపేర్లు చేయాలని అక్కడే ఉన్న విద్యుత్ అధికారులను ఆదేశించారు. మునుగోడు పై ప్రత్యేక దృష్టిసారించి ఎప్పటికప్పుడు విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## జూన్ మొదటి వారంలోగా మొక్కలు సిద్ధం చేయాలి

**ఉపాధి కూలీలకు దినసరి కూలీ రూ.307వచ్చే విధంగా పనులు చేయించాలి**

**ధాన్యం కొనుగోళ్లు పూర్తిచేసి మిల్లులకు తరలించాలి**

**జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి**

నాంపల్లి,మే,13(ప్రజాజ్యోతి): జూన్ మొదటి వారం వరకు నర్సరీలో మొక్కలు సిద్ధం చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వై.శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నాంపల్లి మండలం దామెరలో నర్సరీని సందర్శించి, పరిశీలించారు. 70శాతం మొక్కలు బ్రతికున్నాయని మిగిలిన 30శాతం మునగ, బొప్పాయి గింజలు పెట్టి జూన్ మొదటి వారం వరకు 100శాతం మొక్కలు పెంపు చేసి వన మహోత్సవంలో నాటుటకు సిద్ధం చేయాలన్నారు.అలాగే గ్రామ పంచాయతీ కార్యదర్శిలు, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ప్రతి కూలీకి రూ. 307 దినసరి వేతనం వచ్చే విధంగా ఉపాధి హామీ పని చేయించాలన్నారు. పని ప్రదేశంలో నీళ్లు, నీడ సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం మండలంలోని పెద్దాపురంలో మండల సమైక్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఇంతవరకు ధాన్యం కొనుగోలు సేకరణ ఎన్ని క్వింటాలు పూర్తయిందని,నిల్వ ఎంత ఉందని వివరాలు అడిగి తెలుసుకున్నారు. లారీల, హమాలీ సమస్యలు తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రం నిర్వాహకులు తెలిపిన వివరాలు ఇప్పటివరకు నలభై క్వింటాలు కొనుగోలు చేశామని, రెండు క్వింటాళ్ల సీట్లు తీసుకున్నారని, ఇరవై నాలుగు ట్రక్కుల బిల్లులు సమర్పించినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రంలో 338 మంది రైతులు వివరాలు



నమోదైనట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏపిడి యామిని, ఎంపీడీవో పీవిఎస్ ఆర్ కే శర్మ, ఏపీవో గుంటుక వెంకటేశం, ఏపీఎం వినోద్ కుమార్, మండల సమైక్య అధ్యక్షురాలు ఇందిరా, ఈసీ లింగయ్య, టెక్నికల్ అసిస్టెంట్స్, పంచాయతీ కార్యదర్శులు, కమిటీ కో ఆర్డినేటర్స్, అసిస్టెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## మజీదుకు సాయం చేస్తామని మోసం

- **పుర్లకుంటకు చెందిన వ్యక్తికి సైబర్ నేరగాళ్ల టోకరా**
- **విడతల వారీగా 50 వేలు కాజేత**
- **లబోదిబో మంటు పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు**

**సంస్థాన్ నారాయణపురం, మే 13, (ప్రజాజ్యోతి) :**



మోసాలు చేయడంలో ఆరి తేరి పోయిన సైబర్ నేరగాళ్లు అనేక రకాలుగా డబ్బులు కాజేస్తూ ప్రజలను మోసం చేస్తున్న సంఘటనలు నిత్యం వెలుగు చూస్తూనే ఉన్నాయి. అలాంటి సైబర్ నేరగాళ్ల మోసమే ఒకటి సంస్థాన్ నారాయణపురం మండలంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మసీదుకు ఆర్థిక సహాయం చేస్తామని చెప్పి ఏకంగా మజీద్ ఇమామ్ సాహిల్ కు సైబర్ నేరగాళ్లు 50 వేల రూపాయలను టోకరా వేసిన సంఘటన సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామపంచాయతీ పుర్లకుంట గ్రామంలో జరిగింది. గత మూడు రోజుల క్రితం జరిగిన ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మసీదులకు సహాయం చేస్తారని చెప్పి మరో ఇమామ్ కొద్ది రోజుల క్రితం పుర్లకుంట గ్రామంలో ఇమామ్ గా పని చేస్తున్న సాహిల్ కు ఒక సెల్ నెంబర్ ను ఇచ్చాడు. ఈ ఫోన్ నెంబర్ కు ఫోన్ చేసి మీకు మీ మసీదుకు కావలసిన సహాయం అడగండి అని చెప్పి ( 8125345298) నెంబర్ ఇచ్చాడు. ఆ నెంబర్ కు పుర్లకుంట ఇమామ్ సాహిల్ ఫోన్ చేసి మసీదుకు సహాయం అడిగాడు. ఎంత అవసరం పడుతుందని అవతలి వ్యక్తి కోరగా 40 వేల రూపాయలు సరిపోతాయని సమాధానం ఇచ్చాడు. దీనితో సైబర్ నేరగాడైన అవతలి వ్యక్తి ముందు నీకు డబ్బులు పంపాలంటే నీవు కొన్ని డబ్బులు నా నెంబర్ కు పంపాలని కోరినాడు. దీనికి స్పందించిన ఇమామ్ 14 వేల రూపాయలను అతని నెంబర్ కి ఫోన్ పే ద్వారా చెల్లించాడు. మీరు పంపిన డబ్బులు నాకు రాలేదని మరోసారి పంపమని సైబర్ నేరగాడు కోరాడు. డబ్బులు సైబర్ నేరగాడికి పోవడం లేదని అపోహలో ఇమామ్ మరో రెండు, మూడు సార్లు డబ్బులు పంపించాడు. మొత్తం 50 వేల రూపాయలు ఇలా నాలుగు విడతలుగా పంపాడు. అనంతరం మీకు డబ్బులు పంపాను చూడమని కోరి ఫోన్ చేయగా ఫోన్ స్విచాఫ్ వచ్చింది. సైబర్ నేరగాడు ఫోను ఎత్తడం మానేసి స్విచ్ ఆఫ్ చేసి మజీద్ ఇమామ్ కు టోకరా ఇచ్చాడు. సైబర్ నేరగాడు ఫోన్ ఎత్తకపోవడంతో బెంబేలెత్తిపోయి మోసపోయానని తెలుసుకున్న ఇమాం సాహిల్ తనకు ఫోన్ నెంబర్ ఇచ్చిన వ్యక్తితో సంప్రదింపులు చేశాడు. తాను సహాయం పొందామని చెప్పానే తప్ప నిన్ను డబ్బులు అతనికి చెల్లించమని చెప్పలేదు కదా అని ఫోన్ నెంబర్ ఇచ్చిన వ్యక్తి ఎదురు ప్రశ్నించడంతో ఇమామ్ కంగుతిన్నాడు. తనను మోసం చేశారని మదనపడుతూ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## ప్రతి విద్యార్థి ఉన్నత స్థానం పొందేలా బోధన చేయాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

చివ్వెంల మే 13(ప్రజా జ్యోతి): చివ్వెంల మండలం ఉండ్రుగొండ గ్రామ సమీపంలోని గల శ్రీ



స్వామి నారాయణ్ గురుకుల ఇంటర్నేషనల్ పాఠశాల నందు క్వాలిటీ ఎడ్యుకేషన్ పై ఉపాధ్యాయులకు జరుగుతున్న ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ ముఖ్య అతిథిగా పాల్గొని శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు నిబద్ధతతో పనిచేసి ప్రతి పేద విద్యార్థి ఉన్నత స్థానం చేరుకునేలా చూడాలని,సమాజంలోని అసమానతలు తొలగాలంటే విద్య ముఖ్య పాత్ర పోషిస్తుందని,అట్టి విద్యను అందించే ఉపాధ్యాయులపై గురుతరమైన బాధ్యత ఉందని కలెక్టర్ తెలియజేశారు.వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రత్యేక బోధనపై ఉపాధ్యాయులకు మార్గ నిర్దేశం చేశారు.విద్యా సంవత్సరానికి గాను ప్రత్యేక ప్రణాళికలు రచించి ఆగస్టు 15లోగా ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం,గణితంలో చతుర్విధ ప్రక్రియలు వచ్చేలా చూడాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమానికి మండల రిసోర్స్ పర్సన్స్,ఆంగ్లము,గణితము,సాంఘిక శాస్త్రానికి సంబంధించిన పాఠశాలల సహాఉపాధ్యాయులు,కోదాడ,తుంగతుర్తి



నియోజకవర్గ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్,కోఆర్డినేటర్లు జనార్దన్,పూలమ్మ, స్వామి నారాయణ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్,ఆర్ పి.రాంబాబు,అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మే 20న కార్మిక సంఘాల దేశవ్యాప్త సమ్మె విజయవంతం చేయాలి

**సిఐటియు జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి పిలుపు**

సంస్థాన్ నారాయణపురం, మే 13, (ప్రజాజ్యోతి) : మే 20వ తేదీన దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు చేపట్టిన సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు యాదాద్రి భువనగిరి జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి పిలుపునిచ్చారు. సంస్థాన్ నారాయణపురం మండలం ఎంపీడీవోకు మంగళవారం గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె నోటీసును అందజేశారు. అనంతరం దోనూర్ నర్సిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ నాలుగు నల్ల చట్టాలను తీసుకువచ్చింది అన్నారు. ఈ చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలని నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. ఎన్నో ఏండ్లుగా కార్మిక సంఘాలు సాధించుకున్న 29 కార్మిక హక్కుల చట్టాలను బిజెపి ప్రభుత్వం ఎత్తివేసిందని ఆరోపించారు. తక్షణం నాలుగు నెలల చట్టాలను ఉపసంహరించుకొని మళ్లీ కార్మిక హక్కులను కాపాడే చట్టాలను తిరిగి అందించాలని డిమాండ్ చేశారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికీ కనీస వేతనం 26 వేల రూపాయలు అందించాలని కోరారు. వివిధ రంగాలలో పనిచేస్తున్న ఉద్యోగ, కార్మికులందరికీ పర్మనెంట్ చేయాలన్నారు. ప్రతి కార్మికునికి పిఎఫ్, మెడికల్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలు కల్పించాలన్నారు. అసంఘటిత రంగ కార్మికులకు కనీస పెన్షన్ తొమ్మిది వేల రూపాయలు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. 20 డిమాండ్లతో దేశవ్యాప్త సమ్మెను చేపట్టినట్లు నర్సిరెడ్డి వివరించారు. ఈ సమ్మెకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సమ్మెను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు ముత్యాల చంద్రకాంత్, వద్దు, వీరస్వామి, జంగమ్మ, సుశీల, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.



## దాన్యం కొనుగోలు త్వరగా పూర్తి చేయాలి

**మిల్లర్లు వెంటనే ధాన్యం దిగుమతి చేసుకోవాలి**

**జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 13(ప్రజాజ్యోతి): ధాన్యం కొనుగోలు త్వరగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు నిర్వాహకులకి సూచించారు.మంగళవారం సూర్యాపేట మండలంలోని బాలెంల 2 ఐ కే పి



కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు సందర్శించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బాలెంల 2 కొనుగోలు కేంద్రం నుండి ఇప్పటివరకు 12626.40 క్వింటాల ధాన్యం తరలించడం జరిగిందని తెలిపారు.రైతులు తాలు లేకుండా శుభ్రమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకి తీసుకోనిరావాలని తేమ శాతం 17 రాగానే సీరియల్ ప్రకారం కాంట వేసి మిల్లులకు తరలించాలని నిర్వాహకులనకు సూచించారు.ఆకస్మిక వర్షాలు పడుతున్నందున వడ్లు తడవకుండా టార్పాలిన్ పట్టాలు అందుబాటులో ఉంచుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు.తదుపరి బాలెంలలోని వజ్ర రైస్ ఇండస్ట్రీస్ ని అదనపు కలెక్టర్ పి రాంబాబు సందర్శించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దాన్యం పెండింగ్ పెట్టకుండా వెంటనే దిగుమతి చేసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సెంటర్ ఇంచార్జి పుష్ప లత,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బుద్ధ పూర్ణిమ వేడుకలు

ఆర్మూర్ మే 13(ప్రజాజ్యోతి) నవయాన బుద్ధిస్ట్ సొసైటీ, బుద్ధిస్ట్ ఇంటర్నేషనల్ నెట్వర్క్ఆధ్వర్యంలో బుద్ధ పూర్ణిమ, బుద్ధ జయంతి వేడుకలు జగిత్యాల జిల్లా మేట్పల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారత్ ముక్తి మోర్చా జాతీయ అధ్యక్షులు మాన్యవార్ వామన్ మేశ్రం, తెలంగాణ సాంస్కృతిక శాఖ చైర్మన్ మాన్యశ్రీ గద్దర్ కూతురు వెన్నెల, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ఇత్వర్పేట్ లింగన్న, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆర్మూర్ నియోజక వర్గ ఇన్చార్జి కొంతం మురళీధర్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆర్మూర్ మండల అధ్యక్షుడు పింజ సుదర్శన్, కార్యదర్శి కొంతం పూర్ణచందర్ లు పాల్గొన్నారు.



## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి



కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ మే 13: కామారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ముందు ఏఐటీయూసీ అనుబంధ సంఘం మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను మే 20వ తేదీన విజయవంతం చేయాలని అలాగే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని పోస్టర్లు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ ఏ ఐ టి యు సి జిల్లా గౌరవ అధ్యక్షులు ఎల్ దశరథ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి బాలరాజ్ మాట్లాడుతూ. నాలుగు లేబర్ కోడులను రద్దుచేసి 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని అదేవిధంగా ఈ 20 తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని అన్ని కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనము 60 జీవో ప్రకారం కనీస వేతనాలు ఇవ్వాలని అలాగే 18 జీవో ప్రకారం వేతనాలు ఇవ్వాలని అనేకసార్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేసిన కార్మిక చట్టాలను పట్టించుకోకుండా కాంట్రాక్ట్ విధానాన్ని కొనసాగిస్తున్నారని కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేయాలని కార్మికులకే పని ఇవ్వాలని కార్మికుల శ్రమదోపిడికి గురవుతున్నారని కార్మికుల యొక్క రోజువారి కొన్ని కారణాలవల్ల రానివారి డబ్బులు రాష్ట్రవ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా కాంట్రాక్టర్లకు డబ్బులు కోట్ల రూపాయలు కాంట్రాక్టర్లు మిగిలిపోతున్నాయని ప్రభుత్వమే అవుట్ సోర్సింగ్ కార్మికుల గా లేదా థర్డ్ సెక్షన్ కార్మికులుగా కాంట్రాక్ట్ కార్మికులుగా గుర్తించి ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకుంటే కోట్లాది రూపాయలు కార్మికుల డబ్బులు మిగులుతాయని ప్రభుత్వానికి వారన్నారు అదేవిధంగా కార్మికులకు కనీస వేతనాలు సుప్రీంకోర్టు జీవో ప్రకారం 26వేల రూపాయలు ఇవ్వాలని లేదా 65వ ప్రకారం 21000 ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాట తప్పి కేవలం 15 వేల 600 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని ఎలాంటి జీవో లేకుండా 11000 కార్మికులకు 3000 రూపాయలు పిఎఫ్ ఈఎస్ఐ పేరుతో అదనంగా వెయ్యి రూపాయలు కాంట్రాక్టర్ కండ్ల కనపడ్డట్టుగా కార్మికుల శ్రమను దోచుకుంటున్నాడని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వము కార్మికులకు పని ఇచ్చి కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేయాలని కార్మికుల కనీస ఎనిమిది గంటలు మాత్రమే పనిచేయించాలని పని భారాన్ని తగ్గించాలని కార్మికులకు కనీస జాతీయ సెలవులు ఇవ్వాలని వారన్నారు ఈ కార్యక్రమంలో మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు మరియు ఏఐటీయూసీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎల్ దశరథ్ ఏఐటీయూసీ కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పి బాలరాజ్ కామారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి జిల్లా అధ్యక్షులు ఎం శ్రీనివాస్ జిల్లా కోశాధికారి ఎండి రఫీ కామారెడ్డి ప్రభుత్వ పట్టణ అధ్యక్షులు సందీప్ ఆసుపత్రి కార్మికులు ఖై రత్ అలీ భాస్కర్ రజిత లక్ష్మి జమున నాగమణి వాసవి ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల పనులు ప్రారంభం



కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ మే 13: కామారెడ్డి అడ్లూర్ గ్రామంలో మంగళవారం నూతనంగా ఇందిరమ్మ ఇళ్లకి జిల్లా పిడి మున్సిపల్ కమిషనర్ ఇందిరమ్మ ఇళ్ల ఏఈ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోయడం జరిగింది ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే ప్రతి ఒక్క లబ్ధిదారులు ఎలాంటి దిగులు చెందాల్సిన అవసరం లేదని అన్నారు బేస్మెంట్ లెవెల్ కాగానే లక్ష రూపాయలు స్లాబ్ లెవెల్ గోడలు రాగానే మరో లక్ష రూపాయలు, స్లాబ్ వేసిన తర్వాత రెండు లక్షలు అలాగే ప్లాస్టింగ్, పెయింటింగ్ వాషింగ్ రూమ్స్ కాగానే మరో లక్ష రూపాయలు చెల్లించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు 27 మంజూరయ్యాయి. ఈ కార్యక్రమాన్ని లబ్ధిదారులు, అధికారులు, ప్రజలు అందరూ కలిసి పండగ వాతావరణంలా భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల కన్వీనర్ రాజేందర్ మాజీ కౌన్సిలర్ గడ్డం మీద రాణి మహేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జే. సంతోష్, యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమటిపల్లి రాజు జగ్గయ్య ఈశ్వర్ ముదాం నర్సింలు కుంభాల గంగరాజు ఇందిరమ్మ ఇళ్ల కన్వీనర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## వరి ధాన్యం తూకంలో వ్యత్యాసం రాకూడదు

– అదనపు కలెక్టర్ (రెవిన్యూ)





కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 13. మంగళవారం లింగంపేట్ మండలం కోమటిపల్లి, పోతాయిపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ప్రస్తుతం వాతావరణ శాఖ సమాచారం మేరకు అకాల వర్షాలు కురిసే ఆస్కారం ఉందని, రైతులు ధాన్యం కుప్పలపై టార్పాలిన్ కప్పి వేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల ఇంచార్జీలు టార్ఫాలిన్ లను అందుబాటులో ఉంచుకోవాలని, రైతులను అప్రమత్తం చేయాలని సూచించారు. ధాన్యం తూకాల్లో వ్యత్యాసం రాకుండా చూడాలని హమాలీలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయా కేంద్రాల ఇంచార్జ్జిలు, రైతులు పాల్గొన్నారు.

## అక్షయ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో ఉచిత స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమం





కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ మే 13: కామారెడ్డి అక్షయ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో మహిళలకు రెండు నెలల పాటు టైలరింగ్ బ్యూటీ పార్లర్ స్కిల్ డెవలప్ ప్రోగ్రామ్ ద్వారా నేర్పించడం జరిగినది తర్వాత కంప్యూటర్ ఆన్లైన్ పరీక్షలు నిర్వహించినరూ పరీక్షలు నిర్వహించుటకు సెంట్రల్ గవర్నమెంట్ నుండి ఎగ్జామినర్ గా శ్రీధర్ అనిల్ గంగా దాస్ మరియు నేర్పించిన టీచర్స్ సాహెరా బేగం మహమ్మద్ నాజ్మీన్ అక్షయ ఇన్స్టిట్యూట్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ భూపాల్ రెబక విద్యార్థులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

– అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ పిలుపు



కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ మే:13 కామారెడ్డి దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం కోసం ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టియుసిఐ కామారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ సందర్భంగా అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి ప్రభాకర్ మాట్లాడుతూ.. గత 11 సంవత్సరాల బీజేపీ ప్రభుత్వ పాలనలో కార్మికుల జీవన ప్రమాణాలు పడిపోయాయన్నారు. అన్ని రకాల వస్తువుల ధరలు పెరిగినాయని, కానీ కార్మికుల వేతనాలు పెరగలేదన్నారు. కార్మికులకు ఉద్యోగ, ఆరోగ్య భద్రత కరువైందన్నారు. మోడీ ప్రభుత్వం అవలంబించిన కార్పోరేట్ కంపెనీల అనుకూల, కార్మిక వ్యతిరేక విధానాలే ఇందుకు కారణమన్నారు. మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, కనీస వేతనాల అమలు కోసం, కనీస పెన్షన్ 9వేల అమలు కోసం, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా, పనిగంటల పెంపుదలకు వ్యతిరేకంగా జాతీయ కార్మిక సంఘాలు ఈనెల 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయన్నారు. ఈ సమ్మెలో జిల్లాలోని కార్మికులందరూ పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కామారెడ్డి జిల్లా కార్యదర్శి పి రామకృష్ణ, టి యు సి ఐ రాష్ట్ర నాయకులు ఏ రమేష్, టి యు సి ఐ జిల్లా కార్యదర్శి ఏ ప్రకాష్, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు జి సురేష్, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి కిషోర్, కోశాధికారి ఎస్ కిషోర్, టి యు సి ఐ జిల్లా నాయకులు అనిస్, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం నరేందర్, పి ఓ డబ్ల్యూ జిల్లా నాయకులు ఏ అనిత, శంకర్, లాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు

## ఆపదలో ఉన్న వారికి అండగా మేమున్నాం



కామారెడ్డి టౌన్ ప్రజాజ్యోతి న్యూస్ మే 13: కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో ఉన్నటువంటి మాదిగ సోదరులు ఆపదలో ఉన్నటువంటి ఆర్థికంగా లేని వారికి తామున్నామంటూ ఒక గ్రూప్ అందర్నీ వాట్సాప్ గ్రూప్ నిర్వహించుకొని ప్రతి మండలం నుండి ప్రతి ఒక్కరిని ఈ ఫోన్ గ్రూపు ద్వారా అందర్నీ ఒక తాటిపైకి తీసుకువచ్చి ఆపదలో ఉన్న వారికి తమ వంతు సహాయం చేయాలని ₹100 నుండి మొదలుకొని 20 రూపాయల వరకు సహాయం చేయాలని గ్రూపులో ఉన్నటువంటి 1000 మంది సభ్యులందరూ 20 నుండి 100 వరకు సహాయం చేయాలని వారి ఆర్థిక పరిస్థితుల అనుకూలంగా తోచినంత ఫోన్ పే ద్వారా డబ్బులు పంపించాలని నిర్ణయం తీసుకున్నాను ఫోన్పే ద్వారా వచ్చిన డబ్బుని ఎవరైతే కష్టాల్లో ఉన్నారో వారికి నేరుగా వాళ్ళ ఇంటి వద్దకే వెళ్లి డబ్బులు ఇవ్వడం జరుగుతుంది ఈ కార్యక్రమాన్ని చేపట్టిన జి శ్రీనివాస్ గ్రూప్ సభ్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు

## ఇంటర్ మీడియట్, పదవతరగతి సప్లిమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్




కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 13. మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్, పదవతరగతి సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై ఆయా శాఖాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు ఈ నెల 22 నుండి 29 వరకు 30 కేంద్రాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు ఉదయం 9 నుండి 12 గంటల వరకు, రెండవ సంవత్సరం మధ్యాహ్నం 2.30 నుండి 5.30 వరకు నిర్వహించడం జరుగుతుందని, జిల్లో 5088 మంది విద్యార్థులు మొదటి, 3873 మంది విద్యార్థులు రెండవ సంవత్సరం విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షలు 3.6.2025 నుండి 6.6.2025 వరకు ఉదయం 9.00 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఒక కేంద్రంలో నిర్వహించ డం జరుగుతుందన్నారు. అదే విధంగా పదవ తరగతి విద్యార్థులు 3 కేంద్రాల్లో 695 మంది విద్యార్థులు తేది 3.6.2025 నుండి 13.6.2025 వరకు ఉదయ. 9.30 నుండి మధ్యాహ్నం 12.30 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆయా పరీక్షల నిర్వహణకు అవసరమైన ఇన్విజిలేటర్లు, చీఫ్ సూపరింటెండెంట్లను నియమించుకోవాలని తెలిపారు. పరీక్షలు జరిగే సమయంలో జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద 163 బి.ఎన్.ఎస్.ఎస్. ఏర్పాటు చేయాలని తెలిపారు. పరీకలు జరిగే కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయాలనీ, పరీక్ష కేంద్రాల్లోకి ఎవరిని కూడా సెల్ఫోన్ అనుమతించబోమని తెలిపారు. ఆయా పరీక్ష కేంద్రాల్లో అత్యవసర మెడికల్ కిట్, ఒఆర్ఎస్ పాకెట్లుతో పాటు ఎఎన్ఎం లను నియమించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలకు వివిధ గ్రామాల,ప్రాంతాల నుండి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా సమయానుకూలంగా బస్సులను ఆయా రూట్లలో నడిపించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో పంచాయతీ,మున్సిపల్ సిబ్బందిచే పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఆన్సర్ పేపర్ల బండిల్స్ లను నిర్దేశిత ప్రాంతాలకు పోస్టు ద్వారా పంపేందుకు పోస్టల్ శాఖ సహకరించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో అవసరమైన టీచర్ లను ఇన్విజిలేషన్ విధులకు హాజరయ్యేందుకు డిప్యూటీ చేయాలని తెలిపారు. ఈ సమావేశాల్లో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి సలాం, జిల్లా విద్యా శాఖాధికారి రాజు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి చంద్ర శేఖర్, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రావణ్ కుమార్, ఆర్టీసీ డిపో మేనేజర్ కరుణశ్రీ, పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కలెక్టర్ దత్తత గ్రామంలోనే అవకతవకలు

– అధికారులు గుర్తించిన, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాదంటున్నారు?

– ఆవేదన వ్యక్తం చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 13. అధికారులు ఇల్లులు తిరిగి సర్వే చేసి నిజమైన లబ్ధిదారులను గుర్తించి గ్రామపంచాయతీ బోర్డుపై లబ్ధిదారుల పేర్లను ప్రకటించిన తర్వాత ఇందిరమ్మ కమిటీ పేరుతో కాంగ్రెస్ పార్టీ నాయకులు అందులోని పేర్లను తొలగించి పార్టీ కార్యకర్తలకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించడం జరిగిందని దోమకొండ మండల కేంద్రంలోని లబ్ధిదారులు పేర్కొంటున్నారు. వారికి ఉండడానికి ఇల్లు లేక స్లాబ్ ఇండ్లలో ఉంటే అద్దె ఎక్కువవుతుందని, పెంకుటి ఇండ్లలో అద్దెకు ఉంటూ జీవనాన్ని కొనసాగిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ వచ్చి పేదలకు ఇస్తామని చెప్పి ఇందిరమ్మ ఇండ్లను కేటాయించింది. మొదటి విడతలో అద్దె ఇళ్లలో ఉంటున్న వారిని గుర్తించి వారికి ఇండ్లను ఇవ్వాలని ప్రభుత్వం చెబుతున్న స్థానిక రాజకీయ నాయకులు మాత్రం వారికి నచ్చిన వారికి ఇండ్లను కేటాయిస్తూ అనలైన అర్హులకు మొండి చేయి చూపెడుతున్నారు. ఇదేమిటి అని ప్రశ్నిస్తే మా ఇష్టం ఉన్నవారికి ఇచ్చుకుంటాం అధికారులు చెప్పింది కాదు మేము చెప్పిందే చట్టం అంటూ లబ్ధిదారులను సైతం బెదిరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. మొదటి విడతలో అద్దె ఇళ్లలో ఉంటున్న వారిని గుర్తించి వారికి ఇండ్లను ఇవ్వాలని ప్రభుత్వం చెబుతున్న స్థానిక రాజకీయ నాయకులు మాత్రం వారికి నచ్చిన వారికి ఇండ్లను కేటాయిస్తూ అనలైన అర్హులకు మొండి చేయి చూపెడుతున్నారు. ఇదేమిటి అని ప్రశ్నిస్తే మా ఇష్టం ఉన్నవారికి ఇచ్చుకుంటాం అధికారులు చెప్పింది కాదు మేము చెప్పిందే చట్టం అంటూ లబ్ధిదారులను సైతం బెదిరిస్తున్నారని ఆరోపణలు ఉ




న్నాయి. మంగళవారం దోమకొండ మండల కేంద్రంలో గ్రామపంచాయతీలో కార్యదర్శి నోటీస్ బోర్డు మీద గ్రామంలోని కొందరు పేర్లను ప్రకటించారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ నాయకులు వచ్చి వారికి సంబంధించిన కార్యకర్తల వాళ్ల పేర్లు మెన్షన్ చేసుకున్నారు. నిజమైన అభ్యర్థులను సర్వే చేసింది అధికారులది తప్పు అని ఈ మండల నాయకులు ఉద్దేశం గా కనిపిస్తుంది. దోమకొండ మండల కేంద్రంలో పేద ప్రజలు చాలామంది ఇల్లు కట్టుకోవడానికి ముందుకు వచ్చిన వాళ్ళ పేర్లు రిజెక్ట్ చేస్తున్నారు. అర్హులైన నిరుపేదలైన అభ్యర్థులకు మాత్రము మొండి చేయి చూపిస్తూ వారు అనుకున్న వారికి మాత్రమే ఇళ్లను కేటాయించడం జరుగుతుందని పలువురు పేర్కొంటున్నారు. ఇందిరమ్మ కమిటీ అభ్యర్థుల మాటనే చెల్లుతుందనీ పలువురు లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**కలెక్టర్ దృష్టి సారించాలి..**

ప్రస్తుతం కామారెడ్డి కలెక్టర్గా ఉన్న ఆశిష్ సంగ్వాన్ నీతికి నిజాయితీగా ఉన్నాడని పేరు ఉంది. దోమకొండ గ్రామం కలెక్టర్ దత్తత తీసుకున్న గ్రామం ఆ గ్రామంలోనే ఇలాంటి అవకతవకలు జరుగుతాయా ఇతర గ్రామాల పరిస్థితి ఏమిటని దోమకొండ మండల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దోమకొండ మండల కేంద్రంపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి అధికారులను విచారించి ఇల లేని నిరుపేదలను గుర్తించి వారికి ఇండ్లను కేటాయించాలని పలువురు ఇందిరమ్మ ఇండ్లు లిస్టులో పేరు వచ్చి పోయినవారు కోరుతున్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు, ఉపాధి హామీ పనులపై చర్చ



రాజంపేట, మే 13, (ప్రజా జ్యోతి) రాజంపేట మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో మండల ప్రత్యేక అధికారి కె. అపర్ణ మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె. రఘురాం పాల్గొన్నారు. ఈ సమావేశంలో మండల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు హాజరయ్యారు.సమావేశంలో ఇందిరమ్మ ఇండ్ల మార్కౌట్ ప్రక్రియకు సంబంధించి అధికారులు తగు సూచనలు జారీ చేశారు. అలాగే, రాజీవ్ యువ వికాసం బ్యాంకర్స్ మేనేజర్ సమావేశంలో పాల్గొని, సిబిల్ స్కోర్ తనిఖీ ప్రక్రియ గురించి వివరించారు. ఈ సందర్భంగా, ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనులు, ఫారం ఫండ్స్, కమ్యూనిటీ సోఫ్టలు, ఇండివిజువల్ సోఫ్టల గురించి చర్చించారు.ఈ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులు ఫీల్డ్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు కావడం ద్వారా మండలంలో అభివృద్ధి, ఉపాధి అవకాశాలు

## పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ ఎగ్జామ్ సెంటర్లను పరిశీలించిన ఎస్పీ

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 13. కామారెడ్డి జిల్లా కేంద్రంలో మంగళవారం ఉదయం 10 గంటలకే పాలిసెట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. విద్యార్థుల సైతం నిర్ణీత సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.కామారెడ్డి జిల్లాలో 2,766 మంది విద్యార్థులు హాజరైనట్లు జిల్ల కో%–%ఆర్డినేటర్ శ్రీనివాస్ తెలిపారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగుతున్న పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ ఎగ్జామ్ (పాలిసెట్–2025) సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేశ్ చంద్ర, గవర్నమెంట్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలోని పరీక్ష కేంద్రాలను సందర్శించారు. భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు.



# టైగర్ జోన్ అటవీ ప్రాంతంలో ఇటుక బట్టీల దందా

- పర్యావరణానికి పొంచి ఉన్న పెను ప్రమాదం
- టైగర్ జోన్ రేంజ్ కార్యాలయం కేంద్రంలోని ఈ దందా
- మౌనం వహిస్తున్న అటవీ శాఖ అధికారులు

ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 8, ( ప్రజాజ్యోతి )

ఆదిలాబాద్ జిల్లాలోని పచ్చని అడవుల్లో ఇటుక దందా జోరు గా సాగుతోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అడవులను కాపా డడం కోసం కోట్లాది రూపాయ లు వెచ్చిస్తూ అడవుల రక్షణ తో పాటు అభివృద్ధి కి అనేక రకాల ఆంక్షలు విధిస్తూ ప్రయత్నాలు చేస్తుంటే ఆ అటవీశాఖ అధికారులు కంచె చేను మేసే అన్న చందంలా వ్యవహరించ డం వల్ల అడవుల అభివృద్ధి ఏమోగానీ కనీసం వాటి రక్షణ కూడా ఒక ప్రశ్నార్థకంగా మారు తుంది. ముఖ్యంగా టైగర్ జోన్ అటవీ ప్రాంతంలో అనేక అభి వృద్ధి కార్యక్రమాలుకేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేప డుతున్నాయి. అడవుల్లో అడ వి జంతువుల తో పాటు చెట్ల ను కాపాడడం కోసం అనేక ప్ర యత్నాలు చేస్తున్నాయి. అయి నప్పటికీ అటవీశాఖ అధికారు ల నిర్లక్ష్యం, అవినీతి, అక్రమా ల వల్ల అడవుల రక్షణ కరువ వుతోంది. అందులో నివసించే జంతువులకు కూడా రక్షణ లే కుండా పోతోంది. కేవలం అట వీశాఖ అధికారులు అటవీ ప్రాంతం గుండా వెళ్లే రోడ్లను మాత్రం నిర్మాణాలు చేపట్ట కుం డా అడ్డుకుంటున్నారు. కానీ ఈ అడవుల గుండా తరలి పో తున్న వనరులను అంతగా కా పాడ లేక పోతున్నారు. అడవి లోని ఇసుకను, కలపను, మట్టి ని తరలించుకు పోతున్నా ప ట్టించు కోలేక పోతున్నారు. ఈ వనరులు అటవీ శాఖ అధికా రుల జేబులు నింపుతున్నట్లు ఆరోపణలు ఉన్నా యి. ము ఖ్యంగా టైగర్ జోన్ అడవి ప్రాం తాల్లో ఎలాంటి ప్రభుత్వ, అభి వృద్ధి వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదు. ఆ అడవి లోని వనరులను ఏమాత్రం తాకవ ద్దు. కేవలం అడవుల సంరక్ష ణతో పాటు వాటి అభివృద్ధికి సంబంధించిన అభివృద్ధి కార్య క్రమాలు మాత్రమే చేపట్టాల్సి ఉంటుంది. అయితే అటవీ శా ఖ అధికారులు వ్యవహరిస్తున్న తీరువల్ల టైగర్ జోన్ అటవీ ప్రాంతంలో అనేక ప్రభుత్వ అ భివృద్ధి నిరోధక కార్యకలా పా లు కొనసాగడం, అడవుల రక్ష ణ ఒక ప్రశ్నార్థికంగానే మిగిలి పోతుంది.

అడవుల గుండా జ రిగే రోడ్ల నిర్మాణాలను అటవీ శాఖ అధికారులు పూర్తిగా అ డ్డు కుంటున్నారు. అడవుల్లో అనేక మంది గిరిజనులు ఏళ్ల కాలం నుంచి నివాసాలు ఏ ర్పాటు చేసుకొని నివశిస్తున్నా



రు. కనీసం వారి నివాస ప్రాం తాలకు కూడా రోడ్డు సౌకర్యా న్ని కల్పించకుండా అడ్డు కుం టున్నారు. కనీసం తమకు ఉన్న వ్యవసాయ భూమిలో పంటలు సాగు చేసుకోవడానికి త్రీ ఫేస్ కరెంటు ను కూడా పొం దలేకుండా అడ్డు పడు తున్నా రు. అయితే ఈ అడవుల్లో నుండి కొందరు అక్రమార్కులు వనరులు మట్టి, ఇసుక, కలప పెద్ద ఎత్తున తరలిస్తున్నా చూ సి చూడనట్లు వ్యవ హరిస్తు న్నారు. అంతేకాదు ఈ మధ్య కాలంలో టైగర్ జోన్ అటవీ ప్రాంతంలో పెద్ద ఎత్తున ఇటుక బట్టీలు వెలుస్తున్నాయి. అది ఎక్కడో మారుమూల ప్రాంతం లో అనుకుంటే పొరపాటే. సా క్షాత్తు టైగర్ జోన్ రేంజి హెడ్ క్వార్టర్ లోనే ఈ ఇటుక బట్టీలు వెలుగడం ఆశ్చర్యాన్ని కలిగి స్తోంది. ఇచ్చోడ మండలంలోని సిరిచెల్మ టైగర్ జోన్ రేంజ్ కేం ద్రంలో అనేక ఇటుక బట్టీలు వె లిసాయి. ఇవి పర్యా వరణాని కి పెద్ద ముప్పును తెచ్చి పెడు తున్నాయి. ఈ ఇటు కబట్టిల నిర్వాహకులు అడవిలో నుంచి మట్టిని తవ్వుతూ తీసుకువ స్తూ మైదాన ప్రాంతాలలో సిరి చెల్మ చుట్టుప్రక్కల ప్రాంతాల్లో ఇటుక బట్టీలను ఏర్పాటు చే సుకొని పెద్ద ఎత్తున వ్యాపారం చేస్తున్నారు. అంతేకాదు ఈ అ టవీ ప్రాంతంలో అనేక పచ్చని చెట్లను సైతం కొల్ల గొడుతు న్నారు. అనేక చోట్ల అటవీ ప్రాంతంలోని మైదానాలను బొందల గడ్డలుగా మారుస్తు న్నారు. ఈ ఇటుక బట్టీల వల్ల పెద్ద ఎత్తున అడవిలో నివ సిం చే జీవకోటికి పెను ప్రమాదం పొంచి ఉన్నప్పటికీ అటవీశాఖ అధికారులు అటువైపు దృష్టి సారించలేక పోతున్నారు. ఇ టుక బట్టీల వేడిమి కి తట్టుకో లేక అనేక అటవీజంతువులు, పక్షులు మృత్యు వాత పడు తున్నాయి. ఈ వేడిమికి నీటి వనరులు పాతాళ లోకంలోకీ వెళ్లి పోతున్నాయి.అంతేకాదు అవి మేత మేయడం కోసం, నీ ళ్లు తాగడం కోసం చెరువులు, కుంటల వైపు రాలేక పోతు న్నాయి. చెరువులను, కుంట లను అనుకొని ఈ ఇటుక బట్టీలను వ్యాపారులు ఏర్పాటు చేశారు. బహి రంగంగా ఇటుక బట్టీలు ఏర్పాటు చేసి వ్యాపా రం చేస్తున్నా అటవీశాఖ అధి కారులు అటువైపు కన్నెత్తి చూ డకపోవడం ఆశ్చర్యాన్ని కలిగి స్తోంది. రెవెన్యూ భూము ల్లో ఏ ర్పాటు చేసుకున్నామని అం టూ నిర్వాహకులు, అటవీ శా ఖ అధికారులు దాట వేస్తున్నా రు. టైగర్ జోన్ అటవీ ప్రాంతం లో రెవెన్యూ భూముల్లో కానీ అటవీ భూముల్లో కాని అడవి జంతువులకు, అడవికి ఎలాం టి నష్టం, హాని వాటిల్లే కార్య క్ర మాలు చేపట్టకూడదనే నిబంధనను తుంగలో తొక్కు తు న్నారు. ప్రభుత్వ ఆదేశాలను సైతం బేకాతరు చేస్తున్నారు. టైగర్ జోన్ అటవీ ప్రాంతం లో ఈ మధ్యకాలంలో పెద్ద ఎత్తున ఇటుక బట్టీలు ఏర్పాటు చేసి అడవులను



అంతం చేస్తున్నా రు. ఇటుక బట్టీల ముసుగులో పెద్ద ఎత్తున వ్యాపారం చేస్తు న్నారు. ముఖ్యంగా టైగర్ జోన్ అటవీ ప్రాంతం కేంద్రంగా ఈ ఇటుక వ్యాపారం జోరుగా సా గుతోంది. ఇటీవల టైగర్ జోన్ అటవీ ప్రాంతంలో నివ శిస్తున్న అనేక మంది గిరిజనులు ప్రభు త్వ పెద్దలను కలిసి రోడ్లు మం జూరు చేపించుకుంటే వాటి ని ర్మాణ పనులను అటవీ శాఖ అధికారులు అడ్డుకుంటున్నా రు. మరి ఇదే అడవుల్లో పెద్ద మొత్తంలో ఇటుక బట్టీలు ఏ ర్పాటు చేస్తే ఎందుకు అడ్డు కోవడం లేదనే ప్రశ్నలు ప్రతి ఒ క్కరిలో ఉత్పన్న మవుతున్నా యి. ఇటుక బట్టీల వల్ల జేబు లు నిండుతున్నాయని, కానీ రోడ్ల నిర్మాణాల వల్ల ఏ ఒక్క జేబు నిండడం లేదని, అందు కని రోడ్లను అడ్డుకుంటు న్నా రనే ఆరోపణలు పెద్ద ఎత్తున గుప్పుమంటున్నాయి. ఇకనైనా అటవీ శాఖకు చెందిన ప్ర భుత్వ పెద్దలు స్పందించి ఈ టై గర్ జోన్ అటవీ ప్రాంతంలో విచ్చలవిడిగా వెళుస్తున్న ఇటుక బట్టీలను అరికట్టి, అడవుల సంరక్షణకు పాటుపడాలని ప్ర జలు కోరుతున్నారు.

బుగ్గి పాలవుతున్న బాల్యం

ఈ ఇటుక బట్టీల వ్యాపారులు చిన్న పిల్లలతో కూడా పనులు చేయించుకుంటున్నారు. మహారాష్ట్ర గుజరాత్ బీహార్ తదితర ప్రాంతాల నుంచి కూ లీలను ఈ ప్రాంతానికి తెచ్చి ఇ టుక బట్టీలలో పనులు చే యించుకుంటున్నారు. బాల కార్మికుల నివారణ కోసం ఎన్నో స్వచ్ఛంద సంస్థలు పని చేస్తున్నప్పటికీ అవి కూడా ఇటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. బాలలతో పని చేస్తే కఠినమైన చర్యలు ఉన్నప్పటికీ వాటిని ఏమాత్రం అధికారులు కానీ ప్రజా ప్రతి ని ధులు గాని పట్టించు కోలేక పోతున్నారు. మండు టెండలో బాల కార్మికులతో ఇటుక బట్టీ లో ఇటుకల తయారీలో పను లు చేయించుకుంటున్నారు. వ్యాపారులు కార్మికులకు సరియైన వసతులు ఏమాత్రం కల్పించకుండా కనీసం బాల కార్మికుల నిషేధిత చట్టాన్ని కూ డా ఏమాత్రం పట్టించు కో కుం డా బహిరంగంగా బాలలను కార్మికులు గా చేర్చుకుని వ్యా పారం నిర్వహిస్తున్నారు. అనేక మంది బాలల బతుకులు ఈ ఇటుక బట్టీలలో బుగ్గి అవు తున్నాయి. నేటి బాలలే రేపటి పౌరులు అని గొప్పలు చెప్పు కుంటూ ఉపన్యాసాలు ఇస్తు న్న వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు కూడా పట్టిం చుకోకపోవడం శోచనీయం. ఇకనైనా జిల్లా ఉ న్నతాధి కారు లు ఈ ఇటుక బట్టీల వ్యాపా రంపై ప్రత్యేక నిగా దృష్టి సా రించి అక్రమ ఇటుక బట్టిల వ్యాపారం నిరోధించాలని బాల కార్మిక వ్యవస్థను పూర్తి అరిక ట్టాలని, కార్మిక వ్యవస్థ నుంచి బాలలకు విముక్తి కల్పించాల ని ప్రజలు కోరుతున్నారు.

## డిప్యూటీ సీఎం బెల్లంపల్లిలో కూడా పర్యటించాలి

బెల్లంపల్లి, ఏప్రిల్ 13(ప్రజాజ్యోతి)

బెల్లంపల్లి పట్టణంలోని ఎం సిపిఐయు పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఏంసిపిఐయు పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా కేంద్రానికి విచ్చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క బెల్లంపల్లిలో కూడా పర్యటించాలని బెల్లంపల్లిలో సమస్యలు తాండవిస్తున్నాయని బెల్లంపల్లి గవర్నమెంట్ హాస్పిటల్ పేరుకే పెద్దగా కనబడుతుందని ఎలక్షన్ల ముందు హడావుడిగా 30 పడకల ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా మారుస్తూ



బోర్డులు పెట్టారే తప్ప హాస్పిటల్ వల్ల బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి సదుపాయాలు లేకుండా పోయింది బెల్లంపల్లి నియోజకవర్గానికి 7 మండలాలకు పెద్దదిక్కు ఈ యొక్క హాస్పిటల్ ఈ హాస్పిటల్లో వైద్యులు లేక వైద్య పరికరాలు లేక బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని రెక్కడితే గాని డొక్కాడని నిరుపేదలు మాత్రమే ఈ హాస్పటల్ కు వస్తూపోతూ ఉంటారని గవర్నమెంట్ హాస్పిటల్ లో డాక్టర్లు లేక ఏ చిన్న రోగానికైనా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేస్తున్నారని హాస్పిటల్లో నాణ్యమైన భోజనం అందించడం లేదని, సరైన డాక్టర్లు లేరని అదేవిధంగా బెల్లంపల్లిలో బస్సు డిపో ఏర్పాటు చేయాలని, ఇంజనీరింగ్ కాలేజ్ ఏర్పాటు చేయాలని, బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో కోట్ల రూపాయలు పెట్టి ఇల్లు కట్టుకున్న కూడా యాజమాన్యపు హక్కు అనేది లేకపోవడం చాలా వింతగా విచిత్రంగా ఉందని అదేవిధంగా బెల్లంపల్లిలో కొంతమందికి మాత్రమే ఇళ్ల పట్టాలు ఇచ్చారని ఇంకొంతమంది డిడి ల పేరిట బ్యాంకులలో 1000 రూపాయల నుండి 40 వేల రూపాయల వరకు డిడి ల రూపంలో బ్యాంకులో కట్టి ఉన్నారని బెల్లంపల్లిలో డీడీలు కట్టిన వారందరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వాలని అదేవిధంగా సింగరేణి ఏరియా ఆసుపత్రిని ఇక్కడ నుంచి తరలించే ప్రయత్నాలు చేస్తున్నారని సింగరేణి ఏరియా హాస్పిటల్ ను తరలించే ప్రయత్నాలు మానుకోవాలని సింగరేణి హాస్పిటల్ లో సరైన వైద్యుల్ని నియమించాలని విజ్ఞప్తి చేస్తున్నాం .ఈ కార్యక్రమంలో ఆరేపల్లి రమేష్ ఎంసిపిఐయు పార్టీ పట్టణ కార్యదర్శి ఆరెపల్లి సతీష్ ఎంసిపిఐయు పార్టీ మండల కార్యదర్శి ఎంసిపిఐయు

పార్టీ నాయకులు తోగరి రాహుల్ ఆకాష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## సిఎస్ఐ చర్చిలో ఘనంగా మట్టల ఆదివారం పండుగ

రామకృష్ణాపూర్, ఏప్రిల్ 13( ప్రజాజ్యోతి):

రామకృష్ణపూర్ పట్టణంలోని చర్చి ఆఫ్ సౌత్ ఇండియా (సిఎస్ఐ) చర్చిలో మట్టల ఆదివారం పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆదివారం ఉదయం క్రైస్తవులంతా దేవాలయానికి తరలివచ్చి ఈ ఆధ్యాత్మిక వేడుకలో భాగస్వాములయ్యారు.పిల్లలు, పెద్దలు మట్టలు (చెట్ల కొమ్మలు) చేతపట్టుకొని, "హోసన్నా జయం జయం" అంటూ భక్తిగీతాలు ఆలపిస్తూ ఊరేగింపుగా వీధుల్లో తిరిగారు. అనంతరం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం, ప్రెసిబిటర్ ఇంచార్జ్ ఎం జాషువా వాక్య బోధను అందించారు.ఈ సందర్భంగా పాస్టర్ ఎం జాషువా మాట్లాడుతూ, క్రైస్తవులంతా శాంతిదూత ఏసుప్రభువును స్మరించుకోవడం ఆనవాయితీ అని పేర్కొన్నారు. యేసు ప్రభువు జెరూసలేమ్ పట్టణంలో గాడిదపై



ప్రవేశించిన సందర్భంలో ప్రజలు చెట్ల మట్టలతో ఘనంగా స్వాగతం పలికిన సంఘటనను గుర్తుచేశారు. అదే స్మరణగా క్రైస్తవులు ప్రతి సంవత్సరం గుడ్ ఫ్రైడేకు ముందు ఆదివారం మట్టల పండుగను జరుపుకుంటారని వివరించారు. ఈ పండుగతో ప్రారంభమయ్యే వారాన్ని పరిశుద్ధ వారంగా భావిస్తామని తెలిపారు. ప్రెసిబేటరీ ఇన్‌చార్జి యం.జాషువా, సెక్రెరెటరీ డొలకల డెవిడ్, స్టూవర్డ్ కుక్క.దేవానందం, ట్రెజరర్ యం.శరత్ బాబు, అసిస్టెంట్ ట్రేజరర్ బొడ ప్రభు దయాల్, కమిటీ సభ్యులు సంతోష్ కుమార్, వినోద్, కాంతరాజ్, విన్సెంట్ వినేయ్ కుమార్, ఉమెన్స్ ప్రెసిడెంట్ యం.కళవతి జాషువా, ఉమెన్స్ సెక్రెరెటటరీ సి.హెచ్.ప్రేమలత రవి, సం

## అంబేద్కర్ జయంతిని వాడవాడలో జరపాలి

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి**

బెల్లంపల్లి, ఏప్రిల్ 13(ప్రజాజ్యోతి)

భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని వాడవాడలో జరపాలి అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి అన్నారు. రేపటి నుండి ఈ నెల 25 వరకు అంబేద్కర్ జయంతి వేడుకలు అన్ని గ్రామాల్లో నిర్వహించాలని అన్నారు. ఈ రోజు జిల్లాలోని అన్ని మండలాల్లో అంబేద్కర్ విగ్రహాల శుద్ధి కార్యక్రమం జరిగింది. నస్పూర్ లో అంబేద్కర్ విగ్రహానికి సిర్పూర్ ఎంఎల్ఏ పాల్వాయి హరీష్ బాబు పాలతో శుద్ధి చేసారు. అనంతరం పాత్రికేయ సమావేశ మందిరంలో బిజెపి నాయకులు, కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఏమాజి మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని రాసిన మహానుభావుడు అన్నారు. ఆయన అన్ని వర్గాల నాయకుడు అని అన్నారు. మహిళల కోసం ప్రత్యేక హక్కులు కల్పించాడని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు రిజర్వేషన్లు కల్పించి వారి పాలిట దేవుడయ్యాడని అన్నారు. కానీ నేటికీ అంబేద్కర్ విగ్రహాల ధ్వంసం, అవమానించడం దుర్మార్గం అన్నారు. కాంగ్రెస్ పాలనలో అంబేద్కర్ ను అవమానించారని, ఆయనకు భారతరత్న కూడా ఇవ్వలేదని తెలిపారు. కానీ ఇప్పుడు జైభీమ్, జై రాజ్యాంగం అని కపట నాటకం ఆడుతున్నారని , కాంగ్రెస్ నైజాన్ని గమనించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.




## అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పది

**బెల్లంపల్లి 1 టౌన్ సీఐ దేవయ్య**

బెల్లంపల్లి, ఏప్రిల్ 13(ప్రజాజ్యోతి)

జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ 4 వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బెల్లంపల్లి 1 టౌన్ సి ఐ దేవయ్య హాజరై అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి 1 టౌన్ సీఐ దేవయ్య మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని నాలుగు సంవత్సరాలు గా నిరుపేదలు బాటసారుల ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తూ మరియు ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న జనహిత సభ్యులని దాతల ని అభినందించారు.ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలి తో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13 వ తేదీ 2021 న ప్రారంబించడం జరిగిందని దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్విరామంగా నిర్వహిస్తున్నామని వివిధ ప్రాంతాల నుండి బెల్లంపల్లి కి వచ్చే ప్రజల ఆకలి తీర్చడం సంతోషకరమని జనహిత అన్నపూర్ణ 4 వ వార్షికోత్సవం సందర్భంగా 330 వ సారి దాత కీ.శే. కట్ల రాజేశ్వరి జ్ఞాపకార్థం వారి కుమారుడు



కోడలు కట్ల అశోక్-లావణ్య దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఇప్పటి వరకు అన్నదాతలు, జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాతల సహకారంతో 330 సార్లు సుమారు 22 లక్షల రూపాయల పై వ్యయంతో కొన్ని వేల మంది ఆకలి తీర్చడం సంతోషమని అన్నదాన కార్యక్రమం నిర్విరామంగా కొనసాగించేందుకు సహాయ సహకారాలు అందిస్తున్న జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాతలు, అన్నదాతలు, జనహిత సభ్యులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, శ్రేయోభిలాషులు, ప్రజలు మరియు ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళు తున్న మీడియా మిత్రులకి కృతజ్ఞతలు తెలియజేస్తూ బెల్లంపల్లి ప్రజా ప్రతినిధులు అధికారులు జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం నిర్వాహణ మరియు జనహిత సేవా కార్యక్రమాల నిర్వాహణ కొరకు స్థలం కేటాయింపు కొరకు కృషి చేయాలని మీ సహాయ సహకారాలు ఎల్లవేళలా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి ప్రధాన కార్యదర్శి ఇప్ప రవి, సహాయ కార్యదర్శి పంతంగి సంతోష్, గౌరవ సలహాదారులు సేవారత్న మురుకూరి బాలాజీ, కందుల రాజన్న, సింగతి తిరుమల్ కార్యవర్గ సభ్యులు డోలి సుకుమార్, మేరుగు దేవయ్య,నిచ్చకోల గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానంతో ప్రాణదాతలు కండి

**అడిషనల్ ఎస్పీ చిత్తరంజన్ దాస్, యువకులు ను అభినందించిన, ప్రోత్సహించిన అధికారి**

వాంకిడి ఏప్రిల్ 13, ( ప్రజా జ్యోతి )

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని సాటి మానవుల ప్రాణాలు కాపాడడానికి అవసరం ఉన్న రక్త దానం చేసి యువకులు ప్రాణదాతలుగా నిలవాలని కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అదనపు ఎస్పీ చిత్తరంజన్ దాస్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని ఆదివారం రోజు భారతీయ బౌద్ధ మహాసభ, అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో సిద్ధార్థ యువజన సంఘం నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఆయన సేవా కార్యక్రమాల గురించి మాట్లాడారు. యువకులు సమాజసేవ కార్యక్రమం తో పాటు వ్యక్తిగత అభివృద్ధి కొరకు ఉన్నత శిఖరాలు అందుకోవడానికి బాగా చదువుకోవాలని, మంచి స్థితిలో నిల్చొని సమాజాభివృద్ధికి తన వంతు సహకరించాలని ఆయన అన్నారు. అప్పుడే ఒక మంచి సమాజం ఏర్పడుతుందని మంచిని ఆకాంక్షించే యువతర శాతం పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జన్మ దిన సందర్భంగా అంబేద్కర్ యూత్ ముందుకు వచ్చి నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించడం సంతోషకరంగా ఉందని ఇలాంటి సామాజిక సేవ



కార్యక్రమాలకు తాను ఎప్పుడు అండదండగా ఉంటానని ఆయన అన్నారు. అంతకుముందు రక్తదాన శిబిరాన్ని ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఏఎస్పీకి భారతీయ బౌద్ధమహా సభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, మండల అధ్యక్షుడు జయరాం, అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి దుర్గం సునీల్ కుమార్, ఉపాధ్యక్షులు హంస రాజ్, సమాజ అధ్యక్షులు విలాస్ రాజేంద్రప్రసాద్, ఎస్ ఎస్ డి బాధ్యులు దుర్గం సందీప్, కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు దుర్గం ప్రశాంత్ లు పుష్పగుచ్ఛమిచ్చి సాధరంగా ఆహ్వానించారు. బుద్ధుడు, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసిన అనంతరం స్థానిక సీఐ సత్యనారాయణ, రక్తం నిధి డాక్టర్ అజ్మద్,సిబ్బంది, సంఘం నాయకులతో కలిసి ఆయన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం రక్తదానం చేస్తున్న యువకులందరితో మాట్లాడుతూ రక్తదానం చేయడానికి ఎప్పుడు సిద్ధంగా ఉండాలని ప్రోత్సచహించారు.. ఈ కార్యక్రమంలో అంబెద్కర్ సంఘం కార్యదర్శి ప్రతాప్, కోశాధికారి విజయ్, నాయకులు శ్యామ్ రావు దొండు జి దుర్గే,రోషన్, అరుణ్, దుర్గం చింటూ, శివాజీ, విట్టల్, బల్వంత్, తదితరులు పాల్గొన్నారు

సేవ కార్యక్రమాలకు నిలయం బుద్ధ విహార్ సేవా కార్యక్రమాలకు వాంకిడి మండల కేంద్రంలోని జీతం బుద్ధ విహార్ నిలయంగా మారిందని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కల్ అన్నారు. సంఘసంస్కర్తలు సామాజికవేత్తలు అనేకమంది ని ఆదర్శంగా తీసుకొని వారి యొక్క జయంతి వర్ధంతిలను స్థానిక బుద్ధ విహార్లు నిర్వహించడం జరుగుతుందని, అదేవిధంగా మండల యువతకు క్రీడలపరంగా ప్రోత్సాహాన్ని ఇవ్వడంతో పాటు అనేక సామాజిక కార్యక్రమాల్లో ఇక్కడ యువత పాల్పంచు కుంటున్నది ఆయన అన్నారు.

అధికారులకు ఘన సన్మానం

ఆదివారం వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో నిర్వహించిన రక్తదాన శిబిరానికి హాజరైన కుమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ చిత్తరంజన్ దాస్ (ఐపీఎస్) వాంకిడి మండల సిఐ



సత్యనారాయణ, లతోపాటు హాజరైన రక్తనిధి డాక్టర్ అజ్మద్,సిబ్బందిని భారతీయ బౌద్ధమహసభ, అంబేద్కర్ యువజన సంఘం, సిద్ధార్థ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.

22.మంది రక్త దానం

ఎండలు మండిపోతున్నా ఈ సమయంలో 22 మంది రక్త దానం చేసి నట్లు రక్త నిధి డాక్టర్ అజ్మద్,నిర్వాహకులు సిద్దార్థ యూత్ నాయకులు తెలిపారు.మొద్దటి సారి నిర్వహించిన ఈ కార్యక్రమంలో 22 పాల్గొనాలని,ఇదే ఉత్సాహంతో ప్రతి సంవత్సరం రెండు సార్లు రక్తదానం శిబిరం నిర్వహించాలని దసరా సందర్భంగా ఒకసారి,14 ఏప్రిల్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మరో సారి నిర్వహించనించాలని నిర్ణయించినట్లు వారు తెలిపారు. ఈ కార్య క్రమంలో దుర్గం రంజిత్,పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ వాంకిడి మండల కేంద్రం లో ఘనంగా అభియాన్ యాత్ర.

వాంకిడి, ఏప్రిల్ 13( ప్రజా జ్యోతి )

కొమరం భీమాసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ యాత్ర వాంకిడి మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నుంచి కాంగ్రెస్ మండల కేంద్రం లోనీ గల్లీ గల్లీ తిరుగుతు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ యాత్ర సందర్భంగా మాజీ ఏమ్మెల్యే సక్కువాంకిడి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నారాయణ మునీర్ బాయ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.

జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గొప్ప కార్యక్రమం అని, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి ప్రజల వద్దకు వెళ్లి స్వాతంత్ర పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని, అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు అందించిన అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా, అదే విధంగా దేశంలో బిజెపి ప్రభుత్వం ఏ విధంగా రాజ్యాంగాన్ని అవమానిస్తూ కించపరుస్తూ వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేస్తూ, అప్రజస్వామిక నిర్ణయాలు తీసుకుంటున్న బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించరు ఈ కార్యక్రమం లో టౌన్ అధ్యక్షులు అనిల్ యువజన అధ్యక్షులు దుర్గం ప్రశాంత్, గుర్నూలే మేఘజీ,, దీపక్, హనుమంత్, సంతోష్, వాడై పండు, మొహర్లే తిరుపతి, కొల్లె పత్రు, సెల్వట్కార్ పేంటు, సుజ్జు,మండోకర్ దాదాజీ, జైరాం మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీల ద్వారా ఇచ్చే సరుకులు వినియోగించుకోవాలి

## స్థానిక అంగన్వాడీ టీచర్ లక్ష్మి





**తాండూర్, మే 13 ప్రజాజ్యోతి :** ప్రస్తుతం వేసవి తీవ్రత అధికంగా ఉండడంతో అంగన్వాడి కేంద్రాలకు మహిళా శిశు సంక్షేమ శాఖ సెలవులు ప్రకటించడంతో గర్భిణీ స్త్రీలు, బాలింతలు, ప్రీ-స్కూల్ విద్యార్థులకు సరుకులను ఇంటికే పంపిణి చేసే కార్యక్రమాన్ని రాష్ట్ర మహిళ శిశు సంక్షేమ శాఖ నిర్ణయించినట్లు అంగన్వాడి టీచర్ లక్ష్మి గుర్తు చేశారు. మంగళవారం రోజు తాండూర్ మండలం కరన్ కోట్ గ్రామంలోని 6వ అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీలు, బాలింతలు, ప్రీస్కూల్ విద్యార్థుల తల్లిదం డ్రులకు బియ్యం, పప్పు, మంచి నూనె, గుడ్లు, పాలు, బాలమృతం ఇతర ఆహార పదార్థాలను పంపిణీ చేసి నట్లు ఆమే చెప్పారు. అందులో భాగంగా ఒక్కొక్క గర్భిణీ స్త్రీకి 150 గ్రాముల బియ్యం, 30 గ్రాముల పప్పు,16 గ్రాముల మంచి నూనె, చొప్పున నెలకు సరిపడా సరుకులను పంపిణీ చేయడం జరిగిం దన్నారు. అలాగే ఒక్కో గర్భిణీ స్త్రీ కి 30 కోడి గుడ్లు, 200 మిల్లి లీటర్ల చొప్పున పాలు సరఫరా చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా అంగన్వాడి కేంద్రాలలో నమోదైన విద్యార్థులు 3 నుండి 6 సంవత్సరాల లోపు ప్రీస్కూల్ విద్యార్థులకు ఒక్కొక్కరికీ బియ్యం 75 గ్రాములు, పప్పు 15 గ్రాములు, మంచి నూనె 5 గ్రాముల చొప్పున నెలకు సరిపడే విదంగా 30కోడి గుడ్లు ప్రతి విద్యార్థికి(టీహెచ్ఎర్) ప్రకారం వారి తల్లిదండ్రులకు ఇవ్వడం జరిగిందన్నారు. వేసవి సెలవుల నేపథ్యంలో గర్భిణీ స్త్రీలు, బాలింతలు, 3 నుండి 6 సంవ త్సరాల ప్రీ-స్కూల్ విద్యార్థులకు పంపిణీ చేసిన వివిధ రకాల ఆహార పదార్థాలను ప్రతి ఒక్కరు పూర్తి స్థాయిలో సద్విని యోగం చేసు కోవాలని సూచించారు. అలాగే వ్యక్తిగత ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూ, సమయానికి అంగన్వాడి ల ద్వారా పొందిన పౌష్టిక ఆహారాన్ని తీసు కోవాలని సూచించారు. జూన్ మాసంలో పాఠశాలల ప్రారంభం నుండి ఎప్పటి మాదిరిగానే కొనసాగుతుందని చెప్పారు.

# పేద ప్రజలను 6 గ్యారెంటీలతో మోసం చేసిన కాంగ్రెస్

- అధికారం కోసమే అడ్డదిడ్డంగా హామీలు
- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి



**తాండూర్ మే 12 ప్రజాజ్యోతి :** కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారం సాధించడమే లక్ష్యంగా ప్రజలకు హామీ ఇచ్చిన 6 గ్యారెంటీ సంక్షేమ పథకాలు వట్టి బూటకమని అవి 420 హామీలని బిఆర్ఎస్ పార్టీ తాండూరు మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి గుర్తు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలను అమలు చేయకుండా ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ప్రజలను మభ్యపెట్టే విధంగా ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. అంతే కాకుండా యువతను తప్పుదారి పట్టించడం కోసం రాజీవ్ యువ వికాసం ద్వారా ఆర్థిక సహాయం చేస్తామని లక్షల్లో దరఖాస్తులు స్వీకరించిన ప్రభుత్వం ఏమి చేస్తుందని ప్రశ్నించారు. దరఖాస్తులు సమర్పించి నెలలు గడిచిన లబ్దిదారులను ఎంపిక చేయడంలో ఎందుకు ఆలస్యం జరుగుతుందని ప్రశ్నించారు. ప్రస్తుతం ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో కూడా పేద ప్రజలకు ఆశ చూపి ఇందిరమ్మ కమిటీ సభ్యులు సూచించిన వాళ్ళనే అధికా రులు ఎంపిక చేస్తున్నారని మండిపడ్డారు. గ్రామ సభలు ఏర్పాటు చేయకుండానే గ్రామాల్లో ఇష్టానుసారంగా లబ్దిదారులను ఎంపిక చేస్తున్నారని పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రజల డబ్బులను కాంగ్రెస్ కార్యకర్తలకు పంచడం ఇదో దుర్మార్గము వ్యవహారం అన్నారు. ఇండ్లు లేని పేదలను ఎంపిక చేయడంలో కూడా అధికారులకు సోయి లేదన్నారు. కేవలం రాజకీయా లబ్ధి కోసమే కాంగ్రెస్ నాయకులు చెప్పిన విధంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నారని విమర్శించారు. పేదలకు న్యాయం చేయకపోతే పేదల పక్షాన ఉండి ఉద్యమం చేయక తప్పదని హెచ్చరించారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన డి.ఎస్.పి

- డీఎస్పీని సన్మానించిన దేవాదాయశాఖ అధికారి శేఖర్ గౌడ్, చైర్మన్ నవీన్ రెడ్డి
- భక్తుల రద్దీని బట్టి వాహనాల పార్కింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలి
- తాండూరు డిఎస్పి బాలకృష్ణారెడ్డి





**తాండూర్ మే 13 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం కొత్లాపూర్ గ్రామ శివారులో వెలిసిన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయాన్ని తాండూరు డిఎస్పి బాలకృష్ణ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా కరన్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి తో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రతి ఒక్క పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ నవీన్ రెడ్డి, దేవదర్శక అధికారి శేఖర్ గౌడ్ డి.ఎస్.పి బాలకృష్ణ రెడ్డి ఎస్సై విఠల్ రెడ్డి, కర్ణాటక రాష్ట్ర ప్రజాప్రతినిధులను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం డిఎస్పి బాలకృష్ణారెడ్డి జాతర ఉత్సవాలను పురస్కరించుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాటు చేయడంతో పాటు సీసీ కెమెరాల ఏర్పాటుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా దేవదాయ శాఖ అధికారి శేఖర్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఏటా నెల రోజులపాటు జరిగే ఈ జాతర ఉత్సవాలకు తాండూరు నియోజకవర్గంతో పాటు తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్ర ప్రదేశ్ తదితర ప్రాంతాల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలి వస్తారని చెప్పారు. అమ్మవారి జాతర ఉత్సవాలకు వచ్చే భక్తులకు మౌలిక సదుపాయాలతో పాటు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భక్తులు బస చేసేందుకు ఏర్పాట్లు కూడా చేశామన్నారు. ఈ నెల 30న రథోత్సవం, షీ డే కార్యక్రమం అత్యంత ప్రాముఖ్యమైనది అని చెప్పారు. జాతర ఉత్సవాలను పురస్కరించుకొని కర్ణాటక రాష్ట్ర మాజీ మంత్రి అరవింద్ లింబావళి సహాయ సహకారాలతో దేవాలయ అభివృద్ధికి కావలసిన ఏర్పాట్లతో పాటు ఆలయ ప్రాంగణం వద్ద 16 సీసీ కెమెరాలు కొత్లాపూర్ గ్రామంలో కూడా 10 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు ఆర్థిక సహాయం అందించారన్నారు. కర్ణాటక రాష్ట్ర మాజీ మంత్రి అరవింద్ లింబావళి సన్నిహితులు మంగళవారం రోజు దేవాలయానికి చేరుకొని ఎస్సై విఠల్ రెడ్డితో పాటు సీసీ కెమెరాల ఏర్పాటు గురించి చర్చించారని వివరించారు . ఇటి కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

# భూగర్భ నీటి మట్టం పెరగాలంటే వర్షపు నీటిని ఇంకుడు గుంతల్లో నింపాలి

## ప్రతి ఇంటికి ఇంకుడు గుంత ఉండేలా ప్రభుత్వం కఠిన నిబంధనలు పెట్టాలి : కోలా రవీందర్ ముదిరాజ



**కుత్బుల్లాపూర్ మే 13(ప్రజా జ్యోతి) :** 20 సంవత్స రాల క్రితం తన ఇంటిలోని ఇంకుడు గుంతను పునః నిర్మాణంలో భాగంగా ఇసుక, కంకరతోనింపు తున్న రవీందర్ ముదిరాజ్ భవిష్యత్తులో వర్షపు నీరే జీవనాధారం కావున ఇంకుడు గుంత ఉంటేనే రిజిస్ట్రేషన్ చేసే విధంగా సంబంధిత శాఖకు ఆదేశాలు ఇవ్వండి లేఔట్‌లు చేసేవారు తప్పనిసరిగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేస్తేనే వారికి హెచ్ఎండిఏ అనుమతి ఇవ్వాలని సామాజిక,పర్యావరణ రక్షకుడు కోలా రవీందర్ ముదిరాజ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో 3000 అడుగులు వేసిన మూడు చుక్కల నీరు రాని పరిస్థితి కలుగుతుందని కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి ఉన్న చెరువుల పూడికలు తీసి లోతు పెంచాలని, ఇంకుడు గుంత ఉంటేనే మెట్రో వాటర్ వర్క్స్ శాఖ నీరు పంపే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలి,తదుపరి ప్రతి ఒక్కరు కూడా ఇంకుడు గుంత తీసే విధంగా అవగాహన కల్పించాలని రవీందర్ ముదిరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంట్లో ఇంకుడు గుంతలు పునరుద్ధరిస్తున్న పర్యావరణ ప్రేమికుడు సామాజిక కార్యకర్త కోలా రవీంద్ర ముదిరాజ్ తన ఇంట్లో 20 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన నూతనంగా కంకర ఇసుకతో పునః నిర్మాణం చేసి ఆదర్శనంగా నిలిచారు.. ఈ సందర్భంగా రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ నగరం అంతా సీసీ రోడ్లు మయం వర్షం పడితే భూమిలోకి నీరు పోయే పరిస్థితి లేదు కావున ఉన్న చెరువులు కొన్ని మాయమైన వున్నా చెరువులలో ప్లాస్టిక్ చేరి వర్షపు నీరు ఇంకాకుండా గిన్నెలా ఉన్నా చెరువులలో ఉన్న పూడికను తొలగించి లోతు చేసినట్లయితే భూగర్భ జలాలు పెరుగుతాయని, మరియు ఇళ్ల రిజిస్ట్రేషన్, ప్లాట్ల రిజిస్ట్రేషన్ కానీ ఇంకుడు గుంతలు ఉంటేనే రిజిస్ట్రేషన్ చేసే విధంగా ప్రభుత్వం ఉత్తర్వులను సవరించాలని నూతనంగా ప్లాటింగ్ చేసేవారు తప్పనిసరిగా ఇంకుడు గుంత ఉంటేనే లేవటకు హెచ్ఎండిఏ అనుమతి ఇవ్వాలని ఆయన అన్నారు.

**సామజిక బాధ్యతగా ఇంకుడు గుంతలు నిర్మాణచేయాలి : రవీందర్ ముదిరాజ్**

ఇంకుడు గుంతల నిర్మాణ కార్యక్రమాన్ని వ్యక్తి గతంగానే కాకుండా సామాజిక పరంగా కూడా భారీ ఎత్తున చేపట్ట గలిగితే సరైన ప్రతి ఫలము పొందగలరని, వర్షపు నీటిని వృధాగా పోనీయకుండా ఎక్కడికక్కడ ఆ జలాలను ఇంకుడు గుంతల లోనికి చేర్చగలిగితే భూగర్భ జల మట్టం పెరగడానికి ఎంతగానో దోహదపడతాయని రవీందర్ ముదిరాజ్ అన్నారు. ఆరుబయట, ఇళ్ల ప్రహరీ లోపల, బోర్ల చుట్టు పక్కల ఇంకుడు గుంటల నిర్మాణం చేపడితే భూగర్భ జలం పెరుగుతుంది. ఏటేటా తగ్గిపోతున్న భూగర్భ జలమట్టం వృద్ధికి ఇంకుడు గుంటలే శరణ్యం. వీటి నిర్మాణానికి చాలా తక్కువ ఖర్చు అవుతుంది. వీటిని నిర్మించి వృథా నీటిని వాటిలోకి పంపించడం ద్వారా ఆ ప్రాంతాల్లో భూగర్భ జలమట్టం పెంపొందించుకోవచ్చు. ఇంకుడు గుంటలు నిర్మించినందున ఆ చుట్టు ప్రక్కల పడిన వృధాగా పోయే వర్షపు నీరు ఆ గుంటలో చేరి భూగర్భ జల మట్టము పెరిగి ఇదివరకు ఎండిపోయిన గొట్టపు బావులు తిరిగి జలసిరితో నిండిన సందర్భాలు అనేకం ఉన్నాయని రవీందర్ ముదిరాజ్ కోరారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే పంపిణీ చేయాలి

- సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు అతిమేల మాణిక్.
- అర్హులైన లబ్ధిదారులకు రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా సబ్సిడీ లోన్లు మంజూరు చేయాలి, సిబిల్ స్కోర్‌ను తొలగించాలి



**కల్ ర్. 13.మే. ప్రజా జ్యోతి :** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మండల కేంద్రాలలో గ్రామాల్లో అరులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే చేయాలని, సిబిల్ స్కోర్ లేకుండా రాజీవ్ యువ వికాస్ పథకం సబ్సిడీ లోన్లు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. నారాయణఖేడ్ లో సిపిఎం పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా అతిమేల మానిక్ హాజరై మాట్లాడుతూ నారాయణఖేడ్ మండలం జూకల్ గ్రామ శివారులో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తయినప్పటికీ లబ్ధిదారులకు పంపిణీ చేయకపోవడంతో నిరుపయోగంగా మారినాయని అన్నారు.. కొన్ని నిర్మాణ దశలోని ఆగిపోయినాయని అన్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిరుపయోగం ఉండడం అంటే ప్రజాధనం వృధా కావడమే అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించినప్పటికీ వాటిని పంపిణీ చేయలేదు ప్రభుత్వం మరి కాంగ్రెస్ ఏర్పడి సంవత్సరం ఆరు నెలలు దాటింది అయినా పూర్తి అయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ చేయక పోవడం గాని .సగం నిర్మాణంలో ఆగిపోయిన ఇళ్లను పూర్తి చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు.. అర్హులైన లబ్ధిదారులకు వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలని, నిర్మాణంలో ఆగిపోయిన వాటిని పూర్తిచేసి లబ్ధిదారులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పేదలను సమీకరించి ఆక్రమిస్తామని ప్రభుత్వం హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ లోన్ ఇవ్వడానికి రాజీవ్ యువ వికాస్ పథకం ప్రవేశపెట్టిందని.. ఆంక్షలు పెట్టడంతో యువకులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు బ్యాంకు లావాదేవీలు మంచిగా ఉంటేనే లోన్లు మంజూరు చేయాలని సిబిల్ స్కోర్ పెట్టింది. దీంతో యువకులకు తీవ్ర నష్టం చేస్తుందని అన్నారు సిబిల్ స్కోర్ తొలగించాలని డిమాండ్ చేశారు.. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం నారాయణ ఇచ్చాడు ఏరియా కమిటీ కార్యదర్శి ఎన్ రమేష్ నాయకులు నర్సింలు సంతోష్ , ప్రవీణ్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బి కాన్సిరాం, అరుణ్, గణపతి, రాములు, బాబురావు మైపాల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 20న కార్మిక వ్యతిరేక చట్టాలకు నిరసనగా దేశవ్యాప్త సమ్మె

## – తాండూర్ మున్సిపల్ కమిషనర్‌కి సమ్మె నోటీస్ అందజేసిన కార్మిక సంఘాలు



**తాండూర్ మే 13 ప్రజా జ్యోతి :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వము తీసుకు వచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలకు నిరసనగా ఈ నెల 20న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ కార్మిక సంఘాల ద్వారా పిలుపునిచ్చారు. ఎన్నో ఏండ్లుగా పోరాటం చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను నీరు గార్చే విధంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిదంగా మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ 26 వేల రూపాయలు ఇవ్వాలని కోరారు. ప్రతి నెల 5వ తేదీన వేతనాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి వెంకట్, వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్, ఉపాధ్యక్షుడు ప్రకాష్, బలరాం, నర్సిములు, మున్సిపల్ కార్మికులు నిర్మల, జయమ్మ, మైసప్ప, మాణిక్యం, శంకర్, హన్మంతు, లాలప్ప తదితరులు పాల్గొన్నారు.

# సిసి కెమెరాల నిఘాలో శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం

## – 16 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశాం – దేవాదాయ శాఖ అధికారి శేఖర్ గౌడ్





**తాండూర్ మే 13 ప్రజాజ్యోతి :** నెల రోజులపాటు జరిగే శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాలనుపురస్కరించుకొని ఆలయ ప్రాంగణంతో పాటు పరిసర ప్రాంతాలపై నిఘా పెట్టే విధంగా 16 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని దేవాదాయ శాఖ అధికారి శేఖర్ గౌడ్ చెప్పారు. నిత్యం దైవ దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఆటంకాలు ఏర్పడకుండా ఉండేందుకు గాను తగు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు 24 గంటల పాటు సీసీ కెమెరాల నిఘా ఉండేలా గున చర్యలు తీసుకున్నామని చెప్పారు. అనునిత్యం అపరిచితుల కదలికలను గమనించే విధంగా సీసీ కెమెరాలను అమర్చామని చెప్పారు. సీసీ కెమెరాల పనితీరును ఎప్పటికప్పుడు పరిశీలించేందుకు దేవాదాయ శాఖ కార్యాలయంలో కంట్రోలింగ్ వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. అంతేకాకుండా భక్తులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా వాలంటీర్లతో సహాయంతో పాటుగా కరన్ కోట్ పోలీసు వారి సహకారం నిరంతరాయంగా ఉంటుందన్నారు.

# ఆపదలోను వెల్లివిరిసిన స్నేహ బంధం

- మృతినొందిన స్నేహితుని కుటుంబానికి స్నేహితుల అండ
- రూ.లక్ష ఏడువేల ఆర్థిక సాయం అందజేత
- మేమున్నామంటూ కుటుంబానికి భరోసానిచ్చిన స్నేహం



**యాచారం, మే 13 (ప్రజాజ్యోతి):** నల్లవెల్లిలో స్నేహబంధం వెల్లివిరిసింది. ఆపదలో మేమున్నామంటూ మృతి చెందిన స్నేహితుడి కుటుంబానికి స్నేహితులు అండగా నిలిచారు. ఆనందంలోనే కాదు ఆపదలోను మేమున్నామంటూ కుటుంబానికి భరోసా ఇచ్చింది స్నేహం. ఈ నెల 2న ఓఆర్ఆర్ పై జరిగిన రోడ్డు ప్రమాదంలో దండుగుల తిరుమలేష్ మృతిచెందాడు. 2009 – 10 ఎస్ఎస్సి బ్యాచ్ కు చెందిన మృతుని పూర్వ స్నేహితులు మంగళవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చి ధైర్యపర్చారు. మృతుని కుటుంబాన్ని ఎలాగైనా ఆదుకోవాలన్న సంకల్పంతో కుటుంబానికి ఆదరణగా ఉండేలా వారంతా కలిసి పోగు చేసిన రూ. లక్ష ఏడువేల ఆర్థిక సాయం అందజేశారు. తిరుమలేష్ అకాల మరణం కుటుంబానికి తీరని లోటని ఒక మంచి మిత్రుని కోల్పోయామని అన్నారు. కుటుంబానికి స్నేహితులతో పాటు టీచర్లు కూడా తమ వంతు సహకారం అందించారని పేర్కొన్నారు. స్నేహితులకు కుటుంబీకులు కృతజ్ఞతలు తెలిపారు.


# నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి చొరవతో పనులు ప్రారంభం



**కుత్బుల్లాపూర్ మే 13(ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ లో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది గురవడంతో బస్తి వాసులు గత నెల కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకు రాగ సదురు కమీషనర్ తో మాట్లాడి స్పెషల్ ఫండ్స్ ద్వారా మంజూరు చేయించి ఈరోజు డ్రైనేజీ పనులను ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం బస్తి వాసులు హర్షం వ్యక్తం చేస్తూ హన్మంతన్నకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలోన్ ఎంసి జనరల్ సెక్రటరీ కోలన్ జీవన్ రెడ్డి, డివిజన్ టి సాయి రాజ్, శ్రీనివాస్ గౌడ్, మేడ్చల్–మల్కాజ్గిరి యూత్ కాంగ్రెస్ సెక్రటరీ ఏరోళ్ల విష్ణు, శ్రీశైలం, వీరేష్, గంగాధర్, ఎండి ఫరీద్, ఎండి అలీ, ఎండి ముజుబ్, కాబ్రల్, లక్ష్మి నారాయణ, రామ, నవ్య, చిన్న సాయిలు పాల్గొన్నారు.

# మిగిలిపోయిన అభివృద్ధి పనులను త్వరలోనే చేపడుతాం

## – బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వినతి



**కుత్బుల్లాపూర్ మే 13(ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద 130 –సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలనీ వాసులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కలిసి కాలనీలో మిగిలిపోయి ఉన్న సీసీ రోడ్డు పనులను పూర్తిచేయాలని కోరారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... సుభాష్ నగర్ డివిజన్ లోని అన్నీ కాలనీలలో అభివృద్ధి పనులను దాదాపు పూర్తిచేశామని, ఇంకా ఏమైనా మిగిలిపోయి ఉంటే ప్రణాళికలు రూపొందింపచేసి త్వరలోనే చేపడుతామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు కుమ్మరి చందు, భీమ్ రాజ్, మస్తాన్, గిరి, మున్నా, మహేష్, రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గోదాం నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల ,మే 13,(ప్రజాజ్యోతి)
జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ గ్రామంలో 13 కోట్ల 38 లక్షలతో 20వేల మెట్రిక్ టన్నుల గోదాం నిర్మాణానికి శంకుస్థాపన



చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల్ నాగేశ్వరరావు. ఈ కార్యక్రమంలో గిడ్డంగుల డిఈ శ్రీనివాస్ ఎమ్మార్వో శ్రీనివాస్ మాజీ మున్సిపల్ చైర్మన్ గిరినాగభూషణం నాయకులు నక్కల రవీందర్ రెడ్డి సదాశివ రావు గడ్డం నారాయణ రెడ్డి చెరుకు జాన్
అంకం సతీష్ మహేశ్వర్ రావు గిద్దె శంకర్ నారాయణ గౌడ్ బోనగిరినారాయణ
రాజ గౌడ్ చిరనరేష్ దుమాల రాజ్ కుమార్ సత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి ములసపుమహేష్ కత్రోజ్ గిరి అధికారులు రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపితే జరిమానా, జైలు తప్పదు

### ఎమద్యం సేవించి వాహనం నడిపిన కేసులో ఒకరికి నాలుగు రోజులు జైలు శిక్ష

జగిత్యాల,మే 13, (ప్రజాజ్యోతి)
జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ సూచనల మేరకు ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేష్ తమ సిబ్బందితో కలిసి సోమవారం రాత్రి గోవింద పల్లె చౌరస్తాలో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్న సమయంలో బసంత్ ఠాకూర్ , తండ్రి: బల్ సింగ్ వయస్సు: 29సంవత్సరాలు ,బస్తర్ ,ఛత్తీస్గఢ్ అను వ్యక్తి 550ఎంజి/100ఎంల్ ఆల్కహాల్ స్థాయి ద్వారా పట్టుబడగా అతని పై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసి స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ జి. కరుణాకర్ ముందు హాజరుపరుచగ అతనికి నాలుగు రోజులు జైలు శిక్ష విధించారు. ట్రాఫిక్ ఎస్.ఐ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వలన వారు ప్రమాదాలను ఎదుర్కొనడమే కాకుండా ఇతరుల ప్రాణాలకు హాని కలిగించడం జరుగుతుంది, కావున దీనిని తీవ్రంగా పరిగణిస్తూ అందరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వాహనాలు నడపాలని సూచించారు.

## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేద్దాం

### జిల్లా( ఏఐటీయూసీ) మున్సిపల్ సంఘం యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎండి ఉస్మాన్

మెట్ పల్లి ప్రతినిధి, మే 13,ప్రజా జ్యోతి:
భారతదేశ వ్యాప్తంగా మే 20 తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని మంగళవారం మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ టి మోహన్ కి జగిత్యాల జిల్లా మున్సిపల్ సంఘం(ఏఐటీయూసీ)





ప్రధాన కార్యదర్శి ఎండి ఉస్మాన్ సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది. అనంతరం వాల్ పోస్టర్లు విడుదల చేసినారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు 102 సంవత్సరాల నుండి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను, కార్మికుల హక్కులను రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలలో 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్లు తెచ్చి కార్మికుల హక్కులను కాల రాస్తున్నది కేంద్ర ప్రభుత్వం, కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలతో 47 కోట్ల మందికి నష్టం కలుగుతున్న సందర్భంలో భారతదేశంలో ఇప్పటికే 27 సార్లు సమ్మెలు చేసి 4 కోడ్లు అమలు కాకుండా ఆపడం జరిగింది. బిజెపి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావడంతో మళ్లీ 4కోడ్లు అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని అందులో భాగంగా దేశవ్యాప్తంగా మే 20 న సార్వత్రిక సమ్మెను జయప్రదం చెయ్యాలన్నారు. కార్మికులందరూ మే 20 రోజు జరిగే ఒక రోజు దేశ వ్యాప్త సమ్మెలో కార్మికులందరూ పాల్గొనేందుకు సహకరించాలని కమిషనర్ ని కోరడం జరిగింది. శాంతియుతంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు అవకాశం లేకుండా సమ్మె చేస్తామని ముందస్తు సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బర్ల లక్ష్మణ్ మున్సిపల్ కార్మికులు ఏఐటీయూసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అదనపునిధుల మంజూరి కి ఎమ్మెల్యే హామీ

### వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

చొప్పదండి, మే 13(ప్రజా జ్యోతి):
చొప్పదండి జెడ్ పి హెచ్ ఎస్(బాలురు) కాంపౌండ్ వాల్, వాకింగ్ ట్రాక్ పనులకు అదనపు నిధులు కేటాయిస్తానని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హామీ ఇచ్చినట్లు వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం తెలిపారు. ప్రస్తుతం 18 లక్షల రూపాయలు నిధులు కేటాయించినందుకు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలుపుతూ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వాకర్స్ అసోసియేషన్ కార్యవర్గాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు తాటిపల్లి అంజయ్య, సభ్యులు దండే లింగన్న, దూస రాము, హనుమంత రెడ్డి, మండల కాంగ్రెస్



అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాసరెడ్డి, నాయకులు పెరుమాళ్ళ గంగయ్య, పద్మాకర్ రెడ్డి, గుర్రం రాజేందర్ రెడ్డి, దండే సత్యానందం తదితరులు పాల్గొన్నారు.

## పోషకాల పండు ఔషధాలు మెండు

- షుగర్ వ్యాధిగ్రస్తులకు ఆరోగ్యమైన పండు
- ఇది ఒక వేసవి కాలంలో మాత్రమే లభించే పండు
- ప్రకృతి సహజసిద్ధంగా లభించే పండులో అల్ల నేరేడు పండు ప్రథమం

జగిత్యాల,మే 13, (ప్రజాజ్యోతి)
వేసవి కాలంలో మాత్రమే దొరికే అల్లనరేడి పండ్లు
పోషక విలువల్లో రారాజు నేరేడు పండు. నేరేడు పండ్లు తినడంతో మధుమేహానికి చెక్ పెట్టుకోవచ్చు. ప్రకృతి సహజ సిద్ధంగా లభించే పండ్లలో నల్ల నేరేడు పండు ఒకటి. మనిషి శరీరానికి కావాల్సిన పోషక విలువలు అందిస్తుంది. కాలానుగుణంగా (వేసవి, చలి, వర్షాకాలం) తదితర కాలాల్లో వచ్చే పండ్లను మనిషి తప్పక తీసుకోవాలి. అప్పుడే మానవ శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. సమతుల ఆహారం తీసుకోక పోవడం వల్లనే అనారోగ్యం పాలవుతూ వైద్యుల దగ్గరకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.



నేరేడు మొక్కలు దొరికే ప్రదేశాలు:
ఆశ్వరావు పేట, హిందూపురం, మదనపల్లి నేరేడు మొక్కలు లభిస్తాయి.
నేరేడులో మంచి రకాలు:
1. కొంకన్ బహుడోలి
2. నరేంద్ర జామూన్
3. రాజేంద్ర జామూన్
4. గోమా ప్రియాంక

సాధారణంగా నేరేడు మొక్క నాటిన తరువాత నాలుగు సంవత్సరాల తర్వాత పంట వస్తుంది. 6 సంవత్సరాల నుంచి పంట దిగుబడి ఎక్కువగా వస్తుంది. ఒక చెట్టుకు 30 నుంచి 90 కిలోల దాకా పంట వస్తుంది. ఇది వగరు, తీపి, కలిగి వుంటాయి. ఇందులో కొంకన్ బహుడోలి రకం పండుకు లావు కండ కలిగి ఉంటుంది. మాగిన తర్వాత ఇది రెండు మూడు రోజులు నిల్వ



వుంటుంది.
నేరేడు పండు ఆయుర్వేదిక్‌లో జంబు, మహా ఫలము అని అంటారు.
ఇది ఆరోగ్యానికి అన్ని విధాలుగా ఉపయోగపడుతుంది.
నేరేడు పండులో ఔషధ గుణాలు చాలా
1. జీర్ణ శక్తిని ప్రేరేపిస్తుంది
2. కాలేయం పని తీరును మెరుగు పరుస్తుంది.
3. యాంటీ ఇన్‌ఫ్లేమేటరీ గుణాలు కలిగి ఉంటుంది.
4. ఈ పండులో కషాయం, ఆమ్ల, మధుర రసాలు కలిగి ఉంటుంది.

నేరేడు పండు ఏ ఏ వ్యాధులకు ఉపయోగపడుతుంది
ఆకలి లేకపోవడం, అజీర్తి, కడుపునొప్పి, మలద్వారం నుంచి రక్త స్రావం, క్యాన్సర్, వాంతులు, విరేచనాలు, స్త్రీ వ్యాధులకు, గుండె సంబంధ వ్యాధులకు, చక్కెర వ్యాధి మొదలైన వాటికి మంచి ఔషధంగా పనిచేస్తుంది.
నేరేడు పండు విత్తనాలు డయాబెటిస్, కొలెస్ట్రాల్, గ్రైకోసూరియా, ఉదర అల్సర్‌లు, ప్లీహ వ్యాధులకు ఉపయోగపడుతుంది. అలాగే నేరేడు పండు మానవుని శరీరంలోని రక్తాన్ని శుద్ధి చేస్తుంది. దీనిని సైనోకాక్స్ అంటారు. ఇది సీజన్‌లో మాత్రమే కాస్తుంది. నేరేడు చెట్టు మొత్తం దాని బెరడు, ఆకులు కూడా ఔషద గుణాలు కలిగి ఉంటాయి. సోడియం, పొటాషియం, మేగ్నిషియం, కాల్షియం, విటమిన్ ఏ, విటమిన్ బి, విటమిన్ బి2, విటమిన్ బి3, విటమిన్ బి9, విటమిన్ సి, పుష్కలంగా ఉంటాయి. ఇందులో మెగ్నీషియం (మాంగనీసు) వుంటుంది. ఇందులో కొవ్వు పదార్థం ఉండదు. అందుచేత గ్లూకోజ్ లెవెల్స్ పెరగవు. ఈ పండు తినడం వలన మూత్ర సంబంధ మధుమేహ, హైపోటెన్షన్ వంటి వ్యాధులు దరిచేరవు. ఇందులో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉండడం వల్ల క్యాన్సర్ వంటి వ్యాధులను అరికట్టే శక్తి ఉంటుంది. ఇందులోని మైసెమినోస్ అనే పదార్థం వల్ల లెవల్స్ చాలా వరకు క్రమబద్ధీకరించబడతాయి. ఈ సీజన్‌లో ప్రతి మనిషి రోజుకు కనీసం నాలుగు పండ్లు తినడం మంచిది.

## చెట్లు కూలితే కానీ కదలరా?

### పొంచి ఉన్న ప్రమాదం
### కూలెందుకు సిద్ధంగా ఉన్న వృక్షాలు



జగిత్యాల్ టౌన్,మే 13, (ప్రజాజ్యోతి)
జగిత్యాల పట్టణంలోని స్థానిక బీటుబజార్ రహదారి ప్రక్కన వృక్షాలు ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. చిన్నపాటి గాలి దుమారానికే విరిగిపడే పరిస్థితిలో ఆ చెట్లు ఉన్నాయి. అసలే ముందు వచ్చేది అసలే ముందు ఉంది వర్షా కాలం ఎప్పుడూ చెట్లు పడిపోతాయోనని ఆ చుట్టుపక్కల ఉండే ప్రజలు అలాగే ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. ఎప్పుడు ఏ క్షణాన కులుతాయో తెలియని పరిస్థితి ఈ రహదారి లో ప్రతి రోజు ప్రయాణించే వాహనదారులు ప్రయాణికులు బిక్కుబిక్కుమంటూ అర చేతిలో ప్రాణాలు పెట్టుకొని రాకపోకలు సాగిస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు వాటి పై శ్రద్ధ వహించి వాటిని కాపాడాలని కోరుతున్నారు. ఏదైనా జరగరానిది జరిగితే ఎవరూ బాధ్యత వహిస్తారని ప్రజలు గుసగుసలాడుతున్నారు. ఈ చెట్లు సంబందిత అధికారుల కు కన్పించడం లేదా. చెట్లు కూలితే గాని పట్టించుకోరా? అని మండిపడుతున్నారు. నిత్యం రద్దీగా ఉండి వేలాది వాహనాలు వెళుతుంటాయి. ఈ చెట్ల ప్రక్కనే త్వరలో నూతనంగా ప్రారంభం అయ్యే సమీకృత మార్కెట్ ఉంది. చెట్లు నేలకొరిగితే భారీ నష్టం వాటిల్లుతుంది. ఇప్పటికైనా అధికారులు ప్రమాదానికి పొంచి ఉన్న చెట్లను కాపాడాలని స్థానిక ప్రజలు వేడుకుంటున్నారు.

## జగిత్యాల జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన పాలిసెట్ ఎగ్జామ్స్ 2025

జగిత్యాల, మే 13,(ప్రజాజ్యోతి)
2025 ఎంట్రెన్స్ పరీక్ష జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఆరు పరీక్షా కేంద్రాలు కోరుట్ల పట్టణంలోని ఐదు



పరీక్షా కేంద్రాలలో నిర్వహించిన పాలిసెట్ 2025 ప్రవేశ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని అధికారులు తెలియజేశారు. జగిత్యాల జిల్లాలోని జగిత్యాల పట్టణంలో 2190 విద్యార్థులకు గాను 2085 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని 95.2 శాతం గాను హాజరయ్యారని దాంతోపాటుగా కోరుట్ల పట్టణం కేంద్రంలో ఐదు పరీక్ష కేంద్రాలలో 1330 విద్యార్థులకు గాను 1253 విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని కోరుట్ల పట్టణంలో 94.21 శాతం హాజరయ్యారని జగిత్యాల జిల్లా కోఆర్డినేటర్ ప్రొఫెసర్ అరిగల అశోక్ తెలియజేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో మొత్తం పాలీసెట్ పరీక్షకు అలర్ట్ అయిన విద్యార్థుల సంఖ్య 3520 కి గాను 3338 మంది విద్యార్థులు హాజరై 94.8% గాను పరీక్షకు హాజరయ్యారని ప్రొఫెసర్ అరిగేలా అశోక్ పేర్కొన్నారు, జగిత్యాల జిల్లా కేంద్రంలో సహా కోఆర్డినేటర్ గా సమన్వయకర్తగా డాక్టర్ జివిఆర్ సాయి మధుకర్, అసిస్టెంట్ సమన్వయకర్తగా డాక్టర్ పదాల తిరుపతి ప్రతీక రూట్ అధికారులుగా డాక్టర్ జి చంద్రయ్య డాక్టర్ కోలగాని మహేష్, ఎస్ కె ఎన్ ఆర్ పరీక్ష కేంద్రంలో పరిశీలకులుగా డాక్టర్ ఆర్ దశరథం విధులు నిర్వహించారు, వీరితోపాటు టెక్నికల్ సాంకేతిక విభాగంలో ఎం గణేష్ ముఖ్య భూమిక పోషించారని వారు పేర్కొన్నారు. ఈ పరీక్ష ప్రశాంతంగా నిర్వహణలో పాల్గొన్న అధికార గణాంకానికి ముఖ్యంగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అడిషనల్ కలెక్టర్స్ కలెక్టరేట్ సిబ్బందికి రెవెన్యూ సిబ్బందికి పోలీసు సిబ్బందికి ఆరోగ్యశాఖ వారికి విద్యుత్ శాఖ వారికి విద్యాశాఖ వారికి మున్సిపల్ అధికారులకి సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు. కోరుట్ల పట్టణ రీజనల్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ విజయమోహన్ కి పాలీసెట్ అధికార సిబ్బందికి జగిత్యాల జిల్లా లో విధులు నిర్వహించిన రాష్ట్ర ప్రత్యేక పరిశీలకులు డాక్టర్ సిహెచ్ యాదయ్య కి వివిధ పరీక్షా కేంద్రాల చీఫ్ సూపర్డెంట్లకు జాయింట్ చీఫ్ సూపర్నర్లకు అడిషనల్ చీఫ్ సూపర్డెంట్ లకు రూట్ ఆఫీసర్లకు ప్రత్యేక ధన్యవాదాలు ప్రొఫెసర్ అరిగేలా అశోక్ తెలియజేశారు.

## భూ భారతి రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### కలెక్టర్ పమేలా సత్పతి
### దుద్దెనపల్లి, బొమ్మకల్ లో భూభారతి రెవెన్యూ సదస్సుల పరిశీలన

కరీంనగర్ బ్యూరో, మే 13, (ప్రజాజ్యోతి)
భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా పైలట్ మండలం



సైదాపూర్ లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. భూ భారతి పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సులలో భాగంగా సైదాపూర్ మండలం దుద్దెనపల్లి గ్రామపంచాయతీ భవనంలో, బొమ్మకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులకు కలెక్టర్ హాజరయ్యారు. రైతులు, ప్రజలతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంపై రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే అన్ని మండలాల్లో నూతన చట్టం గురించి అవగాహన కల్పించామని గుర్తు చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సైదాపూర్ మండలాన్ని పైలెట్ ప్రాతిపదికన ఎంపిక చేసి గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ రెవెన్యూ సదస్సుల్లో భూ రికార్డులలో పేరు తప్పులు,విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్-బి లో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. భూభారతి కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువులోపు భూ సమస్యలు పరిష్కరిస్తారని తెలిపారు. వివిధ కారణాల వల్ల రెవెన్యూ సదస్సులో అర్జీలు సమర్పించే అవకాశం లభించని వారు తరువాత కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, అధికారులు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. క్షేత్రస్థాయి పరిశీలన, విచారణ కోసం వచ్చే రెవెన్యూ బృందాలకు సహకరించాలని కలెక్టర్ కోరారు. భూ సమస్యలను పరిష్కరించుకుని, భూ వివాదాలు లేని గ్రామాలుగా పల్లెలను తీర్చిదిద్దుకోవాలని సూచించారు. పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్న రెవెన్యూ సదస్సులను మండలంలోని అన్ని గ్రామాల రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సైదాపూర్ లోని రెవెన్యూ గ్రామాలలో ఈ నెల 20 వ తేదీ వరకు సదస్సులు పూర్తయ్యాక, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని మిగతా అన్ని మండలాలలో రెవెన్యూ గ్రామాల వారీగా సదస్సులు నిర్వహిస్తామని అన్నారు.
సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ, సత్వర పరిష్కారానికి అనువుగా ఉన్న వాటిని వేరుగా నమోదు చేసి రెవెన్యూ సదస్సులో ముగిసేలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మీ సేవా, ఆన్లైన్లో నమోదు చేయాల్సిన అవసరం ఉంటే రైతులకు సహకరించి నమోదు అయ్యేట్టుగా చూడాలని తెలిపారు. సదస్సులో హుజూరాబాద్ ఆర్డీవో రమేష్ బాబు, తహసిల్దార్లు కనకయ్య, శ్రీనివాస్, రెవిన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించిన సెస్ వైస్ చైర్మన్

కోనరావుపేట: మే.13(ప్రజా జ్యోతి)
మలకపేట గ్రామంలో రైతులకు విద్యుత్ సరఫరా అంతరాయం కలిగి ఇబ్బంది పడుతున్నారని సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి నూతనంగా





ట్రాన్స్ఫార్మర్లు ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు విద్యుత్ సరఫరా లో అంతరాయం లేకుండా సహకరిస్తానని అన్నారు ఇందులో సెస్ ఏఈ దివ్య లైన్ ఇన్స్పెక్టర్ వైకుంఠం రైతులు పుట్టయ్య పరుశరాములు లక్ష్మీనారాయణ శ్రీనివాస్ మల్లయ్య దేవయ్య సెస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దళిత బంధు నిధులు కోసం కలెక్టర్ కి వినతి

- లబ్ధిదారుల ఖాతాల్లో ఉన్న ఫ్రీజ్‌ను తక్షణమే ఎత్తివేయాలి
- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

జమ్మికుంట, మే12( ప్రజాజ్యోతి ):
హుజురాబాద్ నియోజకవర్గంలో మిగిలిన 5,000 దళిత బంధు లబ్ధిదారులకు వెంటనే రెండవ విడత



నిధులు విడుదల చేయాలని కలెక్టర్ పమేలా సత్పాతి కి వినతిపత్రం ను ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... దళిత బంధు లబ్దిదారుల ఖాతాల్లో డబ్బులు జమ అయినప్పటికీ వాటిని ఫ్రీజ్ చేసి ఉంచడమే వారి కుటుంబాల ఆర్థిక స్థితిని దెబ్బతీసిందని అన్నారు. ఇప్పటికైనా రెండో విడత నిధులను లబ్ధిదారులకు విడుదల చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిన దళిత బంధు పథకాన్ని ప్రారంభించిన తెలంగాణ తొలి సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు.. హుజురాబాద్ నియోజకవర్గానికి ఈ పథకం కింద 18,000 లబ్ధిదారులకు రూ.10 లక్షల చొప్పున మంజూరు చేసిన నిధులు ఒక దిశగా మార్గదర్శకంగా నిలిచాయి. ఇప్పటివరకు 13,000 మందికి నిధులు విడుదలై, వారు తమ యూనిట్లను విజయవంతంగా అమలు చేసుకున్నారు. రెండవ విడుత నిధుల విడుదలకు ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసినా, ఇప్పటికీ ఒక్క లబ్ధిదారుడికీ నిధులు విడుదల కాలేదు. ప్రభుత్వంపై అదనపు భారం లేకుండా ఇప్పటికే జమ అయిన ఈ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు..

## ఖనిలో 18న మెగాజాబ్ మేళా

- హాజరు కానున్న 100కంపెనీల ప్రతినిధులు
- పెద్దపల్లి,మంచిర్యాల జిల్లాల యువత సద్వినియోగం చేసుకోవాలి
- సింగరేణి ఆర్జీ వన్ జీఎం లలిత్ కుమార్

గోదావరిఖని , మే 13 (ప్రజా జ్యోతి)
గోదావరిఖనిలోని సింగరేణి కమ్యూనిటీ హాలులో ఈనెల 18న మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఆర్జీవన్ జీఎం డి.లలిత్ కుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక జీఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే సంకల్పంతో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలు,సింగరేణి చైర్మన్ అండ్ ఎండి ఎన్.బలరాం సూచనలతో ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నామని,ఐటి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సహకారంతో




ఆర్జీ1,2,3 ఏరియాల తో పాటు పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల నిరుద్యోగ యువతీ,యువకులకు కోసం మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్ కు చెందిన నోబుల్ ఎడ్యుకేషనల్ ఎంపవర్మెంట్ సొసైటీ సౌజన్యంతో నిర్వహిస్తున్న జాబ్ మేళాకు 100 కంపెనీలు ముందుకు వచ్చాయని,ఐటీ హార్డ్ వేర్,రిటైల్,హాస్పిటల్ డ్యూటీ,సెక్యూరిటీ జాబ్స్ హైదరాబాద్ లో ఇవ్వనున్నట్లు జీఎం వెల్లడించారు. 7వ తరగతి నుండి పోస్ట్ గ్రాడ్యుయేట్ వరకు,వయసు 18 సంవత్సరాల నుండి 30
సంవత్సరాల లోపు వారు ఇంటర్వ్యూలకు అర్హులని తెలిపారు. కొన్ని కంపెనీలు ఉచిత వసతి సౌకర్యం కూడా
కల్పింస్థాయని,పెద్దపెల్లి,మంచిర్యాల జిల్లాల యువతీ,యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని కోరారు. విలేకరుల ఈ సమావేశంలో ఎస్ఓటు జీఎం గోపాల్ సింగ్,డిజిఎం పర్సనల్ కిరణ్ బాబు,నోబుల్ ఎడ్యుకేషనల్ ఎంపవర్మెంట్ సొసైటీ ప్రతినిధి సురేష్ పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ ప్రకారమే ఎస్సీ కార్పొరేషన్ రుణాలు మంజూరు చేయాలి

### దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ముద్దా పిచ్చయ్య



భద్రాచలం టౌన్, మే 13, ప్రజాజ్యోతి : రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పించి, అన్ని సంక్షేమ పథకాలలో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ఎస్సీ కార్పొరేషన్ రుణాలు ఎస్సీ వర్గీకరణ ప్రకారమే అమలు చేయాలని దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ముద్దా పిచ్చయ్య డిమాండ్ చేశారు. స్థానిక అంబేద్కర్ సెంటర్లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం అమలైన 1950 సంవత్సరము నుండి ఇప్పటివరకు 75 సంవత్సరాల కాలంలో ఎస్సీ రిజర్వేషన్ల ద్వారా షెడ్యూల్ కులాలలో ఒక కులమే అన్ని, సంక్షేమ పథకాలను విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాలలో అనుభవించడం జరిగిందని, గత 75 సంవత్సరాలుగా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మాదిగ ఇతర నిరుపేద ఎస్సీ కులాలు ఉపాధి అవకాశాలు పొందలేకపోయారు అని అన్నారు. ఇటువంటి తరుణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ చట్టాన్ని తీసుకురావడం జరిగిందని,ఈ వర్గీకరణ చట్టం ద్వారానే రాష్ట్రంలో ప్రతి సంక్షేమ పథకంలో వర్గీకరణ అమలు చేస్తామని ముఖ్యమంత్రి,మంత్రులు ప్రకటించడం జరిగిందన్నారు. ఇటువంటి పరిస్థితులలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ఏవైతే ఉన్నాయో రాజీవ్ యువ వికాసం పథకంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎస్సీల అభివృద్ధి కోసం చేపట్టిన రుణాలు ఎస్సీ వర్గీకరణ ప్రకారమే అధికారులు ప్రజాప్రతినిధులు అమలు చేయాల్సిన అవసరం ఉందని, ఎస్సీ వర్గీకరణ ప్రకారమే రుణాలు మంజూరు చేస్తే ఎస్సీ లోని నిరుపేద కులాలకు సంక్షేమ పథకాలు అందుతాయి అని అన్నారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్ల పథకంలో కూడా ఎస్సీ కులాలకు ఎస్సీ వర్గీకరణ దృష్టిలో పెట్టుకొని ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని, ప్రజాప్రతినిధులను డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎం రాజమ్మ, ఎం పౌలు, ఎమ్ రోహిత్, జీవ, ఎం. పుల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమానికి నిత్యవసర సరుకులు అందజేత

భద్రాచలం టౌన్, మే 13, ప్రజాజ్యోతి : భద్రాచలం పట్టణం లోని కూనవరం రోడ్డులో ఉన్న మానవసేవ స్వచ్ఛంద సేవ సరోజినీ వృద్ధాశ్రమంలో మంగళవారం దుమ్ముగూడెం మండలం దుమ్ముగూడెం



గ్రామానికి చెందిన బైరెడ్డి వెంకటరమణ మొదటి సంవత్సరికం సందర్భంగా వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఒకరోజు భోజనం వితరణ క్రింద వెంకటరమణ అల్లుడు, కుమార్తె కొండపల్లి నవీన్ కుమార్, రాధిక నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మే 13 వెంకటరమణ జ్ఞాపకార్థం ఆశ్రమంలోని వృద్ధులందరికీ ఒకరోజు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో గుడ్ల రమ్య, చంద్రమౌళి చైతన్య, ఆశ్రమ నిర్వాహకులు రహీమ్ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

### అదనపు కలెక్టర్ వేణుగోపాల్

కొత్తగూడెం కలెక్టరేట్, మే 13, ప్రజా జ్యోతి : ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి అని జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం లక్ష్మీదేవి పల్లి మండలం అని





శెట్టిపల్లి , పాల్వంచ మండలం రెడ్డిగూడెం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పౌరసరఫర శాఖ అధికారులతో కలిసి సందర్శించి, ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాలలో అన్ని వసతులు కల్పించాలని సూచించారు. త్రాగునీరు టెంట్, తూకపు, తేమ యంత్రాలు, గన్ని బ్యాగ్స్, టార్పాలిన్ లు, అందుబాటులో ఉంచాలని సూచించారు. కొనుగోలు చేసిన వెంటనే ధాన్యం కేటాయించిన మిల్లులకు తరలించాలని, ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని, అన్ని రకాల రిజిస్టర్ లను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ అధికారి రుక్మిణి, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తులు బ్యాంకర్లకు చేరేలా పరిశీలన కమిటీ బాధ్యత తీసుకోవాలి

భద్రాచలం, మే 13, ప్రజాజ్యోతి : నిరుద్యోగులైన గిరిజన యువతీ, యువకులు స్వయం ఉపాధిపథకం ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి రాజీవ్ యువవికాసం పథకానికి దరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల దరఖాస్తుల పరిశీలన కమిటీలతో సమన్వయం చేసుకుని అర్హులైన లబ్దిదారుల జాబితాను బ్యాంకులకు చేరేలా రాజీవ్ యువవికాసం పరిశీలన కమిటీ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ ఏపీవో డేవిడ్ రాజ్ అన్నారు. మంగళవారం తన చాంబర్లో రాజీవ్ యువవికాసం పథకానికి సంబంధించి లబ్దిదారుల దరఖాస్తులను ఎంపీడీవో కార్యాలయంలో పరిశీలన కమిటీ మెంబర్లతో సమన్వయం చేసుకోవాలన్నారు. స్క్రూటినీ సమయంలో పరిశీలన కమిటీ తీసుకోవాల్సిన అంశాలపై సూచనలు అందజేశారు. 22 మండలాల్లో 4 మునిసిపాలిటీల్లో 21792 మంది నిరుద్యోగ యువతీ, యువకులు దరఖాస్తులు చేసుకున్నారని, లబ్దిదారులు దరఖాస్తులను ఐటీడీఏ ద్వారా ప్రత్యేకంగా నియమించిన పరిశీలన కమిటీతో పరిశీలించడం జరిగిందని తెలిపారు. స్క్రూటినీ సమయంలో ఏ ఒక్క దరఖాస్తును విస్మరించకుండా పరిశీలన కమిటీ క్షుణ్ణంగా పరిశీలించి బ్యాంకర్లకు అందజేయాలని సూచించారు.



## రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన రెండు రోజుల్లో పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

కొత్తగూడెం కలెక్టరేట్, మే 13, ప్రజా జ్యోతి : నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ వికాసం పథకంలో వచ్చిన దరఖాస్తుల పరిశీలన రెండు రోజుల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా లో రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇళ్లు , జల్ సంచయ్ జెన్ భాగి దారి అమలు పై ఐటిడిఏ పిఓ రాహుల్ తో కలిసి సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకంకు వచ్చిన దరఖాస్తుల పరిశీలన వేగవంతంగా పూర్తి చేసి అర్హులైన వారి జాబిత రూపొందించాలన్నారు. పరిశీలన పూర్తి అయిన దరఖాస్తులను ట్రైబల్, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ కార్పొరేషన్ వారీగా విభజించాలన్నారు. విభజించిన దరఖాస్తులను బ్యాంక్ అధికారుల పరిశీలన నిమిత్తం అందించాలన్నారు. రాజీవ్ యువ వికాసం అర్హుల జాబితా లో ఒంటరి మహిళలు, వితంతువులు , దివ్యాంగులకు ప్రాధాన్యత కల్పించాలన్నారు. దరఖాస్తులను పరిశీలించిన అనంతరం మండల ప్రత్యేక అధికారులు జాబితాను బ్యాంకు అధికారులకు అందించాలన్నారు. బ్యాంకర్లు సమన్వయంతో ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆధాయ ధ్రువీకరణ పత్రం, శాశ్వత డ్రైవింగ్ లైసెన్సు, పట్టాదారు పాస్ పుస్తకం, సదరం సర్టిఫికెట్ తదితర ధ్రువపత్రాలను తప్పనిసరిగా పరిశీలించి, 2వ మంజూరు పత్రాలు అందజేయు విధంగా



దరఖాస్తుదారుల సిబిల్ స్కోర్ ఆధారంగా అర్హులను ఎంపిక చేయాలన్నారు. జనాభా ప్రాతిపదికన యూనిట్ల కేటాయింపు ఉంటుందని, గ్రామంలో ఒక యూనిట్ కు ఎక్కువ మంది దరఖాస్తు చేసుకుంటే వాటిని పరిశీలించాలని, ఆ కార్పొరేషన్ల అధికారులను ఆదేశించారు. గ్రామం, మండల, మున్సిపల్ స్థాయిలో వచ్చిన దరఖాస్తులు 50,000 నుండి 5 లక్షల వరకు విడివిడిగా నివేదికలు అందించాలన్నారు. మండల కమిటీ నుంచి వచ్చిన జాబితా అనంతరం మే 21 నుండి 30 వరకు జిల్లా స్థాయి కమిటీ పరిశీలన తరువాత అర్హులైన వారికి ఆవిర్భావ దినోత్సవం జూన్ ప్రణాళికల రూపొందించాలన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల పరిశీలన వేగవంతం చేయాలన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్లకు గాను ఇప్పటికే మొదటి విడతలో మండలానికి ఒక గ్రామపంచాయతీ ఎంపిక చేసి ఉన్నారని మిగిలిన గ్రామపంచాయతీలలో లబ్ధిదారుల అర్హుల జాబితా క్షేత్రస్థాయిలో పర్యటించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులు తమ వద్దకు వచ్చిన జాబితాను సంబంధిత మండలాల ఎంపీడీవోలు లేదా మున్సిపల్ కమిషనర్ల కు అందజేసి వారు స్థానికంగా ఉన్న ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు , పంచాయతీ సెక్రటరీల తో సమన్వయం పరచుకొని ఉన్న జాబితాలో పేదల్లో నిరుపేద వారిని గుర్తించి అర్హుల జాబితా రూపొందించాలన్నారు. జాబితాలో పేరు లేని ఎవరైనా నిరుపేదలు ఉంటే వారి పేర్లు కూడా జత పరిచి అర్హుల జాబితా తయారు చేసి స్థానిక శాసనసభ్యులు సహకారంతో జాబితా రూపొందించాలని అన్నారు.

జెల్ సంచయ్ జెన్ భాగి దారి అమలులో భాగంగా జిల్లాలో పెద్ద ఎత్తున ఇంకుడు గుంతల నిర్మాణం చేపడుతున్నామన్నారు. రాబోయే వర్షాకాలంలో ప్రతి నీటి బొట్టు ను ఒడిసిపట్టే విధంగా ఇంకుడు గుంతల నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. చేపట్టిన ప్రతి ఇంకుడు గుంత ఫోటోలను జె ఎస్ జె బి పోర్టల్ లో అప్లోడ్ చేయాలని, దేశంలో ఇంకుడు గుంతల నిర్మాణంలో మన జిల్లా మొదట స్థానానికి చెరువులో ఉ ందని, మొదటి స్థానం పొందిన వారికి రెండు కోట్ల రూపాయల బహుమానం లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. దీనిలో భాగంగా ఫామ్ పౌండ్స్ కూడా పెద్ద ఎత్తున నిర్మాణాలు చేపడుతున్నామని నిన్న ఒక్కరోజే 230 పామ్ పౌండ్స్ కి మార్కింగ్ చేయడం జరిగిందన్నారు. రాబోయే వర్షాకాలంలో ఏ ప్రభుత్వ కార్యాలయాల్లో, అంగన్వాడి కేంద్రాల్లో, వసతి గృహాల్లో ఎక్కడ కూడా వర్షపు నీరు నిలవకుండా ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

### జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర చారి

పాల్వంచ(రూరల్ ), మే 13, ప్రజాజ్యోతి : పాల్వంచలో స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ లకు వృత్యతర శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వర చారి హాజరయ్యారు. ఈ





సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన విద్యా విధానంలో భాగంగా, విద్యా వ్యవస్థలో నూతన పోకడలకు అనుగుణంగా ఈ వృత్యంతర శిక్షణలను ఏర్పాటు చేశామని అన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలతో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా , ప్రతి సబ్జెక్టులో తగిన అర్హతలు , మంచి అనుభవం కలిగిన ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని, నాణ్యమైన విద్యను అందించడానికి ప్రభుత్వ పాఠశాలలే సరైన వేదికలని, ఈ సౌకర్యాలన్నింటిని అందరూ సద్వినియోగపరుచుకునేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు.

రాబోయే విద్యా సంవత్సరం నుంచి ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ తరగతులను కూడా పూర్తిస్థాయిలో నిర్వహించనున్నామని అన్నారు. బడిబాట కార్యక్రమం ద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు శాతాన్ని పెంచాలని సూచించారు. జిల్లా సమ్మిళిత విద్య కోఆర్డినేటర్ యస్. కె. సైదులు మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల కొరకు ప్రత్యేకంగా భవితా కేంద్రాలను నిర్వహిస్తున్నామని అన్నారు. ఐదు రోజులపాటు నిర్వహించే ఈ శిక్షణా కార్యక్రమంలో దివ్యాంగ బాలలకు అవగాహన కల్పించే నైపుణ్యాలను శిక్షణలో పాల్గొనే ఉపాధ్యాయులకు అందించనున్నామని అన్నారు. ఆ తర్వాత పాల్వంచ జిల్లా పరిషత్ హైస్కూల్లో జరుగుతున్న సోషల్ సబ్జెక్టుకు సంబంధించిన శిక్షణా తరగతులను కూడా పరిశీలించారు. అక్కడ నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపు ను సందర్శించి, అక్కడ పిల్లలు తయారు చేస్తున్న బొమ్మలను పరిశీలించి, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సమ్మిళిత విద్యా కోఆర్డినేటర్ యస్.కె. సైదులు , ప్రధానోపాధ్యాయురాలు మంగమ్మ, కేజీబీవీ. స్పెషల్ ఆఫీసర్, తులసి, జిల్లా రిసోర్స్ పర్సన్ లు సురేష్ కుమార్, ప్రణీత్ కుమార్, సతీష్, వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, స్పెషల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు, సమ్మిళిత విద్య రిసోర్స్ పర్సన్ లు పాల్గొన్నారు.

## హాస్టల్ వెల్ఫేర్ అధికారుల పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు కౌన్సిలింగ్

### నియామకపత్రాలు అందజేసిన ఐటిడిఎ పివో రాహుల్

భద్రాచలం, మే 13, ప్రజాజ్యోతి : తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా హాస్టల్ వెల్ఫేర్ అధికారుల పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు ఐటీడీఏ పీవో రాహల్ మంగళవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం తన ఛాంబర్లో అభ్యర్థులకు నియామక పత్రాలు



అందజేశారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ గిరిజన సంక్షేమశాఖ ఉత్తర్వుల మేరకు రాష్ట్రంలోని కొత్తగూడెం 7, ఖమ్మం 2, మహబూబాబాద్ 9, హన్మకొండ 5, జిల్లాల్లో 23 పోస్టుల్లో నియామకపత్రాలు అందించినట్లు తెలిపారు. నూతనంగా విధులు చేపడుతున్న హాస్టల్ వెల్ఫేర్ అధికారులు సీనియర్ల సలహాలు, సూచనలతో బాధ్యతగా వ్యవహరించి మంచిపేరు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీడీ మణెమ్మ, హెచ్ డబ్ల్యువోలు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ డివిజన్ల సమావేశం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

మంగళవారం పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ లో భాగంగా ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గంలోని 3 టౌన్ వన్ టౌన్ డివిజన్ల సమావేశం త్రీ టౌన్ గుమస్తాల సంఘ భవనంలో నియోజకవర్గ ఇన్చార్జి కూరపాటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడమైనది ఈ సమావేశానికి ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం నియోజకవర్గ పరిశీలకులు కాపా కృష్ణమోహన్ ఖమ్మం పార్లమెంట్ హడాక్ కమిటీ సభ్యులు వద్దె%శీ% విజయ్ హాజరయ్యి ఆయా ప్రాంతాల డివిజన్ కమిటీల కోసం ప్రపోజల్స్ తీసుకోవడం





జరిగింది ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ రాబోయే కార్పొరేషన్ ఎన్నికలు లక్ష్యంగా చేసుకొని డివిజన్లో మంచి కమిటీలు వేసుకొని నియోజకవర్గంలో పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని కోరారు ముందుగా స్వర్గీయ నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం ఖమ్మం నియోజకవర్గం లో పార్టీ బలంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు గుత్తా సీతయ్య, మందడపు సుధాకర్,గుండె పిన్ని నాగేశ్వరావు, నా గండ్ల మురళి, ప్యారిస్ వెంకన్న, బాతరాజు కనకయ్య, తాళ్లూరి శ్రీనివాస్, గుడిపూడి నాగేశ్వరావు, డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈనెల 20 న దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

### భవన నిర్మాణ కార్మిక సంఘం పోస్టల్ ఆవిష్కరణ

కూసుమంచి, మే 13, ప్రజాజ్యోతి: కూసుమంచి మండల కేంద్రంలోని భవన నిర్మాణ కార్మికుల అడ్డా కేంద్రంలో భవన నిర్మాణ కార్మికులు సార్వత్రిక సమ్మె పోస్టల్



ఆవిష్కరించిన సందర్భంగా భావన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పివి రమణ, జిల్లా ఉపాధ్యక్షులు మేడికొండ నాగేశ్వరరావు భావన నిర్మాణ కార్మిక సంఘం గౌరవ సలహాదారులు తాళ్లూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారాలపై అనేక పోరాటాలు చేస్తున్నప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరు ఎత్తిన సందంగా వ్యవహరిస్తున్నాయని కార్మికుల పట్ల అనుసరిస్తున్న విధానాన్ని వెంటనే విడనాడి కార్మికుల సంక్షేపం కోసం ఈ దేశ భవిష్యత్తు కోసం ఈ దేశానికి ఎన్నుముక అయినటువంటి కార్మికుల సమస్యల పరిష్కారానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సన్నద్ధమై వారి జీవితాలను మెరుగుపరిచే విధంగా ఉండాలని ముఖ్యంగా దేశంలో ఉన్నటువంటి సాధారణ మధ్యతరగతి ప్రజల కోసం పెరుగుతున్న నిత్యవసర ధరలను వెంటనే తగ్గించాలని కార్మిక వేతనాలను పెంచాలని కార్మికులు ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యలను పరిష్కారం చేయాలని కార్మికుల పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మొండి వైఖరి విడనాడాలని ప్రభుత్వాలకి ఈ సందర్భంగా గుర్తు చేస్తూ ఈనెల 20వ యేసయ్య ఆపితంగా జరుగుతున్నటువంటి సార్వత్రిక సమ్మె గ్రామీణ బందును కార్మికులు మండల కేంద్రంలో జరుగు ర్యాలీకి అన్ని రకాల కార్మికులు పెద్ద సంఖ్యలో ఆదురై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు పడిశాల శేషయ్య, గౌరవ అధ్యక్షులు పదిర శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు దిగుట్ల ఉపేంద్రాచారి, కార్మిక సంఘ నిర్మాణ సభ్యులు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్థాయి నుండి బూత్ లెవెల్ వరకు కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేయండి ఎమ్మెల్యే మట్టా

సత్తుపల్లి మ13(ప్రజా జ్యోతి): గ్రామస్థాయి నుండి బూత్ లెవెల్ వరకు కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేయాలని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. ఏఐసీసీ ఆదేశాల మేరకు మంగళవారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ అబ్జర్వర్ బత్తిని శ్రీనివాసరావు ఆదేశాలతో నియోజక వర్గంలోని సత్తుపల్లి,కల్లూరు, పెనుబల్లి, తల్లాడ,వేంసూర్ మండలాల ముఖ్య కార్యకర్తలు, నాయకులతో స్థానిక క్యాంప్ కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి బూత్ లెవెల్ నుండి



మున్సిపాలిటీ లెవెల్,డివిజన్ల వారీగా అధ్యక్ష కార్యదర్శులను ఎన్నుకొని,గ్రామస్థాయి కమిటీలను వేయాలని నాయకులకు ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే నిరుపేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని, ప్రజాసంక్షేమము, అభివృద్ధి ప్రధాన ధ్యేయంగా పార్టీ పనిచేస్తుందని, ఈలాంటి ప్రతి విషయాన్ని గ్రామ స్థాయి వరకు తీసుకొని వెళ్లి, కాంగ్రెస్ పార్టీ పటిష్టంగా ఉండేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలే కాకుండా , ఇంకా ఎన్నో పథకాలు వారికి అందిస్తున్నామని,ప్రతిదీ గ్రామస్థాయికి,పట్టణ స్థాయికి వెళ్లే విధంగా కమిటీల ద్వారా తెలియజేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని పార్టీ కష్ట కాలం నుండి ఈనాటి వరకు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి,గెలుపు కోసం కృషి చేసిన పాత సీనియర్ కాంగ్రెస్ నాయకులకు సమచితస్థానం కల్పిస్తామని అన్నారు. నిరుపేదలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని, ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,భాగం నీరజ ప్రభాకర్ చౌదరి,వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు,పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు,మండల పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, పంది వెంకటేశ్వరరావు, కాపా సుధాకర్,రఘుపతి రెడ్డి,తోట సుజలారాణి, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, మట్టా చెన్నారావు, మానుకోట ప్రసాద్, రఫీ, యూనిస్, దూదిపాళ్ల రాంబాబు, వినుకొండ కృష్ణ, గ్రాండ్ మౌలాలి,గఫార్,చారి,రామారావు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు చేయూత

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



స్థానిక రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా, ఇనుగుర్తికి చెందిన కుంచాల పుల్లయ్య కుమారుడు లక్ష్మణ్ రాజ్ బ్రెయిన్ సర్జరీ కోసం అవసరమైన రెండు లక్షల రూపాయల ఏల్వోసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్)ని ప్రభుత్వం నుంచి మంజూరు చేయించారు. ఆయన అనారోగ్యానికి గురైనట్లు తెలిసిన వెంటనే ఎంపీ రవిచంద్ర నిమ్స్ ఆస్పత్రిలో చేర్పించి మెరుగైన వైద్య సేవలు అందించాల్సిందిగా డైరెక్టర్ డాక్టర్ బీరప్పకు ఫోన్ చేసి చెప్పారు.బీరప్ప సూచనతో ఎంపీ రవిచంద్ర రెండు లక్షల రూపాయల ఏల్వోసీ మంజూరు చేయించి తన పీఏ ధనుంజయ్ ద్వారా అందుకు సంబంధించిన పత్రాన్ని మంగళవారం లక్ష్మణ్ రాజు భార్య జ్యోతికి అందజేశారు.

## ఆనాడే పివోకెను ఎందుకు స్వాధీనం చేసుకోలే

### మీడియా సమావేశంలో కాంగ్రెస్‌కు అసోం సిఎం ప్రశ్న

గువాహటి,మే13(ప్రజాజ్యోతి): 1971లో పాకిస్థాన్‌తో జరిగిన యుద్ధంలో ఘన విజయం సాధించినా.. పాక్ ఆక్రమిత కశ్మీర్ పీవోకేను ఎందుకు స్వాధీన పర్చుకోలేక కాంగ్రెస్ చెప్పాలని అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మఅన్నారు. పాక్‌తో కాల్పుల విరమణ అంశంపై ప్రధాని మోదీని ప్రశ్నించే హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదని హిమంత బిశ్వ శర్మఅన్నారు. 1971లో పాకిస్థాన్‌తో జరిగిన యుద్ధంలో ఘన విజయం సాధించినా.. పాక్ ఆక్రమిత కశ్మీర్ పీవోకేను తిరిగి వశపరచుకునేందుకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు వెనకాడిందని ప్రశ్నించారు. 'చికెన్ నెక్ ఆఫ్ ఇండియా'గా పిలిచే సిలిగుడి కారిడార్‌ను కనీసం 100 మైళ్ల మేర అయినా ఎందుకు విస్తరించలేకపోయారని ప్రశ్నించారు. గువాహటిలో నిర్వహించిన మీడియా సమావేశంలో హిమంత బిశ్వ శర్మ మాట్లాడారు. ఒకవేళ ఇందిరాగాంధీ బతికి ఉంటే ఇవే ప్రశ్నలు ఆమెనే అడిగేవాడినని అన్నారు. 1971లో పాకిస్థాన్‌తో జరిగిన యుద్ధంలో భారత సైన్యం అఖండ విజయం సాధించింది. పీవోకేను తిరిగి స్వాధీనం చేసుకోవడానికి గానీ, ఈశాన్య రాష్ట్రాలను మిగతా భారతదేశానికి కలిపే 'చికెన్ నెక్'ను విస్తరించేందుకుగానీ, అదే సరైన సమయం. ప్రధానిగా ఉన్న ఇందిరా గాంధీ అప్పట్లో ఆ పని ఎందుకు చేయలేదన్నారు. వివిధ దేశాల సరిహద్దులకు దగ్గరగా ఉండే ఈ వ్యూహాత్మక ప్రాంతాలను అప్పుడే భారత్ అధీనంలోకి తీసుకోవాల్సిందని బిశ్వశర్మ అన్నారు. తాజాగా పాకిస్థాన్‌తో కాల్పుల విరమణపై ఆయన మాట్లాడుతూ.. పహల్గాం ఉగ్రదాడికి పాల్పడిన వారికి తగిన బుద్ధి చెప్పేందుకు, పాకిస్థాన్‌లోని ఉగ్రవాద నెట్‌వర్క్‌ను పూర్తిగా నాశనం చేసేందుకే ' ఆపరేషన్ సిందూర్' చేపట్టినట్లు- చెప్పారు. ఆ లక్ష్యం పూర్తయిందని, అందుకే పాక్‌తో కాల్పుల విరమణకు భారత్ అంగీకరించిందని తెలిపారు. ఉగ్రవాదులకు వత్తాసు పలికిన పాక్ సైన్యానికి కూడా భారత్ ఆర్మీ తగిన రీతిలో బదులిచ్చిందని పేర్కొన్నారు. భారత్ శక్తి ముందు నిలవలేమని భావించిన పాక్ కాళ్ల బేరానికి వచ్చిందని ఎద్దేవా చేశారు. ఇవన్నీ కనిపిస్తున్నా..మోడీని విమర్శించడం తగదన్నారు. వాస్తవాలు గుర్తించి మాట్లాడితే మంచిదన్నారు.

## దేశంలో తుర్కియా వ్యతిరేక నినాదం

### ఆ దేశ యాపిల్ల అమ్మకాలపై నిషేధం

పుణె,మే13(ప్రజాజ్యోతి): పాకిస్థాన్‌లోని ఉగ్రవాదులు, వారి స్థావరాలను అంతం చేయడమే లక్ష్యంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు వ్యతిరేకంగా పాకిస్థాన్‌కు తుర్కియే అనుకూలంగా వ్యవహరించడం పై దేశవ్యాప్తంగా వ్యతిరేకత వస్తోంది. దీంతో టర్కీ ఎర్డోగాన్ ప్రభుత్వం తీరుపై మనదేశంలో తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. 'బాయ్‌కాట్ తుర్కియే' పేరుతో సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం జరిగింది. తాజాగా 'బ్యాన్ తుర్కియే' అంటూ పలువురు వ్యాపారులు కూడా ఆ దేశం నుంచి దిగుమతి అయ్యే వస్తువులను విక్రయించేందుకు నిరాకరిస్తున్నారు. పాక్‌తో ఉద్రిక్త పరిస్థితుల వేళ దేశంలో బాయ్‌కాట్ తుర్కియే నినాదం ఊపందుకుంది. ఈ క్రమంలో తాజాగా పుణెలోని వ్యాపారులు కూడా ఆ దేశం యాపిల్‌లను బహిష్కరిస్తున్నట్లు- నిర్ణయం తీసుకున్నారు. దీంతో స్థానిక మార్కెట్‌లో అవి కనిపించకుండా పోతున్నాయి. స్థానికులు కూడా ఇతర ప్రదేశాల నుంచి దిగుమతయ్యే పండ్లను తీసుకుంటున్నారు. పుణెలో మార్కెట్‌లో తుర్కియే యాపిల్‌ల సీజన్ టర్నోవర్ రూ.1000 నుంచి 1200 కోట్ల వరకు ఉంటుందని అంచనా. దీంతో వ్యాపారుల తాజా నిర్ణయం పండ్ల మార్కెట్‌పై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తోంది. ప్రభుత్వానికి, సాయుధ బలగాలకు సంఘీభావంగా ఈ నిర్ణయం తీసుకున్నామని పేర్కొంటున్నారు. యాపిల్‌లను అక్కడ నుంచి దిగుమతి చేసుకునే బదులు హిమాచల్, ఉత్తరాఖండ్, ఇరాన్, ఇతర ప్రాంతాల నుంచి కొనుగోలు చేస్తున్నామని చెబుతున్నారు. మరోవైపు, హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన కాంగ్రెస్ నేత కుల్‌దీప్ సింగ్ రాథోడ్ కూడా తుర్కియే తీరుపై ఇటీవల తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. 2023లో భీకర భూకంప సమయంలో 'ఆపరేషన్ దోస్త్' ద్వారా భారత్ టర్కీ దేశానికి ఎంతో సాయం చేసిందని, అయినప్పటికీ ఆ దేశం దౌత్య ద్రోహానికి పాల్పడిందని ఆరోపించారు. ఈ సందర్భంగా అక్కడి దిగుమతులపై నిషేధం విధించాలని డిమాండ్ చేశారు. ఇదిలాఉంటే, ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు సైనిక విమానాలు, యుద్ధనౌకను తుర్కియే పంపించినట్లు- వార్తలు వచ్చాయి. ఆ ఆయుధాలనే భారత్‌పై పాకిస్థాన్ ప్రయోగిస్తోందని సమాచారం. పహల్గాం దాడి జరిగిన తర్వాత ముస్లిం దేశాల్లో తుర్కియే, అజర్ బైజాన్ మాత్రమే పాక్‌కు మద్దతిస్తూ ప్రకటనలిచ్చాయి. కశ్మీర్ అంశంలో గతంలో ఎర్డోగాన్ అనేక సార్లు అంతర్జాతీయ వేదికలపై బహిరంగంగా భారత్‌పై విమర్శలు గుప్పించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా దేశంలో నిరసనలు వస్తున్నాయి. తుర్కియా వస్తువును బహిష్కరించాలన్న పిలుపు ఊపందుకుంది.

# ప్రతి వారం 250 పాడి పశువుల యూనిట్ల గ్రౌండింగ్

### జులై 15 తర్వాత పాడి పశువుల కొనుగోలు ప్రక్రియ ప్రారంభించాలి
### ప్రతి పాడి పశువుకు ఆర్.ఎఫ్.ఐ.డి. ట్యాగింగ్ కల్పించాలి: జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
### ఇందిరా మహిళా డెయిరీ నిర్వహణపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



స్థానిక ఇందిరా మహిళా డెయిరీ క్రింద జులై 15 తర్వాత ప్రతి వారం 250 పాడి పశువుల యూనిట్లు గ్రౌండ్ చేసేలా ప్రణాళిక రూపకల్పన చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్, తన క్యాంపు కార్యాలయంలో ఇందిరా మహిళా డెయిరీ నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.పాడి రైతులకు పశువుల యూనిట్ గ్రౌండింగ్, ప్రస్తుతం ఎన్ని యూనిట్లు చేయాలి, ఎక్కడి నుండి కొనుగోలు చేయాలి వంటి పలు అంశాలపై కలెక్టర్ చర్చించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ పాడి పశువుల కొనుగోలు ప్రక్రియ వర్షాకాలం జూలై 15 తర్వాత ప్రారంభించాలని అన్నారు. ప్రతి నెలా ఎన్ని పాడి పశువులు కొనుగోలు చేయాలో ప్రణాళిక తయారు చేసుకోవాలని అన్నారు. జూలై 15 నుంచి జనవరి వరకు 5 వేల యూనిట్ల పాడి పశువులను గ్రౌండ్ చేసేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఇందిరా మహిళా డెయిరీ సభ్యత్వం ఉన్న మహిళల్లో అనుభవం ఉన్న పాడి రైతులను గుర్తించామని, వీరిని భాగస్వామ్యం చేస్తూ పశువులు ఎక్కడి నుంచి కొనుగోలు చేయాలో ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అన్నారు.ప్రతి వారం ఎక్కడి నుండి పాడి పశువులు కొనుగోలు చేయాలి, ఏ లబ్ధిదారులకు అందించాలి పకడ్బందీ షెడ్యూల్ రూపొందించాలని అన్నారు.

మనం కొనుగోలు చేసే ప్రతి పాడి పశువు ఆరోగ్యం స్థితిగతులు ముందుగానే పరీక్షించాలని, ప్రతి పాడి పశువుకు ఆర్.ఎఫ్.ఐ.డి. ట్యాగింగ్ చేయాలని కలెక్టర్ తెలిపారు.

పాడి పశువులకు అవసరమైన మేత కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని, వీటి తయారీ కోసం నిరుపయోగంగా ఉన్న అసైన్డ్ ప్రభుత్వ భూములను గుర్తించి వాటిని పశువుల మేతకు అవసరమైన గడ్డి పెంపకానికి వినియోగించాలని తద్వారా పేద బలహీన వర్గాల రైతులకు కూడా ఆదాయం లభిస్తుందని అన్నారు.పాడి పశువుల మేత తయారు చేసేందుకు ఆసక్తి గల రైతులను గుర్తించి వారి భూములలో ఇతర పంటలు సాగు చేయకుండా అక్కడ పశువుల మేతను సాగు చేసేలా చూడాలని అన్నారు. ప్రతి గ్రామంలో నాలుగు నుంచి ఐదు ఎకరాల వరకు భూమి గుర్తించాలని అన్నారు. పాడి రైతులకు రవాణా ఖర్చుతో సహా అంచనా వేస్తూ తక్కువ ధరకు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రస్తుతం 2 పాడి పశువులు ఉన్న లబ్ధిదారులకు మరో రెండు పశువులు అందించేందుకు ఎంపిక చేసే పక్షంలో వారికి షెడ్డు, ఇతర సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయో లేదో పరిశీలించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. ప్రతి పాడి పశువుకు బీమా కల్పించేలా ప్రణాళిక తయారు చేయాలని అన్నారు.పాడి పశువు, రవాణా, భీమా ఖర్చు ఎంత అవుతుందో పరిశీలించి వివరాలు అందించాలని, వీటి ప్రకారం యూనిట్ కాస్ట్ నిర్దేశించి సంబంధిత కార్పొరేషన్ల ద్వారా అందించడం జరుగుతుందని అన్నారు. పాల ఉత్పత్తి వ్యాపారం, పశువుల కేర్ పై ఏపిఎం, డిపిఎం, సంబంధిత ఎంపీడీఓ లకు అవసరమైన శిక్షణ అందించాలని, రాబోయే వారం నుంచి వీటిని ప్రారంభించాలని కలెక్టర్ తెలిపారు.ఇందిరా మహిళా డెయిరీ ద్వారా రెండు రోజులలో పాడి రైతులకు చెల్లింపులు చేసేలా వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. బీఎంసి, కలెక్షన్ పాయింట్ల ఏర్పాటుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని అన్నారు. మన దగ్గర నుంచి విజయ డెయిరీ తప్పని సరిగా ఎంత పాలు కొనుగోలు చేస్తుందో స్పష్టమైన వివరాలతో ఒప్పందం చేసుకోవాలని అన్నారు. మన పరిసర ప్రాంతాలలో పాల డిమాండ్ ఎంత ఉంది, ఎక్కడ సరఫరా చేయొచ్చు వంటి అంశాలను పరిశీలించి మార్కెటింగ్ ప్రణాళిక తయారు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, ఎస్సి కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు, మైనార్టీ సంక్షేమ అధికారి డా. పురందర్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిణి విజయలక్ష్మి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు భారీగా నష్టం

మొదటిపేజీ తరువాయి..

మంది పాకిస్తాన్ సైనికులు మరణించారు. పాకిస్తాన్ స్వయంగా దీనిని అంగీకరించింది. భారత సైన్యం జరిపిన దాడిలో 11 మంది పాకిస్తాన్ సైనికులు మరణించగా, 78 మంది గాయపడ్డారని పాకిస్తాన్ ఆర్మీ మీడియా విభాగం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. పహల్గామ్ దాడి తర్వాత ఉగ్రవాదులను నిర్మూలిస్తామని భారత్ ప్రతిజ్ఞ చేసి ఆపరేషన్ సిందూర్ ప్రారంభించినప్పుడు భారత్, పాకిస్తాన్ మధ్య సైనిక ఘర్షణ జరిగింది. ఈ దాడిలో చాలా మంది పాకిస్తాన్ సైనికులు మరణించారు. డాన్ వార్తాపత్రిక ప్రకారం, మరణించిన పాకిస్తాన్ ఆర్మీ సైనికులలో నాయక్ అబ్దుల్ రెహ్మాన్, లాన్స్ నాయక్ దిలావర్ ఖాన్, లాన్స్ నాయక్ ఇక్రముల్లా, నాయక్ వకార్ ఖలీద్, సిపాయి ముహమ్మద్ ఆదిల్ అక్బర్, సిపాయి నిసార్ ఉన్నారు. భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ పాకిస్తాన్‌లోని ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లను ధ్వంసం చేసింది. వైమానిక దాడిలో అనేక ఉగ్రవాద శిబిరాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి.భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు, ఆపరేషన్ సింధూర్‌పై పాకిస్తాన్ ప్రభుత్వం, పాకిస్తాన రాజకీయ నేతలు తప్పుడు కథనాలను చెబుతూనే వస్తున్నారు. ఈ యుద్ధంలో పాకిస్తాన్ విజయం సాధించిందంటూ పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ చెప్పాడు. మరోవైపు, పాక్ వ్యాప్తంగా విక్టరీ ర్యాలీలు తీస్తున్నారు. ఈ ర్యాలీల్లో మాజీ క్రికెటర్ అఫ్రిదితో పాటు- పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. భారత్ ఓ వైపు క్లియర్‌గా శాటిలైట్ చిత్రాలతో పాకిస్తాన్‌కి జరిగిన నష్టాన్ని చూపిస్తుంటే, మరోవైపు తమకు ఏం కాలేదు, భారత్ తీవ్రంగా నష్టపోయిందని ఒక ఫేక్ ప్రచారాన్ని పాకిస్తాన్ చేస్తోంది. ఇదెలా ఉంటే, తాజాగా పాకిస్తాన్ ఉప ప్రధాని ఇషాక్ దార్ మాట్లాడుతూ.. భారత్ తమ 11 వైమానిక స్థావరాలపై క్షిపణి దాడి చేసినట్లు- అంగీకరించారు. భారతదేశంతో జరిగిన ఘర్షణల్లో పాకిస్తాన్ విమానాలు దెబ్బతిన్నట్లు- చెప్పాడు. పాకిస్తాన్ జెట్‌ని భారత్ కూల్చినట్లు స్పష్టమైన ఆధారాలతో వెల్లడించింది. అయితే, ఇషాక్ దార్ మాత్రం తమ జెట్ స్వల్పంగా దెబ్బతిన్నట్లు- అంగీకరించారు. భారత పైలట్ ఎవరూ కూడా పాకిస్తాన్ వద్ద లేరని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ లో భాగంగా పాకిస్తాన్ లోని చాలా కీలమైన ఎయిర్ బేస్‌లపై భారత్ తీవ్రంగా విరుచుకుపడింది. శనివారం తెల్లవారుజామున రావల్పిండిలోని నూర్ ఖాన్ ఎయిర్ బేస్‌తో సహా సర్గోదా, రఫీకీ, జకోబాబాద్, స్కర్దు వంటి ఎయిర్ బేస్‌లపై విరుకుపడింది. మొత్తంగా భారత్ పాక్‌కి చెందిన 11 వైమానిక స్థావరాలను దెబ్బతీసింది. ఆపరేషన్ సిందూర్ ప్రారంభమైన తర్వాత 35-40 మంది పాకిస్తాన్ సైనిక సిబ్బంది మరణించినట్లు- భారత డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ వెల్లడించారు.

## తెలంగాణ రాష్ట్రంలో చురుకుగా ధాన్యం కొనుగోళ్లు

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్రవ్యాప్తంగా 43.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసింది అన్నారు. ఇక, 2023- 24 సంవత్సరం ఇదే సమయానికి 29.88 లక్షల టన్నుల ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యాయి.. 2022-23లో 19.62 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు చేపట్టినట్లు- చెప్పకొచ్చారు. అయితే, గత ఏడాదితో పోలిస్తే యాసంగి సీజన్లో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ఎక్కువ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు- చేసిందని తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. 2023- 24లో 7,178 కేంద్రాలు ఏర్పాటు- చేయగా.. ఈసారి 8,245 కేంద్రాలు నెలకొల్పింది. ఈ ఏడాది యాసంగిలో రాష్ట్రవ్యాప్తంగా రికార్డు స్థాయిలో 60.14 లక్షల ఎకరాల్లో వరి సాగైంది.. మొత్తం 1.29 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. మొత్తం 70.13 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని తెలంగాణ ప్రభుత్వం అంచనా వేసింది.

# సిబిల్ స్కోర్‌తో సంబంధం లేదు



మొదటిపేజీ తరువాయి..



యువకులు వాళ్ల కాళ్ళ మీద వాళ్ళు నిలబడేందుకు స్వయం ఉపాధి అవకాశాన్ని ఎంచుకొని ఎదగడానికి రాజీవ్ యువ వికాసం స్కీమ్ ఒక వరం లాంటిదన్నారు. పది సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఎలాంటి భృతిని, ఉద్యోగ అవకాశాలు కల్పించలేదని మండిపడ్డారు. గత పది సంవత్సరాలు తెలంగాణ యువత నిరాశ నిస్పృహల్లో బతికిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 52,000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామని పేర్కొన్నారు. మిగిలిన ఉద్యోగాల భర్తీకి కోసం జాబ్ క్యాలెండర్ ప్రకటించామని గుర్తు చేశారు. ఇల్లందు నియోజకవర్గంలోని తులారం ప్రాజెక్ట్, బయ్యారం పెద్ద చెరువు మరమ్మత్తులతో పాటు- ఇల్లందు ప్రాంతంలో సర్వే చేసి నివేదికను తయారుచేసి సీతారామ ప్రాజెక్టు ద్వారా నీళ్లందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని తెలిపారు.

## పదవీవరమణ చేసిన జస్టిస్ట్ సంజీవ్ ఖన్నా

మొదటిపేజీ తరువాయి..

చేపట్టారు. జస్టిస్ సంజీవ్ ఖన్నాకు దివంగత మాజీ న్యాయమూర్తి జస్టిస్ హెచ్.ఆర్.ఖన్నా సమీప బంధువు. 2005లో ఢిల్లీ హైకోర్టు అదనపు జడ్జీగా నియమితులైన జస్టిస్ ఖన్నా.. ఆ మరుసటి ఏడాది శాశ్వత న్యాయమూర్తిగా ఉన్నతి పొందారు. 2019 జనవరి 18న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా, నవంబర్ 11న సీజేఐగా బాధ్యతలు చేపట్టారు. ఖన్నా పదవీవిరమణతో భారత 52వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ మే 14న బుధవారం బాధ్యతలు చేపట్టనున్నారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము నూతన సీజేఐతో ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. సీనియారిటీ పరంగా తన తర్వాత స్థానంలో ఉన్న జస్టిస్ గవాయ్ పేరును.. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా గతంలోనే సిఫారసు చేయడంతో ప్రభుత్వం ఆమోదం తెలిపింది. 6 నెలలకుపైగా సీజేఐ పదవిలో కొనసాగనున్న జస్టిస్ గవాయ్.. నవంబరు 23న పదవీ విరమణ చేస్తారు. డీవై చంద్రచూడ్ పదవీ విరమణతో ప్రస్తుత సీజేఐ సంజీవ్ ఖన్నా 2024 నవంబర్‌లో ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. భారత 51వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా ఆరు నెలలు మాత్రమే సేవలందించారు. దీంతో ఆయన పదవీ కాలం ముగిసింది. ఈ క్రమంలో భారత 52వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ గవాయ్ నేడు రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణ స్వీకారం చేయనున్నారు.జస్టిస్ సంజీవ్ ఖన్నా.. న్యూఢిల్లీలో 1960, మే 14న జన్మించారు. ఢిల్లీ యూనివర్సిటీకి చెందిన క్యాంపస్ లా సెంటర్‌లో న్యాయశాస్త్రాన్ని చదివారు. ఢిల్లీ హైకోర్టులో 2005లో అదనపు న్యాయమూర్తిగా నియమితుల య్యారు. 2006లో శాశ్వత జడ్జి అయ్యారు. 2019, జనవరి 18న సుప్రీంకోర్టు జడ్జిగా పదోన్నతి పొందారు. సుప్రీంకోర్టు జడ్జిగా ఆయన పలు ప్రముఖ తీర్పుల్లో భాగస్వామిగా ఉన్నారు.



ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్‌ల వినియోగాన్ని ఆయన సమర్థిస్తూ.. అవి పూర్తి భద్రమైనవని, దాని వల్ల బోగస్ ఓట్లు, బూత్‌ల రిగ్గింగ్‌ను అరికట్టవచ్చునని పేర్కొన్నారు. అలాగే ఎలక్టోరల్ బాండ్లపై సంచలన తీర్పు ఇచ్చిన సుప్రీంకోర్టు ఐదుగురు సభ్యుల ధర్మాసనంలో ఖన్నా కూడా ఉన్నారు. 370 అధికరణ రద్దును సమర్థిస్తూ తీర్పు ఇచ్చిన ధర్మాసనంలో కూడా ఆయన సభ్యుడే. కాగా తదుపరి సీజేఐగా జస్టిస్ గవాయ్ పేరును సీజేఐ ఖన్నా ఏప్రిల్ 16న కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేశారు. 2019 మే 24న సుప్రీంకోర్టుకు పదోన్నతిపై వచ్చిన జస్టిస్ గవాయ్ సీజేఐగా ఆరు నెలలకుపైగా కొనసాగుతారు. 2025 నవంబర్ 23న ఆయన పదవీ విరమణ చేస్తారు. జస్టిస్ కేజీ బాలకృష్ణన్ తర్వాత సీజేఐగా బాధ్యతలు చేపట్టనున్న రెండో దళిత న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ కావడం విశేషం. గవాయ్ పూర్తిపేరు భూషణ్ రామకృష్ణ గవాయ్. 1960 నవంబర్ 24న మహారాష్ట్రలోని అమరావతిలో జన్మించిన జస్టిస్ గవాయ్.. 1985 మార్చి 16న బార్‌లో సభ్యుడిగా చేరారు. 2003 నవంబర్ 14న బాంబే హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2005 నవంబర్ 12న అదే హైకోర్టులో శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. అనేక చరిత్రాత్మక తీర్పులను వెలువరించిన సుప్రీంకోర్టుకు చెందిన పలు రాజ్యాంగ ధర్మాసనాలలో జస్టిస్ గవాయ్ కూడా ఉన్నారు. పూర్వ జమ్మూ కశ్మీరు రాష్ట్రానికి ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే రాజ్యాంగంలోని 370 అధికరణను రద్దు చేస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని ఏకగ్రీవంగా సమర్థించిన ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనంలో జస్టిస్ గవాయ్ కూడా ఉన్నారు. రాజకీయ పార్టీలకు నిధులను సమకూర్చే ఎన్నికల బాండ్ల పథకాన్ని రద్దు చేసిన మరో ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనంలో కూడా జస్టిస్ గవాయ్ సభ్యుడిగా ఉన్నారు. రూ. 1000, రూ. 500 నోట్లను రద్దు చేస్తూ కేంద్రం 2016లో తీసుకున్న నిర్ణయాన్ని 4:1 మెజారిటీతో ఆమోదించిన మరో ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనంలో కూడా జస్టిస్ గవాయ్ పాత్ర ఉంది. ఎస్సీల వర్గీకరణ చేపట్టేందుకు రాష్ట్రాలకు అధికారాలను అందచేస్తూ 6:1 మెజారిటీతో తీర్పును వెలువరించిన ఏడుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనంలో కూడా జస్టిస్ గవాయ్ ఉన్నారు. జస్టిస్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఓ ముఖ్యమైన తీర్పును వెలువరిస్తూ 15 రోజుల ముందస్తు నోటీసు ఇవ్వకుండా ఏ ఆస్తినీ కూల్చరాదని ఆదేశిస్తూ దేశవ్యాప్తంగా మార్గదర్శకాలు జారీచేసింది. అడవులు, వన్యప్రాణులు, చెట్ల పరిరక్షణకు సంబంధించిన అంశాలను విచారించే ధర్మాసనాలకు ఆయన సారథ్యం వహిస్తున్నారు. హైదరాబాద్‌కు చెందిన సెంట్రల్ వర్సిటీ భూములకు సంబంధించి కూడా ఆయన తీర్పును వెలువరించారు.

## కాశ్మీర్ విషయంలో భారత్ విధానం యధాతథం

మొదటిపేజీ తరువాయి..

విధానమని భారత విదేశీ వ్యవహారాల శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ కుండబద్దలు కొట్టారు. కశ్మీర్ విషయంలో మధ్యవర్తిత్వం అవసరం లేదని స్పష్టం చేశారు. ద్వైపాక్షిక విధానంతోనే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తోందని రణ్‌ధీర్ జైస్వాల్ విశ్వాసం వ్యక్తం చేశారు. కాల్పుల విరమణపై డిజీఎంవోల సమావేశంలో చర్చించామని రణధీర్ జైస్వాల్ వెల్లడించారు. మే 10వ తేదీన పాకిస్థాన్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్ నుంచి ఫోన్ వచ్చిందని చెప్పారు. ఆ క్రమంలో ఈ భేటీలో కాల్పుల విరమణపై నిర్ణయం తీసుకున్నామని అన్నారు. కాల్పుల విరమణ ప్రతిపాదత పాకిస్థాన్ నుంచే వచ్చిందన్నారు. జమ్మూ కాశ్మీర్ విషయంలో ఎలాంటి మార్పులు లేవని ఆయన స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ జరుగుతోన్న సమయంలో భారత్, అమెరికా నాయకులు మాట్లాడారని గుర్తు చేశారు. అయితే ఇందులో వాణిజ్యపరమైన అంశాలపై చర్చ జరగలేదని చెప్పారు. ఇక సింధూ నది జలాల ఒప్పందంపై సస్పెన్షన్ కొనసాగుతుందన్నారు. కాశ్మీర్‌పై తమ విధానం మారలేదని తెలిపారు. కాశ్మీర్ అంశంపై ద్వైపాక్షింగా చర్చిస్తామని పేర్కొన్నారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌పైనే చర్చలు ఉంటాయని ఆయన వివరించారు. టీఆర్ఎఫ్ లష్కరితోయోబా అనుబంధ సంస్థ అని తెలిపారు.

The Pride of TELANGANA | MAHARASHTRA

ALPHORES IIT ACADEMY

Gloriously Continues the SUCCESS LEGACY with the
BEST ALL INDIA RANKS In Various Categories in IIT-JEE(Main) RESULTS-2025



The Most Recognizable Academician Dr.V.NARENDER REDDY garu, Chairman, with the INSPIRATIONAL ALPHORESIANS who TOPPED in IIT-JEE(Main) 2025



| | | | | |
|---|---|---|---|---|
| 49 NAYINI SHARANAYA | 244 PERUKA SRI HARISHA (CBSE) | 272 NANDAGIRI ANIRUDH SAI (CBSE) | 329 DUDDELA VISHAL | 350 JAKKULA VAMIKA (CBSE) |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 456 THIPPARTHI PRANATHI | 574 E ANKITH SAI | 630 ADITHYA B (CBSE) | 646 THALLAPALLY SHIVATHMIKA | 703 VODNALA HRUSHIKESH | 968 MOHAMMAD ABDUL HAQ (CBSE) | 1056 PAWAR TEJPAL |
| 1148 MALOTHU AKSHITHA | 1270 VISHAL DASARI | 1298 BOLUMALLA DHANUSH | 1343 ASAMPALLY ANIRUDH | 1378 THOTA SHIVANI | 1451 G.CHARAN TEJA | 1637 RAMA SUMITH KUMAR |
| 1826 KARTHIK REDDY DABBU | 1989 MOHAMMED ABDUL ZEESHAN | 2000 BANOTHU VISHNU | 2116 GUGULOTH THIRUPATHI | 2125 ALUKAPALLY SHASHI PREETHAM | 2330 P N SAI DHRUVA | 2356 ERUMANDLA MRUNALINI (CBSE) |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 2365 SRI RAM KANAKAM | 2693 MUDUGANTI ADITYA REDDY | 2733 THANUKU SAI VIGNESH (CBSE) | 3162 RAHUL NUNAVATH | 3779 MANTHENA PRANAY SAI | 4038 S VIGNESH | 4177 RAGHAVENDRA KONDLA | 4255 ALLALA SRINIJA REDDY |
| 4316 KEMASARAM ABHIGNA | 4446 KAMERA ANANYA SRI (CBSE) | 4522 VATHSALYA PUNNA | 4525 VEERENDRA PRASAD KAYITHI | 4656 KESHI REDDY AJAY RAM | 4701 GURRALA LAXMI PRASANNA | 4896 BODDU KEERTHAN RAJU | 4989 VISHNU MOGILI |

Best Percentiles in IIT-JEE(Main) 2025

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| N. ANIRUDH SAI (CBSE) 99.90 | J. VAMIKA (CBSE) 99.87 | E.ANKITH SAI 99.81 | V.HRUSHIKESH 99.77 | CH.SAI SUMUKH 99.69 | D.VISHAL 99.61 | L. SHARANYA 99.58 |
| R.SUMITH KUMAR 99.51 | MD. ABDUL HAQ (CBSE) 99.48 | MD.ABDUL ZEESHAN 99.41 | A.SHASHI PREETHAM 99.38 | V. SANJEETHA REDDY (CBSE) 99.13 | D.KARTHIK REDDY 99.09 | |

Greetings! Staff, Parents & Alphoresians

Superb! Record 460 have qualified for IIT-JEE (Advanced)

SHORT TERM IIT-ADVANCED COACHING
ADMISSIONS OPEN (DAY & RESIDENTIAL)

LONG TERM IIT-JEE 2026
ADMISSIONS ARE IN PROGRESS
Hurry Up! Limited Seats..

HYDERABAD: SUCHITRA ALWAL 91608 61444 | GHATKESAR 91601 28444 | KARMANGHAT 92468 34441
NEW NALLAKUNTA 91608 67444 | HASTINAPURAM 91339 73444
KARIMNAGAR 91335 88857, 91602 94441 | JAGTIAL 92470 66444 | HANAMKONDA 91333 12830
MANCHERIAL 9160264443 | NIRMAL 91602 94446 | ARMOOR 91604 63444 | NIZAMABAD 91604 15444

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967